సూర్య
18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం | 2 సెప్టెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 312
పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం దశమి రా.12.36 వరకు, మూల రా.7.59 వరకు, వర్జ్యం సా.6.15 నుంచి 7.59 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.50 నుంచి 11.37 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- ఐటీ, ఆటో రంగాల షేర్లలో వెల్లువెత్తిన కొనుగోళ్లు
- 554 పాయింట్లు పెరిగి 80,364 వద్ద ముగిసిన సెన్సెక్స్
- 198 పాయింట్ల లాభంతో 24,625కు చేరిన నిఫ్టీ
- రాణించిన మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు

## భారత్ ఘన దౌత్య విజయం


6 లో

- ఉగ్రవాదంపై మొదటిసారి కఠిన తీర్మానం
- పహల్గాం దాడిని ప్రత్యేకంగా ఖండించిన ఎస్‌సిఓ

చైనాలోని టియాంజిన్ వేదికగా జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఓ) సమ్మిట్ భారత్కి చారిత్రక మైలురాయిగా నిలిచింది. ఎస్ సిఓ సభ్య దేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించిన టియాంజిన్ డిక్లరేషన్ ఈ సదస్సు ప్రధాన ఆకర్షణ.

## మన స్నేహం
# ఇలానే సాగాలి

- మోడీ కోసం పుతిన్ అరగంట వెయిటింగ్
- ఒకే కారులో ప్రయాణించిన ప్రధాని మోడీ, పుతిన్
- ఇది కదా భారత్-రష్యా స్నేహం అంటూ నెటిజన్ల కామెంట్స్
- పలు అంశాలపై పుతిన్‌తో ప్రత్యేక చర్చలు
- అఫ్గాన్‌ను అన్ని రకాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోడీ


6 లో

అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించంతో వందలమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్తులో కుటుంబసభ్యులను, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భూకంపం ధాటికి నష్టపోయిన అఫ్గాన్‌కు అన్ని రకాల మనవతా సాయం అందించి.. ఆ దేశాన్ని ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

## అధ్యక్ష వాహనాలలో ప్రయాణం


6 లో

- అరుదైన గౌరవాన్ని పొందిన భారత ప్రధాని మోడీ
- ఎస్ సిఓ సమ్మిట్‌లో హొంగ్కీ ఎల్5, ఔరస్ సెనాట్ కార్ల హల్చల్
- రెండు దేశాల గౌరవ ప్రతిష్టలకు ప్రతీకగా నిలిచిన రెండు కార్లు
- చైనా, రష్యాలు భారత్కు ఇచ్చిన గౌరవానికి ప్రతిబింబం

## విజన్ ఉన్న నాయకుడు సిబిఎన్


3 లో

చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా ప్రమాణం చేసి 30 ఏళ్లైన సందర్భంగా అభినందనలు పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

## ఎవరిది అభివృద్ధి..
# ఎవరిది విధ్వంసం

- అసెంబ్లీలో చర్చిద్దాం రండి వైసీపీకి సీఎం చంద్రబాబు సవాల్
- వైసీపీ ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధం
- సీఎంగా 30 ఏళ్లు పూర్తి చేసుకోవటం ఆనందంగా ఉంది
- సిఎంగా సంక్షేమం..అభివృద్ధి కోసం తపించాను
- ప్రభుత్వాల మార్పుతో అభివృద్ధి వైకుంఠపాళి
- బోయనపల్లిలో ప్రజావేదిక సభలో ఏపీ సీఎం

ఎవరిది అభివృద్ధి..ఎవరిది విధ్వంసమో..సంక్షేమం ఎవరు అందించగలరో చర్చిద్దాం..అసెంబ్లీకి రావాలని వైసీపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు సవాల్ విసిరారు. వైసీపీని సూటిగా అడుగుతున్నాను..వైసీపీ వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధం.. చర్చించడానికి అసెంబ్లీకి వచ్చేందుకు వైసీపీ సిద్ధమా?..అని చంద్రబాబు ప్రశ్నించారు. రాజంపేట నియోజకవర్గం, బోయనపల్లిలో ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.


2 లో

## త్వరలో.. హైడ్రోజన్ బాంబు పేలుస్తాం..!

దేశానికి ప్రధాని మోడీ ముఖం చూపించలేరు : రాహుల్ గాంధీ
6 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## పాలనాధ్యక్షుడి 30 ఏళ్ల
# అభివృద్ధి ప్రయాణం

- దేశ విదేశాల్లో తెలుగు జాతి గౌరవాన్ని విస్తరింప చేసిన ఘనత బాబుది
- హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ వంటి ప్రపంచ స్థాయి ప్రాజెక్టుల రూప శిల్పి
- పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణాల ధ్యేయంగా బాబు
- తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు

పాలనాధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల అభివృద్ధి ప్రయాణాన్ని కొనియాడాతూ మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ "తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నేటి రోజు ఒక శుభదినం, సంతోషకరమైన సందర్భం. నేటి నుంచి కచ్చితంగా ముప్పై సంవత్స రాల క్రితం, 1995 సెప్టెంబర్ 1వ తేదీన, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.


2 లో

## పేదవారి అసరా
## ఎన్టీఆర్ భరోసా



- దేశంలో అత్యధిక పింఛన్లు ఇచ్చేది కూటమి ప్రభుత్వం ఒక్కటే
- పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్

వివరాలు-2లో

# బాబు విజనరీ నేత

- పేదల అభ్యున్నతికి అనేక ఆవిష్కరణలు తీసుకువచ్చిన చంద్రబాబు
- ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకునే సత్తా కలిగిన నేత
- అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొనియాడారు. పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని.. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయమని కీర్తించారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి సెప్టెంబర్ 1, 2025 నాటికి సరిగ్గా 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.


2 లో

## అంతా ఇంతే!




30 ఏళ్లు మీరే సీఎంగా ఉండి వుంటే నిరుద్యోగం ఉండక పోయేదేమో సార్

## సంపదను పెంచుకో ఇతరలకు పంచుకో


6 లో

- విశిష్ట అతిథులుగా పాల్గొన్న భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- ట్రస్ట్ అధినేత గౌరి శంకర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్యక్రమం
- వెంకయ్య నాయుడుకు ఘన స్వాగతం పలికిన ట్రస్ట్ అధినేత గౌరి శంకర్
- ట్రస్ట్‌లో పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించిన వెంకయ్య నాయుడు

## దార్శనికుడు, అలుపెరుగని
# శ్రామికుడు సీఎం చంద్రబాబు

- తొలిసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి నేటితో 30 ఏళ్లు
- ఏపి అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం
- సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభివృద్ధి, ఆధునికత, దూరదృష్టి అనే పదాలను పరిచయం చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ సీఎం చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితాన ఒక కీలక ఘట్టమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు సంక్షేమం, పల్లె ప్రగతి, పౌరసదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి అన్నీ చంద్రబాబు పాలనలో కొత్త ఊపును పొందాయని అన్నారు.


3 లో

## ప్రతీ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థికి
# ఉచిత సైకిల్ పంపిణీ

- అద్దంకిలో నేటికి 3 వేలకుపైగా ఉచిత సైకిళ్లు పంపిణీ
- కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించాలి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి నియోజకవర్గంలోని ప్రతీ హైస్కూల్ విద్యార్థికి ఉచితంగా సైకిల్ అందజేస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 3 వేలకు పైగా సైకిళ్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నాడు జే.పంగలూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 316 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచితంగా సైకిళ్లను అందజేశారు.


2 లో

# ఎవరిది అభివృద్ధి..ఎవరిది విధ్వంసం

**● అసెంబ్లీలో చర్చిద్దాం రండి వైసీపీకి సీఎం చంద్రబాబు సవాల్ ● వైసీపీ ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధం ● సీఎంగా 30ఏళ్ల పూర్తి చేసుకోవటం ఆనందంగా ఉంది ● సిఎంగా సంక్షేమం..అభివృద్ధి కోసం తపించాను ● ప్రభుత్వాల మార్పుతో అభివృద్ధి వైకుంఠపాళి ● బోయనపల్లిలో ప్రజావేదిక సభలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు**



అమరావతి : ఎవరిది అభివృద్ధి..ఎవరిది విధ్వంసమో..సంక్షేమం ఎవరు అందించగలరో చర్చిద్దాం..అసెంబ్లీకి రావాలని వైసీపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు సవాల్ విసిరారు. వైసీపీని సూటిగా అడుగుతున్నాను..వైసీపీ వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధం.. చర్చించడానికి అసెంబ్లీకి వచ్చేందుకు వైసీపీ సిద్ధమా?..అని చంద్రబాబు ప్రశ్నించారు. రాజంపేట నియోజకవర్గం, బోయనపల్లిలో ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. సిద్ధం సిద్ధం అని నినాదాలు చేసిన వారికి సవాల్ విసురుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. బాబాయ్ హత్యపై చర్చకు సిద్ధం..పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం..దళిత డ్రైవరును డోర్ డెలివరీ చేసిన ఘటనపై చర్చకు సిద్ధం..కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై సిద్ధం అని చంద్రబాబు స్పష్టం చేశారు. క్లైమోర్ మైన్లతో పేల్చినా.. నేను చలించలేదు%ొ% నేను మీలా డ్రామాలు ఆడడం లేదన్నారు. సమైఖ్య రాష్ట్రంలో నేనే ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా ఉన్నానని..సీఎంగా ఈ రోజుతో 30 ఏళ్ల కాలం పూర్తి చేసుకున్నానని..ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అయినా పేదల సంక్షేమం..అభ్యున్నతి కోసం నిరంతరం పని చేస్తూనే ఉంటానని..ఈ 30 ఏళ్ల కాలంలో సంపద సృష్టించి.. సంక్షేమం చేయడమే నాకు కలిగిన తృప్తి అని..అప్పులు చేసి బాగుపడ్డ వారు లేరు. అప్పు చేసి పప్పు కూడు తింటే%ొ% చిప్పే మిగులుతుందన్నారు. ఆదాయాన్ని పెంచి%ొ%పేదలకు సంక్షేమం అందించాలి..అదే నేను చేస్తున్నానన్నారు. ఐటీ, హైటెక్ సిటీ అంటే ఎగతాళి చేశారని..కానీ చాలా కుటుంబాలను ఆర్థికంగా ఎదిగేలా చేసింది ఐటీనే అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించడానికి కారణం ఐటీనే అని..హైదరాబాద్ విశ్వనగరంగా మారింది.. బాగా అభివృద్ధి జరిగిందన్నారు. టీడీపీ పాలనలో డ్వాక్రా సంఘాలు ప్రారంభించాం.. మహిళలను అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వం చేసిన మంచిని గుర్తు పెట్టుకోండని.అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదని..తరచు ప్రభుత్వాలు మారితే అభివృద్ధి కుంటుపడుతుందని చంద్రబాబు హెచ్చరించారు. 2019లో ప్రభుత్వం మారిందని..రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కలిసి పోటీ చేశామని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో కూటమి గెలిచింది%ొ%ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది.. భయం లేకుండా మాట్లాడగలుగుతున్నారన్నారు. ఎమ్మెల్యేలు తప్పు చేస్తే నిలదీయగలుగుతున్నారు%ొ% ఇదీ మేం ఇచ్చిన స్వేచ్ఛ అని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని..సీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. సీమకు నీళ్లిచ్చే దారి చూపిన నాయకుడు ఎన్టీఆర్ అని, రాయలసీమకు నీళ్లు తెస్తాం.. నిన్ననే కుప్పానికి నీళ్లు తీసుకెళ్లాను%ొ% భవిష్యత్తులో రాజంపేట, కోడూరుకు నీళ్లు తెస్తాం అని చంద్రబాబు ప్రకటించారు. రాయలసీమకు కరవు లేకుండా చేస్తామన్నారు. కరవు జిల్లా అనంతపురానికి కియా కంపనీ తెచ్చాం..ఇవాళ ఆ జిల్లా రూపు రేఖలు మారిపోయాయన్నారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నాం అని తెలిపారు.

**సూపర్ సిక్స్ సూపర్ హిట్**

సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని..సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీ లేదని చంద్రబాబు అన్నారు. అందరికీ అన్ని పథకాలు అందుతున్నాయని ప్రజలే చెబుతున్నారు. నా బలం.. బలగం ప్రజలు. స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి చూపుతాం%ొ%లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తాం అని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల రాజంపేటలో మాకు ఓట్లేయలేదని..మోసం చేసిన వారికి ఓట్లేశారు.. అయినా నేను అభివృద్ధి చేస్తానన్నారు. రాజకీయాలు వేరు.. అభివృద్ధి వేరు.. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తానన్నారు. జిల్లా విభజన విషయంలో ఇబ్బందులు ఉన్నాయి%ొ% వాటిని సరి చేస్తాం అని హామీ ఇచ్చారు. ఒంటిమిట్ట శ్రీరాముల ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని తెలిపారు.

**రైతులకు న్యాయం చేసింది.. చేసేది టీడీపీనే**

మామిడి రైతుల విషయంలోనూ వైపీపీ పార్టీ నాయకులు డ్రామాలు ఆడారని..రైతులకు న్యాయం చేసింది.. చేసేది టీడీపీనే అని చంద్రబాబు స్పష్టం చేశారు. అవయవాలన్నీ సక్రమంగా ఉన్న వారికి గత ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ ఇచ్చిందని..ఇలాంటి వారికి పెన్షన్లు ఇవ్వాలా%ొ%? ప్రజలు ఆలోచించాలన్నారు. అనర్హులకు పెన్షన్ తీసేయండని చెప్పే ధైర్యం ప్రజలకు రావాలన్నారు. పెన్షన్లు ఇవ్వకుండా అడ్డుపడతారు%ొ% పోలవరం, అమరావతిని ఆపేందుకు కుట్రలు చేస్తుంటారని.. రోడ్లకు గుంతలు పెట్టారని చంద్రబాబు విమర్శించారు. అన్నమయ్య డ్యాంను కూల్చారు%ొ% మేం ఆ డ్యాంను పునర్ నిర్మిస్తాం అన్నారు. వాళ్ల కారుతోనే సింగయ్యను తొక్కించి చంపేశారు.. తిరిగి మనపైనే నెపాన్ని నెడుతున్నారని మండిపడ్డారు. ఆడబిడ్డలపై సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. ఆడబిడ్డలను ఏడిపించిన వారిని చట్టం ముందు నిలబెడతా.. ఆడబిడ్డలకు రక్షణ కల్పిస్తానన్నారు. అంతకుముందు చంద్రబాబు రాజంపేట నియోజకవర్గం, బోయనపల్లిలో పేదల ఇళ్లకు వెళ్లి పింఛను అందించారు. యడవల్లి సుమిత్రమ్మ అనే మహిళకు పింఛను అందించారు. సుమిత్రమ్మ ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో దోభీ ఘాట్ను సీఎం సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న రజకులతో కాసేపు ముచ్చటించారు. పనిలో కష్టాలు, సౌకర్యాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు.

# పాలనాధ్యక్షుడి 30 ఏళ్ల అభివృద్ధి ప్రయాణం

**● దేశ విదేశాల్లో తెలుగు జాతి గౌరవాన్ని విస్తరింప చేసిన ఘనత బాబుది ● హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ వంటి ప్రపంచ స్థాయి ప్రాజెక్టుల రూప శిల్పి ● పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణాల ధ్యేయంగా బాబు ● తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాలనాధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల అభివృద్ధి ప్రయాణాన్ని కొనియాడాతూ మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ "తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నేటి రోజు ఒక శుభదినం, సంతోషకరమైన సందర్భం. నేటి నుంచి కచ్చితంగా ముప్పై సంవత్సరాల క్రితం, 1995 సెప్టెంబర్ 1వ తేదీన, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాదులోని రాజ్‌భవన్‌లో 45 ఏళ్ల పిన్న వయసు లోనే ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించడం రాష్ట్ర రాజ కీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఆనాటి విపత్కర పరిస్థితుల్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు నాయకత్వంలో పార్టీ ఎదుర్కొన్న ఇబ్బందులను గమనించి, పార్టీ గౌరవాన్ని కాపాడేందుకు నారా చంద్రబాబు నాయుడు ముందుకు వచ్చారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. హైటెక్ సిటీ నిర్మాణం, జీనోమ్ వ్యాలీ వంటి ప్రపంచ స్థాయి ప్రాజెక్టుల రూపకల్పన, విశాఖపట్నంలో ఐటీ వృద్ధి కేంద్రాలు, అన్నా క్యాంటీన్ వంటి పేదల సంక్షేమ పథకాలు, జన్మభూమి వంటి ప్రజల పాలనలో భాగస్వామ్యం కల్పించే వినూత్న నిర్ణయాలు ఆయన కాలంలోనే ఆవిర్భవించాయని నేతలు గుర్తు చేశారు. ఆకస్మిక తనిఖీలు, ప్రజల వద్దకే వెళ్లి పరిపాలనను చేరవేయడం వంటి కొత్త శైలిని ఆయన ఆచరణలో పెట్టారని చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ "పోరాట యోధుడు, ఆర్థిక సంస్కరణల శిల్పి" అంటూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కొనియాడారు. "ముప్పై ఏళ్ల క్రితం ముఖ్యమంత్రి పదవిలోకి అడుగుపెట్టిన నారా చంద్రబాబు నాయుడు దేశ ఆర్థిక దిశనే మార్చేశారు అనడం అతిశయోక్తి కాదు. కంప్యూటర్ యుగానికి శ్రీకారం చుట్టి, ఐటీ విప్లవానికి నాంది పలికారు. ఒకప్పుడు 'కంప్యూటర్ అన్నం పెడుతుందా?' అని ఎగతాళి చేసినవారు, నేడు అదే కంప్యూటర్ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిందని అంగీకరిస్తున్నారు" అని వివరించారు. ఆనాడు అటల్ బిహారీ వాజ్పేయితో కలిసి కూర్చుని "గోల్డెన్ క్వాడ్రిలేటరల్" రహదారి ప్రాజెక్టుకు రూపకల్పన చేసిన ఘనత చంద్రబాబుదేనని నేతలు గుర్తుచేశారు. " మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు మాట్లాడుతూ "చంద్రబాబు నాయుడు జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు, బాధలు, వ్యధలు వచ్చినా ఆయన లాంటి నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజల అదృష్టం" అని పేర్కొన్నారు. చంద్రబాబు పీ4 రూపంలో ముందుకు తెచ్చారు" అని వివరించారు. "పీ4 గురించి కొంత క్లారిటీ లేకపోవడం వల్ల అవగాహన లోపం ఉంది. అందుకే మన కార్యకర్తలు, నాయకత్వం ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీని ద్వారా సమాజంలో అసమానతలు తగ్గుతాయి" అని పిలుపునిచ్చారు. "చంద్రబాబు లాంటి నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి గర్వకారణం. ఆయనే ఉంటే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో సాధ్యం. ఆయన చిరకాలం నిండు నూరేళ్లు బతికి ముఖ్యమంత్రిగా ఉండాలని మేమందరం కోరుకుంటున్నాం" అని ఆకాంక్షించారు. కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టం రఘురామ్ మాట్లాడుతూ "తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు దారిదీపం పట్టిన నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్యమంత్రి పదవీ ప్రమాణం జరిగి నేటికి 30 ఏళ్లు పూర్తయ్యాయి. 1995 సెప్టెంబర్ 1న తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, నేటి వరకు మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను ఎదుర్కొన్నప్పటికీ ప్రతి సారి పడి లేచి తిరిగి ముందుకు సాగిన అరుదైన నేతగా ఆయన నిలిచారన్నారు. ఏపీ బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ "2015లో అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాల్లో బ్రాహ్మణ కార్పొరేషన్ స్థాపన ఒక చారిత్రాత్మక ఘట్టమని గుర్తు చేశారు. దేశంలో తొలిసారిగా బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌గానే నిలిచిందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఈ కార్యక్రమం చూసి దేశంలోని తొమ్మిది రాష్ట్రాలు తమ తమ ప్రాంతాల్లో బ్రాహ్మణ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాల్సి వచ్చింది. అదేవిధంగా 2020లో తెలుగుదేశం పార్టీలో బ్రాహ్మణ సాధికార కమిటీని ఏర్పాటు చేసి మరో మైలురాయి సాధించారు. ఏపీ లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మణిక్యరావు "ఆ రోజు ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత రాష్ట్రానికి గొప్ప ఫలితాలు వచ్చాయి అని అందరూ భావిస్తున్నారు. అభివృద్ధి అంటే కేవలం ప్రాజెక్టులు మాత్రమే కాదు, సుపరిపాలనతోనే శాశ్వతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని చంద్రబాబు నాయుడు గారు తన పాలనలో నిరూపించారు. అలాంటి దూరదృష్టి గల నాయకుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాం. ఈ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన పెద్దలందరికీ అభినందనలు తెలియజేస్తూ నా మాటలను ముగిస్తున్నాను" అని పేర్కొన్నారు.

# ఆంధ్రుల చరిత్రలో ఆధునిక యుగ వైతాళికుడు చంద్రబాబు

**● రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ : సుదీర్ఘమైన ఆంధ్రుల చరిత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధునిక యుగ వైతాళికుడు అని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అభివర్ణించారు. చంద్రబాబు మొదటిసారి ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టి 30 సంవత్సరాలు అయిన సందర్భంగా సోమవారం నాడు ఒక ప్రకటనలో మంత్రి అభినందనలు తెలిపారు. గత 30 ఏళ్ళల్లో 15 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి గాను, మరో 15 ఏళ్ళ పాటు ఉమ్మడి, విభజనాంతర రాష్ట్రాల్లో ప్రతిపక్ష నాయకునిగాను చంద్రబాబు తెలుగుజాతి వికాసానికి ఎనలేని సేవలు చేసారని మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యాఖ్యా నించారు. తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రతిష్టింప చేస్తే, చంద్రబాబు తెలుగుజాతి ప్రతిభా పాటవాలను విశ్వవ్యాప్తం చేశారని మంత్రి కొనియాడారు. ధార్శినికుడైన చంద్రబాబు ప్రపంచ వ్యాప్త పరిణామాలను నిశితంగా పరిశీలించి, మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి తెలుగు యువతను ఆధునిక సాంకేతిక విజ్ఞాన దిశగా నడిపించి నేడు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో వారు ముందంజలో ఉండటానికి కారణభూతులయ్యారని మంత్రి సత్య కుమార్ యాదవ్ గుర్తు చేశారు. పాలనా రంగంలో పెద్ద ఎత్తున సాంకేతిక విజ్ఞాన వినియోగాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు మెరుగైన సేవలందించటానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని మంత్రి అన్నారు. పలు రంగాల్లో సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజోపయోగం కోసం పెను మార్పులకు బాటలు వేసిన ధీశాలి చంద్రబాబు అని మంత్రి సత్య కుమార్ యాదవ్ అభివర్ణించారు. సంక్షేమం, అభివృద్ధి నడుమ ఉన్న అవినావభావ సంబంధాన్ని గుర్తించి ఈ రెండిటి మధ్య సమతులనంతో శ్రీ చంద్రబాబు పాలనకు కొత్త నిర్వచనాన్ని చెప్పారని మంత్రి అన్నారు. యస్.సి, యస్.టి, బిసి, మైనారిటీ, మహిళ, యువత మరియు రైతు వర్గాల సాధికారత కోసం చంద్రబాబు పలు పథకాలు రూపొందించి సత్ఫలితాలు సాధించారని మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. తెలుగు యువతకు కలలు కనటం నేర్పటంతో పాటు, వారు ఆ కలల సాధనకు అనుసరించాల్సిన మార్గాలను కూడా చంద్రబాబు చూపారని, సాంప్రదాయ రంగాలతో పాటు ఆధునిక రంగాల వికాసానికి బాటలు వేస్తూ, ప్రపంచ సమకాలీన పరిణామాలకు అనుగుణంగా ఆధునిక భావజాలంతో తెలుగుజాతి ప్రగతికి బాటలు వేసిన ఆధునిక యుగ వైతాళికుడు నారా చంద్రబాబునాయుడు అని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసం చంద్రబాబు ఇతోధికంగా కృషి చేశారని మంత్రి గుర్తు చేశారు. నారా చంద్రబాబునాయుడు మొదటిసారిగా సెప్టెంబరు 1, 1995న అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

# ప్రతీ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థికి ఉచిత సైకిల్

**● అద్దంకిలో నేటికి 3 వేలకుపైగా ఉచిత సైకిళ్లు పంపిణీ ● కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించాలి ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అద్దంకి: అద్దంకి నియోజకవర్గంలోని ప్రతీ హైస్కూల్ విద్యార్థికి ఉచితంగా సైకిల్ అందజేస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 3 వేలకు పైగా సైకిళ్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నాడు జే.పంగలూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 316 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచితంగా సైకిళ్లను అందజేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు సైకిళ్ల పంపిణీని అసిస్ట్, మేఘా లాంటి వివిధ సంస్థల సీఎస్ఆర్ నిధులతో నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కోసం ముందుకొచ్చి సాయం అందిస్తున్న ప్రతీ సంస్థను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి రాజకీయ రంగులు, గుర్తులు లేకుండా యూనిఫారంలు అందజేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. అనంతరం విద్యోన్నతి ఫౌండేషన్ ఒంగోలు వారి సహకారంతో రూ.3 లక్షల ఉపకార వేతనాలను 30 మంది పంపిణీ చేశారు. లిపింఛన్లు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటిలి జే.పంగులూరు గ్రామంలో సోమవారం నాడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు ఫింఛన్లను మంత్రి అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను పెంచినట్లు మంత్రి గొట్టిపాటి చెప్పారు. తొలి సంతకం పింఛన్ల పెంపు మీద పెట్టినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామస్తులకు మంత్రి వివరించారు. అనంతరం జే.పంగలూరు మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 1027 మందికి సీఎంఆర్ఎఫ్, 132 మందికి ఎల్ఓసీలను పంపిణీ చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## పేదవారి బతుకులకు ఆసరా.. ఎన్టీఆర్ భరోసా



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీ లేని పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారులతో కలిసి పాల్గొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని వెల్ల, జల్లి పేట, కమ్మవారి సావరం, ముచ్చుమిల్లి గ్రామల్లోనూ, కాజులూరు మండలంలోని జగన్నాథగిరి తదితర గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె రాంబాబు, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాబు విజనరీ నేత : డిప్యూటీ సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొనియాడారు. పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని.. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయమని కీర్తించారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి సెప్టెంబర్ 1, 2025 నాటికి సరిగ్గా 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబు విజనరీ నేత. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్ళుగా స్వీకరించి ముందడుగు వేశారు. 90ల్లో దూరదృష్టితో ఐటీకి పెద్ద పీట వేయడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ ఉద్యోగులు వచ్చారు. హైదరాబాద్ మాదాపూర్ ప్రాంతంలోని కొండగుట్టలను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. రైతు బజార్లు ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్ ప్రారంభం, మీసేవా కేంద్రాలు ఏర్పాటు ఇలా ఎన్నో నూతన ఆవిష్కరణలు చేశారు. ముందుచూపుతో దూరదృష్టితో అభివృద్ధి పథకాలు అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారన్నారు. పాలనలో ఎదురైన ప్రతికూలతలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపారని పవన్ కళ్యాణ్ కొనియాడారు.

## వైసీపీ నేతలారా చీరకట్టుకొని బస్సెక్కండి



సంతబొమ్మాళి: ఉచిత బస్సులు లేవంటూ వైకాపా నేతలు చేస్తున్న విష ప్రచారంపై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆ పార్టీ నేతలు చీర కట్టుకొని బస్సు ఎక్కితే ప్రయాణం ఉచితమో కాదో తెలుస్తుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మత్స్యకార గ్రామమైన భావనపాడులో మత్స్యకార, దివ్యాంగులు, సామాజిక పింఛన్లు, క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 11 వేల బస్సులుంటే 9 వేల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించామన్నారు. వాటి సంఖ్యను పెంచాలని సీఎం చంద్రబాబు మళ్లీ ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. "కొందరు ఉచిత బస్సులు ఎక్కడ? అంటున్నారు. వాళ్లు చీరలు కట్టుకొని ఎక్కితే ఉచితం ఉందో లేదో తెలుస్తుంది. పచ్చి అబద్ధాలు మాట్లాడుతుంటే చైతన్యవంతులే ప్రశ్నించాలి. మత్స్యకారుల ఉపాధి, జీవనోపాధి పెంపొందించేందుకు చిరకాల స్వప్నమైన భావనపాడు షిప్పింగ్ హార్బర్ నిర్మాణానికి అంకిత భావంతో కృషి చేస్తున్నాం. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందులో భాగంగా మత్స్యకారులకు రూ.35 లక్షల విలువైన ఇంజన్లను పంపిణీ చేసి ఆదుకున్నాం. గత ప్రభుత్వం మత్స్యకారులకు ఆయిల్ రాయితీని నిలిపివేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు ఆయిల్ రాయితీ బిల్లులను చెల్లించాం. భావనపాడులో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తున్నాం. ఖరీఫ్ సీజన్ రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేశాం. అవసరం మేరకు యూరియాను ఇంకా పంపిణీ చేస్తాం. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను గాడిన పెట్టి 16,700 ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం" అని అచ్చెన్నాయుడు అన్నారు.

## పండుగలా పెన్షన్‌ల పంపిణీ

అమరావతి : ఒక్కరోజులోనే 99 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేస్తున్నాం అని తెలిపారు మంత్రి పొంగూరు నారాయణ.. నెల్లూరులోని 4వ డివిజన్ దీనదయాళ్ నగర్ లో పండగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ జరిగిగంది.. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఒకటో తేదీ పండుగలా పెన్షన్ ల పంపిణీ సాగుతోంది.. ఒక్కరోజులోనే 99 శాతం పంపిణీ పూర్తి చేస్తున్నామని వెల్లడించారు.. గత ప్రభుత్వం ఎన్నికల ముందు పెన్షన్ లు ఇంటి దగ్గర ఇవ్వకుండా వృద్ధులను ఇబ్బందిపెట్టింది.. కానీ, విజన్ ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనతో పెన్షన్ ల ప్రక్రియ గాడిలో పడిందన్నారు.. రాష్ట్రంలో 67 లక్షల మందికి తెల్లవారి నుంచే పెన్షన్ల పంపిణీ ప్రక్రియ మొదలయిందన్నారు.. 34 వేల కోట్ల రూపాయలను ఏడాదికి పెన్షన్ లకు ఖర్చు చేస్తోంది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు.



నీ వెనక ఏముంది... నీ ముందు ఏముంది ...అనేది నీకనవసరం. నీలో ఏముంది అనేది ముఖ్యం.
- రాల్ఫ్ వాల్డో ఎమర్సన్



మన లోపాలను మనం తెలుసుకోవడమే అన్నింటికన్నా పెద్ద చదువు.
- స్వామి వివేకానంద



వినయం లేని విద్య, సుగుణం లేని రూపం, సదుపయోగం కాని ధనం, పరోపకారం చేయని జీవితం వ్యర్థమైనది.
- మహాత్మా గాంధీ

# దార్శనికుడు, అలుపెరుగని శ్రామికుడు సీఎం చంద్రబాబు

● తొలిసారిగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి నేటితో 30 ఏళ్లు ● ఏపి అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం
● సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభివృద్ధి, ఆధునికత, దూరదృష్టి అనే పదాలను పరిచయం చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ సీఎం చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితాన ఒక కీలక ఘట్టమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు సంక్షేమం, పల్లె ప్రగతి, పౌరసదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి అన్నీ చంద్రబాబు పాలనలో కొత్త ఊపును పొందాయని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిపాలనలోకి తీసుకురావడం ద్వారా గుడ్ గవర్నెన్స్ కు నాంది పలికిన దూరదృష్టి గల నాయకుడు సీఎం చంద్రబాబు అని కొనియాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, రాష్ట్ర భవిష్యత్తు కోసం పగలు రాత్రి కృషి చేసే ఆయన నిజమైన ప్రజానాయకుడు అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు హైదరాబాద్ నగరాన్ని ఐటీ రంగంలో దేశానికే ఆదర్శంగా నిలబెట్టారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకూ అలుపెరుగని శ్రామికుడిగా ఆయన పనిచేస్తూ, చేయిస్తూ, ఉమ్మడి ఆంధ్రాలోనూ, నవ్యాంధ్రలోనూ చెరగని ముద్ర వేశారని, ముఖ్యంగా ఆయన దార్శనికత, పాలన విషయంలో ఉండే నిబద్ధత అన్నవి ఇప్పటి నాయకులకు, తన రాజకీయ జీవితానికి ఆయనొక స్ఫూర్తి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాలన పరంగా సంస్కరణలు అమలు చేసి గొప్ప విజన్ ఉన్న నేతగా ఆయన పేరు చరిత్రలో నిలిచి పోయిందన్నారు. ఆయన చేసిన సంక్షేమానికి ఆయనంటే పడని వారు కూడా మెచ్చుకోకుండా ఉండలేరని తెలిపారు. నాడు ఆయన తీసుకువచ్చిన సంస్కరణలే అందుకు గొప్ప ఉదాహరణలను అని, సైబరాబాద్ నిర్మాణం, ఐటీ రంగం , ముఖ్యంగా భాగ్య నగర అభివృద్ధి తదితర పనులపై ఆయన చిర స్థాయిలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో వేగవంతంగా పనులు అయ్యేందుకు ఇ గవర్నెన్స్ ను తీసుకుని వచ్చి అమలు చేసిన వైనం మరువలేమని, ఇప్పటికి ఆయన నవ యువకుడిగానే ఉంటారని అన్నారు. ఆయనతో పరుగులు తీయడం అంటే నిరంతరం ఏదో ఒక కొత్త విషయం నేర్చుకునే తీరాలని, టెక్నాలజీ విషయమై ఆయన ఎప్పటికప్పుడు ముందుంటారని పేర్కొన్నారు.

ఇవాళ హైదరాబాద్ విశ్వనగరిగా ఎంతో పేరు తెచ్చుకుందంటే ఆ రోజు అలుపెరుగని శ్రామికుడిగా చంద్రబాబు చేసిన కృషే కారణం అని అన్నారు. ముఖ్యంగా రేపటిని అంచనా వేయడం, అవకాశాలను సృష్టించేందుకు ప్రాధాన్యం ఇవ్వడం, ప్రతి ఒక్కరినీ కలుపుకుని పోయే విధంగా నాయకత్వం ఉండడం.. కళ్లెదుట నిలిచే దృశ్యాలు. నిరంతరం ఆయన చేసిన అభివృద్ధి చూస్తేనే ఆయన మాట వింటేనే ఓ స్ఫూర్తి అని తెలిపారు. రాష్ట్ర రాజకీయాలలోనే కాదు దేశ రాజకీయాలలో కూడా ఆయన స్థానం గొప్పదని, ఎందరికో రాజకీయ అవకాశాలు ఇచ్చిన మహా నేత అని అన్నారు. తెలుగు దేశం పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, పార్టీనీ ప్రభుత్వాన్నీ ఏకతాటిపై నడిపే సత్తా ఆయన ఒక్కరికే సొంతమన్నారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో ప్రజలకు చేయాల్సిన సేవ నిర్వహణలో, తీవ్ర తుఫానుల సమయంలో ఆయన నిద్ర లకుండా పనిచేశారని, నాయకులతో, అధికారులతో ఒకే నిబద్ధతతో పనిచేయిస్తారని అన్నారు .

అసలు నా వల్ల కాదు అన్న మాట ఆయన నోటి నుంచి వినమని, అంతగా పార్టీ కోసం కానీ ప్రజల కోసం కానీ రాష్ట్ర ప్రగతి విషయంలో కానీ ప్రతిరోజూ అంకిత భావంతో పనిచేయడం ఆయనొక్కరికే సుసాధ్యం అని తెలిపారు. నేడు నవ్యాంధ్రుల రాజధాని అమరావతి నిర్మాణంలోనూ, సంబంధిత డిజైన్ల రూపకల్పనలోనూ ఆయన చూపే చొరవ శ్రద్ధ అపూర్వం, అద్వితీయం. విశాఖ కేంద్రంగా ఐటీ సెక్టార్ ను డెవలప్ చేసే క్రమంలో ఆయన ఎన్నో ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలను సమన్వయం చేస్తూ పనిచేస్తున్నారు. ఆ రోజు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో హైదరాబాద్ కేంద్రంగా జీనోమ్ వ్యాలీ తీసుకుని వస్తే, ఇవాళ అమరావతి కేంద్రంగా క్వాంటం వ్యాలీని తీసుకుని వచ్చేందుకు సంబంధిత పనులు వేగవంతం చేసేందుకు అలుపన్నది లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు.

అలానే విశాఖ నగరాన్ని మరో సైబరాబాద్ గా, మరో హైటెక్ సిటీగా మారుస్తూ.. ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలను తీసుకుని వస్తున్నారు. ఇదంతా ఆయన విజన్ వలనే సాధ్యమైందన్నారు. ఆయన గొప్ప సంకల్పానికి నిదర్శనం ఆయన జీవితం అని, ఓ సాధారణ కుటుంబం నుంచి వచ్చి దేశం గర్వించదగ్గ నేతగా ఎదగడం అన్నది ఆయనకే సాధ్యమని తెలిపారు. రేపటి తరానికి ఆయన రాజకీయ జీవితం ఓ స్ఫూర్తి పాఠమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు సిబిఎన్

**చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా ప్రమాణం చేసి 30 ఏళ్లైన సందర్భంగా అభినందనలు :పర్యాటక మంత్రి కందుల దుర్గేష్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా ప్రమాణం స్వీకారం చేసి 30 ఏళ్లైన సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఆయన దూరదృష్టి, కార్యనిర్వహణ, పరిపాలన దక్షత, క్రమశిక్షణ, నిబద్ధత, కృషి అన్ని తరాలకు ఆదర్శనీయమన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేబినెట్ మంత్రిగా పనిచేయడం గర్వంగా ఉందన్నారు. గొప్ప దార్శనికతతో పాటు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. విజన్ 2020 విజయవంతం చేసి... ఇప్పుడు స్వర్ణాంధ్ర విజన్ 2047కి శ్రీకారం చుట్టారని, పీ4 తో పేదరిక నిర్మూలన చేసేందుకు కృషి చేస్తున్న యజ్ఞంలో తాను భాగస్వామిని అయినందుకు ఆనందంగా ఉందన్నారు. అంతేగాక పాలన సంస్కరణలతో పాటు సాంకేతికతను పరిపాలనలో భాగం చేసి అద్భుత ప్రగతికి మార్గం వేస్తున్న చంద్రబాబు నాయుడికి ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు.

# నేడు విశాఖలో ఈస్ట్ కోస్ట్ మారి టైమ్ లాజిస్టిక్స్ సదస్సు

**హాజరు కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖలో జరిగే ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సదస్సులో కీలకమైన అంశాలపై చర్చించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు విశాఖలోని నోవోటెల్ హోటల్ లో ఈ సదస్సుకు హాజరవుతారు. మారిటైమ్ లాజిస్టిక్స్ పై దృష్టి సారించేలా 20 కంపెనీలకు చెందిన సీఈఓలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అలాగే మారి టైమ్ రంగంలోని ఆరు స్టార్టప్ లతోనూ సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. బ్లర్గ్స్ ఏఐ, డాకర్ విజన్ , ఓల్టియో మారిటైమ్, ఆటోమాక్సిస్, ఈజీలేన్, ఎయిమ్ లోకేట్ తదితర స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో సీఎం సంభాషించనున్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దే అంశంపై ముఖ్యమంత్రి పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించనున్నారు. వారి నుంచి సూచనలు సలహాలు తీసుకోనున్నారు. ఈ అంశంపై నిర్వహించనున్న ప్లీనరీ సెషన్ పాల్గొనున్న సీఎం ఏపీ మారి టైమ్ బోర్డు, జీఎఫ్ఎస్టీ సంయుక్తంగా రూపొందించిన వ్యూహాత్మక పత్రాలను విడుదల చేయనున్నారు. అలాగే ఎయిర్ కార్గో ఫోరమ్ ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ ను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ సమావేశానికి జీఎఫ్ఎస్టీ ఉపాధ్యక్షుడు ఎస్.పి.టక్కర్, ఏపీ మారి టైమ్ బోర్డు అధికారులు, లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నారు.

# సంపదను పెంచుకో ఇతరలకు పంచుకో

● విశిష్ట అతిధులుగా పాల్గొన్న భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ● ట్రస్ట్ అధినేత గౌరి శంకర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్యక్రమం ● వెంకయ్య నాయుడుకు ఘన స్వాగతం పలికిన ట్రస్ట్ అధినేత గౌరి శంకర్
● ట్రస్ట్లో పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించిన వెంకయ్య నాయుడు ● తన సువర్ణ చేతుల మీదుగా విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణి ● ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ





ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : సంపదను పెంచుకొని దాన్ని ఇతరలకు పంచె విధంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని భారత దేశ మాజీ ఉప రాష్ట్రపతి,పద్మ విభూషన్ ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు.మండల కేంద్రమైన పెళ్లకూరు నందు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ అధినేత చాగణం గౌరిశంకర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా. నెలవల విజయ్ శ్రీ,స్వర్ణ భారతి మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ట్రస్ట్ అధినేత గౌరి శంకర్ ఘన స్వాగతం పలికారు.అక్కడ ఏర్పాటు చేసిన పలు రకాల సేవ కార్యక్రమాల శిలా ఫలకాలను ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన పెళ్లకూరు నందు పది మందికి సహాయం చేసే విధంగా ట్రస్ట్ ని ఏర్పాటు చేయడం దానికి నామకరణం తల్లి తండ్రుల పేర్లు పెట్టడం ఎంతో సంతోషమన్నారు.

ఈ ట్రస్ట్ ద్వారా పలు రకాల సేవా కార్యక్రమాలు ఇందులో భాగంగా నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు,మొక్కలు పెంపకం,దివ్యాంగులకు ట్రై సైకిల్ లు,ఉచిత వైద్య శిబిరాలు,లలితమ్మ కంటి వెలుగు,ఉచిత త్రాగునీటి సరఫరా, గ్రామీణ ప్రాంతాల్లో బల్లలు ఏర్పాటు, ఉచితంగా బాడీ ఫ్రీజర్ లు వైకుంఠ రథం ఇవ్వడం ఇలా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు ఎవరి దగ్గర సాయం తీసుకోకుండా ప్రజలకు అందించడం గర్వించదగ్గ విషయమన్నారు.ప్రతి గ్రామంలో విద్యాలయం,దేవాలయం తో పాటు సేవాలయం కూడ ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగం సమాజానికి ఖర్చు చేసే విధంగా ఉండాలని తెలిపారు.చేసిన సహాయం చిన్నదా పెద్దదా అని కాకుండా పదిమందికి సహాయపడే విధంగా ఉందని భావించాలన్నారు.సంపాదిస్తే వచ్చే తృప్తి కన్నా సేవ చేస్తే వచ్చే తృప్తి ఎక్కువగా ఉంటుందన్నారు.తల్లి తండ్రులు తమ పిల్లలకు ఆస్తులతో పాటు మంచితనాన్ని,మానవత్వంని,సంస్కారాన్ని పిల్లలకు అందించాలన్నారు.ఇప్పుడు ఉన్న సాంకేతిక రంగంలో కూడ గూగుల్ కన్నా కూడ గురువే ముఖ్యమన్నారు.

మానవుని జీవితంలో సేవ ఒక భాగస్వామ్యం కావాలని సేవలేని జీవితం నిరర్థకం అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కూడ రాష్ట్ర ప్రజలకు ఉచితంగా డబ్బులు ఇవ్వడం మానుకోవాలని వాటి బదులుగా విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.అదేవిదంగా తన సువర్ణ చేతుల మీదుగా లలితమ్మ విద్యా వికాస ఉపకార వేతనాలను విద్యార్థులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం,ప్రజా ప్రతినిధులు డా.రంగినేని కృష్ణయ్య, ట్రస్ట్ ప్రెసిడెంట్ చాగణం వరలక్ష్మి, ఋషి కేశవ రావు, ట్రస్ట్ సిఈఓ పెనుబల్లి సీతారామనాయుడు,ట్రస్ట్ ఏవో కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్‌తో వి.హెచ్.పి. నేతలు భేటీ

**ఏపీలో దేవాలయాలనిర్వాహణపై చర్చ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో విశ్వ హిందూ పరిషత్ అఖిల భారత ఆర్గనైజింగ్ సెక్రెటరీ జనరల్ మిలింద్ పరాందే సోమవారం సాయంత్రం మంగళగిరిలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వి.హెచ్.పి. ప్రతినిధులు రాష్ట్రంలో దేవాలయాల నిర్వహణ, అభివృద్ధి, ధార్మిక ప్రచారం, సేవా కార్యక్రమాలపై చర్చించారు. ఈ యేడాది జనవరిలో విజయవాడ వేదికగా నిర్వహించిన హైందవ శంఖారావం డిక్లరేషన్ గురించి వి.హెచ్.పి. నేతలు వివరించారు. ఈ సమావేశంలో వి.హెచ్.పి. అఖిల భారత ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు, ఏపీ, తెలంగాణ క్షేత్ర కార్యదర్శి టి.సత్య రవికుమార్, రాష్ట్ర అధ్యక్షుడు ఒబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి .దుర్గా ప్రసాదరాజు పాల్గొన్నారు.

# కొత్త తరాన్ని రాజకీయాలకు పరిచయం చేసిన చంద్రబాబు

● నేనూ ఆయన ప్రొడక్టే ● హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌లా విశాఖకు గూగుల్ గేమ్ చేంజర్
మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : కొత్త తరాన్ని రాజకీయాల్లోకి తీసుకువచ్చి నాయకులుగా తీర్చి దిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి దక్కుతుందని, తాను కూడా ఆయన ప్రొడక్టేనని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి. కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్కరణలకు కొత్త భాష్యం చెప్పి పాలనను ప్రజలకు చేరువ చేసిన చంద్రబాబు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. తిరుపతి సమీపంలోని చిన్న గ్రామంలో జన్మించిన చంద్రబాబు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినప్పటికీ విద్యార్థి సంఘం నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా అంచెలంచెలుగా ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు.. విభజిత ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు.. మొత్తం 5,442 రోజుల పాటు బాధ్యతలు నిర్వర్తించిన ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారన్నారు. 1978 మార్చి 15 వ తేదీన ఎమ్మెల్యేగా ప్రస్థానం ప్రారంభించి 1980 అక్టోబర్ 11 న మంత్రిగా ప్రమాణం చేశారని పేర్కొన్నారు. నాదెండ్ల భాస్కరరావు సంక్షోభంలో ట్రబుల్ షూటర్ గా పార్టీలోని ఎమ్మెల్యేలను నడిపించిన తీరు చంద్రబాబు నాయకత్వ పటిమకు నిదర్శనమన్నారు. 1999 నుంచి 2004 మధ్యలో కీలక అంశాలపై నిర్ణయం కోసం ప్రధానులుగా పని చేసిన దేవెగౌడ, ఐ.కె.గుజ్రాల్ సహా ఢిల్లీ పెద్దలు చంద్రబాబు కోసం ఎదురు చూడడం ఆ సమయంలో ఎంపీగా ఉన్న తనకు తెలుసునని చెప్పారు. హైటెక్ సిటీకి శ్రీకారం చుట్టిన చంద్రబాబు మైక్రోసాఫ్ట్ తీసుకురావడం హైదరాబాద్ ఐటీకి గేమ్ చేంజర్ అని.. ఇప్పుడు విశాఖలో 6 బిలియన్ డాలర్లతో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ కూడా అలాంటి గేమ్ చేంజర్ కానుందన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు, 5 వేల ఎకరాల్లో శంషాబాద్ ఎయిర్ పోర్టు, కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి చేసిన జీనోమ్ వ్యాలీ చంద్రబాబు దూరదృష్టికి ఉదాహరణలుగా అభివర్ణించారు. అయిదేళ్ల పాలనలో వైసీపీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా.. ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ ను అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్లాలన్నారు.

**రూ.500 దివ్యాంగుల పెన్షన్‌రూ.6 వేలు చేసింది బాబే**

రూ.500 ఉన్న దివ్యాంగుల పెన్షన్ ను రూ.3 వేలు చేసింది.. ఇప్పుడు రూ.6 వేలకు పెంచింది చంద్రబాబేనని గంటా గుర్తు చేశారు. ఆర్థికంగా పటిష్టమైన మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వంటి రాష్ట్రాలను మించి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకూ పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. సంక్షేమంతోనే ప్రభుత్వ పాత్ర పూర్తవదని.. పెట్టుబడుల ఆకర్షణతో సంపద సృష్టించే దిశగా ఆంధ్రప్రదేశ్ ను తీసుకువెళ్తున్నారని ప్రశంసించారు. విశాఖకు టీసీఎస్, అదానీ డేటా సెంటర్, కాగ్నిజెంట్, సత్వా, సిఫీ వంటి అంతర్జాతీయ కంపెనీలు రావడం వెనుక చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. విశాఖలో అయిదు నక్షత్రాల హోటల్స్ 6 ఏర్పాటు కానున్నాయని, భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చాక విశాఖ పరిసరాల అభివృద్ధి శరవేగాన్ని అందుకుంటుందని అంచనా వేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం విజయవంతంగా ముందుకు వెళుతుండటంతో జగన్మోహన్ రెడ్డి ఫ్రస్టేషన్ పీక్స్ కు వెళ్లిపోయి.. మతి లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మునిగిపోయిన వైసీపీ పార్టీ నాయకులు జనసేన, బీజేపీల వైపు వెళ్ళిపోతున్నారని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి సభలకు జనం రాకపోవడంతో గ్రాఫిక్స్ తో జిమ్మిక్కులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

**కేక్ కట్ చేసిన గంటా**

"ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు" ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, టీడీపీ నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, గాడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



హైదరాబాద్: అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ బెంగాల్-ఒడిశా తీరాలకు ఆనుకుని వాయువ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. మంగళవారం నాడు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది.

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రానున్న 12 నుంచి 36 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని అధికారులు చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్టణం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

# పరీక్షలు నిర్వహించిన అన్ని ఫలితాలు నెలాఖరకు విడుదల

● ఓఎమ్మార్ షీట్‌ను అభ్యర్థులు సక్రమంగా పూర్తి చేయాలి ● కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం ● వివాదాల పరిష్కారం అయిన వెంటనే ఫలితాలు విడుదల చేస్తాం
● పి. రాజాబాబు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అభ్యర్థులు పరీక్ష హాల్లో ఓఎమ్మార్ షీట్ లో చేసే చిన్న, చిన్న పొరపాట్లే వారి జీవితాలను తారుమారు చేస్తాయనే విషయాన్ని తెలుసుకుని ఓఎమ్మార్ షీట్ ను సక్రమంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష హాల్లో ఏ చిన్న తప్పు చేసినా వారి శ్రమ వృధా అవుతుందని, లక్షల మంది పరీక్ష రాస్తున్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ నెల 7 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులకు ఏబీసీడీ సిరీస్ లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసిన ప్రశ్నాపత్రం అందిస్తామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఒఎమ్ఆర్ షీట్ ను జాగ్రత్తగా నింపాల్సి ఉందన్నారు. అభ్యర్థులు తప్పులు చేస్తే ఒఎమ్ఆర్ షీట్ ఇన్ వాలిడ్ అవుతుందని, దిద్దినా, కొట్టివేసినా, గోళ్లతో చెరిపివేసినా, వైట్ నర్ పెట్టినా ట్యాంపరింగ్ అయినట్లు ఏపీపీఎస్సీ భావిస్తుందన్నారు. ట్యాంపరింగ్ చేసిన ఒఎమ్ఆర్ షీట్లను పరిగణలోనికి తీసుకోవడం జరగదన్నారు.ఏపీపీఎస్సీ నిర్వహించే ఆయా పరీక్షల్లో అభ్యర్థులు ఏవిధమైన పొరపాట్లు లేకుండా ఓఎమ్మార్ షీట్ ను పూర్తి చేయాలని, ఎక్కువ మంది ఓఎమ్మార్ షీట్స్ లలో పొరపాట్లు చేస్తున్నారన్నారు. ఓఎమ్మార్ షీట్స్ పూర్తి చేయటానికి బ్లాక్ లేదా బ్లూ పెన్స్ ను ఉపయోగించి మాత్రమే పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ ఉద్యోగాల పరీక్ష ల్లో 1/3 నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాబట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఆలోచించి సమాధానాలు ఆయా వృత్తాల్లో నింపాలన్నారు. గ్రూప్-1, గ్రూపు-2 పరీక్షలకు సంబంధించిన కోర్టు సమస్య పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, క్వాలిఫికేషన్ కు సంబంధించి వివాదం పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 1600 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. ఈ నెలాఖరుకు వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి మరో 16 నోటిఫికేషన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. పారదర్శకంగా వాల్యుయేషన్ పూర్తి చేసి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. కోర్టుల్లో కేసుల ఉండటం వల్ల పరీక్షా ఫలితాలు ప్రకటించటం ఆలస్యం అవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఏపీపీఎస్సీ పై తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని, అది కరెక్ట్ కాదన్నారు. మహిళా రిజర్వేషన్ (హారిజాంటల్) కు సంబంధించి వివాదం వల్ల కొన్ని పోస్టుల ఫలితాలు సిద్ధంగా ఉన్నా ప్రకటించలేకపోతున్నామని కార్యదర్శి రాజబాబు తెలిపారు.కార్యక్రమంలో ఏపీపీఎస్సీ అడిషనల్ సెక్రటరీ ఐఎన్. మూర్తి, జాయింట్ సెక్రటరీ లు కేవీ ప్రసాద్, జీకే ప్రసూన లు పాల్గొన్నారు.

AU SMALL FINANCE BANK
Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **09 SEPTEMBER 2025 between 11:00 AM – 3:00 PM** (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

**BOBBILI -25660000232449|MACHILIPATNAM -24660002795775 24660002532752|NUZVID -24660002530865|PEDDAPURAM -24660002684534 24660002575490|VINUKONDA -24660002529218 24660002579713|**

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.
Sd/-
Manager
AU Small Finance Bank Limited

**Kakinada Municipal Corporation**
**'e' Procurement Tender Notification**
**Roc. No. 5926/2025/E4,** **Dt : 01-09-2025**
Tenders invited through ap e procurement platform for 23 works, Tenders invited through with an estimated amount value of **Rs.1,19,51,862/-** from the eligible contractors in the following manner.
**One Work for an amount of Rs.6,24,000/-**
Last date and time for downloading bid documents : 06.09.2025 upto 10:00 AM
**Nine Works for an amount of Rs.61,45,542/-**
Last date and time for downloading bid documents : 12.09.2025 upto 10:00 AM
**Twelve Works for an amount of Rs.51,82,320/-**
Last date and time for downloading bid documents : 19.09.2025 upto 10:00 AM
**One Work for RFP**
RFP Issue Start Date & Time : From 11.00 A.M. 08/09/2025
RFP Issue End Date & Time : 10.00 A.M. 23/09/2025
RFP document receiving Closing Date & Time : 10.30 A.M. 23/09/2025
**Tender inviting Authority :**
**Commissioner, Municipal Corporation, Kakinada.**
Mail : kkd_mplcorp@yahoo.com, Call Centre Phone : 0884-2357722
Further details can be seen at 'e' procurement market place @www.apeprocurement.gov.in
Yours faithfully,
Sd/- **Bhawna, I.A.S.,**
**Commissioner,**
**Municipal Corporation, Kakinada**

## ఫోన్ ఆఫ్, ఫ్యూచర్ ఆన్!

ఆధునిక యుగంలో స్మార్ట్‌ఫోన్లు మన విడదీయలేని భాగమైపోయాయి. ఒకప్పుడు కేవలం కాల్ చేసుకోవడానికి, మెసేజ్ పంపడానికి మాత్రమే ఉపయోగించిన మొబైల్ ఫోన్లు ఇప్పుడు ఒక చిన్న కంప్యూటర్‌గా మారి, చదువు నుండి వినోదం వరకు అన్నింటినీ మన కళ్ల ముందుకు తీసుకొస్తున్నాయి. అయితే ఈ సాంకేతిక విప్లవం పిల్లలు, యువత జీవితాల్లో ఒక ఊహించని ముప్పును కూడా తెచ్చింది.అదే మొబైల్ వ్యసనం. ఇది కేవలం ఒక అలవాటు కాదు, ఆరోగ్యం, విద్య, కుటుంబ బంధాలు, మానసిక స్థితి అన్నింటినీ ప్రభావితం చేసే గంభీర సమస్యగా మారింది.ప్రపంచంలోనే అత్యధికంగా డిజిటల్ కనెక్ట్ అయిన దేశాలలో దక్షిణ కొరియా ఒకటి. అక్కడ 99 శాతం ప్రజలు ఇంటర్నెట్ వాడుతున్నారు, 98 శాతం స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నారు. కానీ ఈ గణాంకాల వెనుక ఒక భయానక వాస్తవం దాగి ఉంది . చిన్న వయసులోనే పిల్లలు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్లకు బానిసలవుతున్నారు. రాత్రివేళ 2 గంటల వరకు ఇన్స్టాగ్రామ్ గడపడం, ఉదయం ఎర్రగా ఉన్న కళ్లతో పాఠశాలకు రావడం, పాఠాల్లో దృష్టి పెట్టలేకపోవడం వంటి సమస్యలు సాధారణంగా మారాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, దక్షిణ కొరియా ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. 2026 మార్చి నుంచి పాఠశాల తరగతులలో మొబైల్ ఫోన్లు మరియు ఇతర డిజిటల్ పరికరాల వినియోగాన్ని పూర్తిగా నిషేధించే చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టానికి అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఇవ్వడం ద్వారా, ఇది కేవలం విద్యా సమస్య కాదు, దేశ భవిష్యత్తుకు సంబంధించిన అంశమని గుర్తించారు.

జపాన్‌లో టోయోఆకే నగరం కూడా మొబైల్ వ్యసనాన్ని అరికట్టడానికి ఒక వినూత్నమైన ఆదేశాన్ని తీసుకొచ్చింది. ఈ ఆదేశం ప్రకారం, పిల్లలు రోజుకు రెండు గంటల కంటే ఎక్కువ స్మార్ట్‌ఫోన్ వాడకూడదని సూచించారు. ప్రాథమిక విద్యార్థులు రాత్రి తొమ్మిది గంటల తర్వాత, పెద్ద విద్యార్థులు మరియు పెద్దలు రాత్రి పది గంటల తర్వాత మొబైల్ ఉపయోగించరాదు అని మార్గదర్శకాలు ఇచ్చారు. ఇది కఠిన చట్టం కాకపోయినా, కుటుంబాలు చర్చించి పాటించేలా ప్రోత్సహించడం లక్ష్యం. ఈ నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశ్యం, పిల్లలు ఎక్కువ సేపు స్క్రీన్ ముందు గడపడం వల్ల కలిగే నిద్రలోపం, చదువుపై దృష్టి తగ్గడం, కుటుంబ బంధాలు బలహీనపడడం వంటి సమస్యలను తగ్గించడం.

ఈ రెండు దేశాల ఉదాహరణలు చూస్తే, సాంకేతిక సౌకర్యాలను ఉపయోగించడం తప్పు కాదు కానీ వాటిని నియంత్రించడం అవసరమని స్పష్టమవుతుంది.

భారతదేశంలో కూడా మొబైల్ వ్యసనం వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు పది సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకూ స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం సాధారణంగా మారిపోయింది. సోషల్ మీడియా, యూట్యూబ్, ఆన్లైన్ గేమ్స్, రీల్స్ వీ ఐవి పిల్లల సమయాన్ని మింగేస్తున్నాయి. పాఠశాలలో, ఇల్లు, బస్సు, రోడ్డు ఏ ఎక్కడ చూసినా పిల్లల చేతిలో ఫోన్ ఉంటుంది. ఆన్లైన్ క్లాస్ పేరుతో ఫోన్ ఇచ్చినా, చాలా మంది విద్యార్థులు ఇతర యాప్స్‌లో సమయం గడుపుతున్నారు. ఫలితంగా, చదువులో వెనుకబడటం, కంటి సమస్యలు, నిద్ర లోపం, ఒత్తిడి, కుటుంబ సభ్యులతో మాట్లాడే సమయం తగ్గిపోవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయి.

భారతదేశం కూడా దక్షిణ కొరియా, జపాన్ లాంటి కఠినమైన చర్యలు తీసుకోవాలి. పాఠశాలల్లో తరగతి సమయంలో మొబైల్ ఫోన్ల వినియోగంపై చట్టబద్ధమైన నిషేధం అవసరం. అలాగే పిల్లల ఫోన్ వినియోగానికి సమయ పరిమితి విధించాలి. తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మొబైల్ ఫ్రీ జోన్లు సృష్టించడం అవసరం. ఇది కేవలం పాఠశాల బాధ్యత మాత్రమే కాదు, సమాజం మొత్తం కలిసి ముందడుగు వేయాలి.

మొబైల్ ఫోన్ ఒక శక్తివంతమైన సాధనం. దాన్ని సరిగ్గా ఉపయోగిస్తే అది జ్ఞానం, సృజనాత్మకత, ప్రపంచంతో అనుసంధానం కలిగిస్తుంది. కానీ అదుపు లేకుండా వాడితే, అది మన భవిష్యత్తును మింగే వ్యసనంగా మారుతుంది. దక్షిణ కొరియా, జపాన్ తీసుకున్న చర్యలు ప్రపంచానికి ఒక పాఠం. భారత్ కూడా అదే దారిలో నడవాలి. అలా చేస్తేనే మన భవిష్యత్ తరాలను కాపాడగలం, ఆరోగ్యవంతమైన, విద్యావంతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దగలం.

భారత యువతలో మొబైల్ ఫోన్ వినియోగం వేగంగా పెరుగుతోంది. చిన్న వయసులోనే పిల్లలు స్మార్ట్‌ఫోన్లను ఉపయోగించడం ప్రారంభిస్తారు. పాఠశాల తరగతుల్లో ఫోన్ తీసుకురావడం సాధారణమైపోయింది. విద్యార్థులు తరగతుల్లో, హోంవర్క్ చేసే సమయంలో కూడా ఫోన్లలో గేమ్స్ ఆడటం, సోషల్ మీడియా బ్రౌజ్ చేయడం, యూట్యూబ్ వీడియోలు చూడటం చేస్తారు. దీని కారణంగా చదువుపై దృష్టి తగ్గిపోతోంది, పరీక్షల్లో ఫలితాలు పతనం చెందుతున్నాయి. కంటి సమస్యలు, నిద్రలోపం, మానసిక ఒత్తిడి, ఒంటరితనం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. పిల్లలు ఎక్కువ సమయం స్క్రీన్ ముందు గడపడం వల్ల కుటుంబ సభ్యులతో సంబంధాలు బలహీనపడుతున్నాయి, స్నేహితులతో పాకాలు తగ్గిపోతున్నాయి, సామాజిక చైతన్యం నష్టపోతోంది.

మొబైల్ ఫోన్ వ్యసనం యువతలో మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తోంది. ఎక్కువ సమయం ఫోన్ వాడటం వల్ల మానసిక ఒత్తిడి, కల్పన, తలనొప్పులు, సైకాలజికల్ డిప్రెషన్ లాంటి సమస్యలు సాధారణమవుతున్నాయి. నిద్రకు రాత్రి వేళల్లో ఫోన్ వాడటం ప్రధాన కారణం. సోషల్ మీడియా ఫీడ్స్ లో తాము పెట్టే కంటెంట్, ఇతరుల కామెంట్స్, లైక్స్, షేర్లు పరిగణనలోకి తీసుకోవడం వల్ల యువతలో ఆందోళన, అసమానత భావన, స్వీయసంతృప్తి లోపం పెరుగుతోంది.

భారతదేశంలో కూడా ఈ సమస్య వేగంగా పెరుగుతోంది. పెద్ద నగరాల్లో కాబట్టి కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లోనూ పిల్లలు స్మార్ట్‌ఫోన్లలో ఎక్కువ సమయం గడుపుతున్నారు. విద్యార్థులు తరగతుల్లో ఫోన్లలో గేమ్స్ ఆడటం, సోషల్ మీడియా బ్రౌజ్ చేయడం, యూట్యూబ్ వీడియోలు చూడటం వలన చదువుపై ప్రతి తగ్గిపోతోంది. నిద్రలోపం, కంటి సమస్యలు, మానసిక ఒత్తిడి, ఒంటరితనం, కుటుంబ సంబంధాల బలహీనత వంటి సమస్యలు సాధారణంగా మారాయి. ఇది కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాక, సమాజంలో దీర్ఘకాల ప్రభావాలను చూపే అంశంగా మారింది. ఈ నేపథ్యంలో, భారత ప్రభుత్వం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం అత్యవసరం.

మొదట, పాఠశాలల్లో తరగతుల్లో మొబైల్ వినియోగంపై నిషేధం లేదా నియంత్రణ చట్టం ప్రవేశపెట్టాలి. ఇది కేవలం ఫోన్లను పక్కన పెట్టమని చెప్పడం కాదు, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టే విధంగా పాఠశాల వాతావరణాన్ని సృష్టించాలి. తరగతి గదుల్లో, హాలులో, పాఠశాల బస్సులలో ఫోన్ల వాడకంపై కఠిన నియంత్రణలు అమలు చేయాలి. దీని తోటి భాగంగా, పిల్లల ఫోన్ వినియోగానికి సమయ పరిమితులను విధించాలి. ఉదాహరణకు, స్కూల్ సమయానికి మాత్రమే ఫోన్ల వినియోగం అనుమతించడం, రాత్రి వేళల్లో వాడకానికి కల్పితమైన నియంత్రణ ఉండాలి.రెండవది , తల్లిదండ్రులు అవగాహన మరియు చర్యలు అత్యంత కీలకం. పిల్లల ఫోన్ వాడకాన్ని అరికట్టడంలో తల్లిదండ్రులు మాత్రమే కాదు, కుటుంబ సభ్యులందరూ భాగస్వామ్యం కావాలి. తల్లిదండ్రులకు, పెద్దవారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ఫోన్ వినియోగ ప్రభావాలను వివరించాలి. కుటుంబంలో సానుకూల చర్చలు, పిల్లల ఫోన్ సమయంపై పరిమితి, సృజనాత్మక కార్యకలాపాలు ఇవి వ్యసనాన్ని తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పాఠశాలలు కూడా దాని పనితీరు మరింత శక్తివంతం చేయాలి. డిజిటల్ ఫ్రీ జోన్లు, చదువుపై దృష్టి పెంచే ఆటలు, సృజనాత్మక కార్యకలాపాలు, విద్యార్థుల్లో సమయపాలన, క్రమశిక్షణ అభివృద్ధి చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ఫోన్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం కాకుండా, దీన్ని సరైన మార్గంలో వినియోగించుకునే మార్గదర్శకం ఇవ్వడం ముఖ్యము. సాంకేతికతను విద్య, సృజనాత్మకత కోసం ప్రోత్సహించడం, వ్యసనాన్ని తగ్గించడంలో కీలకం.

భారతదేశం ఈ చట్టాన్ని అమలు చేయడంలో, నియంత్రణ ఒ అవగాహన ఒ ప్రోత్సాహం అనే సమగ్రమైన విధానాన్ని అనుసరించాలి. విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల, ప్రభుత్వ విభాగాలు కలిసి పనిచేస్తేనే ఇది సఫలమవుతుంది. చట్టం అమలు కేవలం నిషేధం మాత్రమే కాదు, యువతలో డిజిటల్ నియంత్రణ, సమయపాలన, సృజనాత్మకత, విద్యా ప్రగతి వంటి లక్ష్యాలను సాధించాలి.యువతలో ఫోన్ వ్యసనం మానసిక ఆరోగ్యం, సామాజిక మైండ్, సృజనాత్మకతపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని సైకాలజిస్టులు, విద్యా నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, చట్టబద్ధమైన నియంత్రణతోపాటు, మానసిక ఆరోగ్యం, సామాజిక పరస్పర సంబంధాలను మెరుగుపరచే ప్రోగ్రాములు కూడా అమలు చేయాలి. ఈ విధంగా, యువతను కేవలం మొబైల్ బానిసలుగా కాకుండా, సృజనాత్మక, బాధ్యతాయుతమైన, సామాజికంగా చైతన్యవంతులుగా తీర్చిదిద్దగలం. ప్రతిపాదిత చట్టం అమలు కావడం ద్వారా, భారతదేశ యువత విద్యలో ప్రగతి, ఆరోగ్యవంతమైన జీవనశైలి, సామాజిక సంబంధాల మెరుగుదల, మరియు భవిష్యత్తుకు సాంకేతిక సామర్థ్యం వంటి లక్ష్యాలను చేరుకోవచ్చు. దక్షిణ కొరియా, జపాన్ వంటి దేశాల ఉదాహరణలు చూపిస్తున్నట్లుగా, సరిగా అమలు చేస్తే ఇదిభారతదేశ సమాజంలో కూడా దీర్ఘకాలిక, సానుకూల ప్రభావాన్ని చూపుతుంది.

# ప్రపంచాన్ని మార్చే శక్తి సామర్థ్యాలు భారతావనికి ఉన్నాయా?

- ఫార్మా ఏపిఐ ఉత్పత్తి దేశీయంగా పెంపొందించాలి
- డీప్ పోర్టులు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, హై-స్పీడ్ రైల్వేల నిర్మాణం
- ఎఫ్ డి ఐ , క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్స్ పై దృష్టి సారించాలి
- ఆర్థిక సంస్కరణలు,సాంకేతిక ఆవిష్కరణలకు ప్రోత్సాహం
- అంతర్జాతీయ మీడియా,రేటింగ్ ఏజెన్సీల ద్వారా సానుకూలత పెరిగే వ్యూహాలు రూపొందించాలి



**తేజస్విని**
**హైదరాబాద్**

ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత వేగంగా మారుతున్న ఈ కాలంలో, దేశాలు తమ స్థానం బలపర్చుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, భారతదేశం తన అపారమైన మానవ వనరులు, వేగంగా పెరుగుతున్న ఆర్థిక శక్తి, సాంకేతిక ప్రతిభ, సహజ వనరులు, మరియు సాంస్కృతిక వైవిధ్యంతో ప్రపంచాన్ని ప్రభావితం చేసే సామర్థ్యం కలిగిన దేశంగా నిలుస్తోంది. గత కొన్ని దశాబ్దాల్లో, మన దేశం వ్యవసాయం నుండి అంతరిక్ష పరిశోధన వరకు, రక్షణ నుండి డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వరకు అనేక రంగాలలో విశేష ప్రగతి సాధించింది.అయితే, నిజంగా ప్రపంచాన్ని మార్చగల శక్తిగా ఎదగాలంటే, మనం పెట్టుబడులు, వాణిజ్యం, సాంకేతికత, మౌలిక వసతులు, పన్నుల విధానం, విద్య, ఆరోగ్యం వంటి అన్ని రంగాలలో సమన్వితమైన సంస్కరణలను అమలు చేయాలి. అంతర్జాతీయ వాణిజ్య భాగస్వామ్యాలు, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం, మరియు ప్రపంచ మీడియా వద్ద సానుకూల ప్రతిఛాయను నెలకొల్పడం కీలకం.మరి నిజంగా భారత్ కి ప్రపంచాన్ని మార్చే అవకాశాలు ఏమేరకు ఉన్నాయో తెలియాలంటే అన్ని రంగాల్లో భారత్ ప్రగతిని, వ్యూహాలను గమనించాలి.

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్ డి ఐ):**




భారతదేశం ఆర్థిక శక్తిగా ఎదగడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నది విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్డిఐ). కేంద్ర వాణిజ్య, పరిశ్రమ మంత్రిత్వశాఖ ప్రకారం 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తం 81.04 బిలియన్ అమెరికన్ డాలర్ల ఎఫ్డిఐని ఆకర్షించింది. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే సుమారు 14 శాతం వృద్ధి.గత దశాబ్దపు గణాంకాలను పరిశీలిస్తే, 2004%-%14 మధ్యకాలంలో భారతదేశానికి మొత్తం 208 బిలియన్ డాలర్ల ఎఫ్డిఐ వచ్చాయి. అయితే 2014 నుంచి 2024 మధ్య ఈ సంఖ్య భారీగా పెరిగి 500 బిలియన్ డాలర్లకు పైగా చేరింది. ముఖ్యంగా 2019%-%24 కాలంలోనే 300 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఇది భారత్పై విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసం ఎంత పెరిగిందో సూచిస్తుంది.ఐక్యరాజ్యసమితి వాణిజ్య, అభివృద్ధి సంస్థ (యుఎన్సిట్యాడ్) ప్రకారం, భారత్ ప్రస్తుతం ప్రపంచంలో 15వ అతిపెద్ద ఎఫ్డిఐ గ్రహీత దేశం. యునైటెడ్ స్టేట్స్, చైనా, సింగపూర్ వంటి దేశాలు ఎఫ్డిఐలో అగ్రస్థానాల్లో ఉంటే, భారత్ స్థిరంగా ముందుకు కదులుతూ, తన స్థాయిని మెరుగుపరుచుకుంటోంది.మరిన్ని పెట్టుబడులను ఆకర్షించాలంటే భారత్ పారదర్శకమైన విధానాలు, వేగవంతమైన అనుమతులు, స్థిరమైన పన్ను విధానం అందించాలి. అదనంగా, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ ఎకానమీ విస్తరణ, ఆవిష్కరణలకు ప్రోత్సాహం వంటి చర్యలు విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయి.

**మార్కెట్ క్యాపిటలైజేషన్ :**



భారతదేశపు షేర్ మార్కెట్ మొత్తం విలువ ఇటీవల సంవత్సరాల్లో గణనీయమైన వృద్ధి సాధించింది. 2024 డిసెంబర్ నాటికి, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లో జాబితా చేయబడిన కంపెనీల మార్కెట్ క్యాప్ ?438.9 లక్షల కోట్లు (సుమారు 5.13 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు)కి చేరింది. ఇది భారతదేశాన్ని ప్రపంచంలో అతిపెద్ద ఈక్విటీ మార్కెట్లలో ఒకటిగా నిలిపింది.2025 మార్చి నాటికి, భారత మార్కెట్ క్యాప్ సుమారు 5.2 ట్రిలియన్ అమెరికన్ డాలర్లుగా నమోదైంది. ఇది భారత్ను ప్రపం చం లో నాల్గవ అతిపెద్ద ఈక్విటీ మార్కెట్ స్థాయికి చేర్చింది.2024 సెప్టెంబర్లో, భారత మార్కెట్ క్యాపిటలైజేషన్ చరిత్రలోనే అత్యధికంగా 5.663 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు చేరింది. ఇది పెట్టుబడిదారుల విశ్వాసం, బలమైన ఆర్థిక ప్రగతి, మరియు అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహం కలయిక ఫలితం. 2025 లో కూడా మార్కెట్ బలంగా నిలబడింది. కేవలం ఒక వారం వ్యవధిలోనే మార్కెట్ క్యాప్లో 300 బిలియన్ అమెరికన్ డాలర్ల పెరుగుదల చోటు చేసుకోవడం విశేషం.

భారత మార్కెట్ క్యాపిటలైజేషన్ను మరింత పెంచుకోవాలంటే, పారదర్శక పెట్టుబడి విధానాలు, చిన్న మరియు మధ్య తరహా కంపెనీలను సూచీల్లో చేర్చడం, రిటైల్ ఇన్వెస్టర్ల పాల్గొనడాన్ని పెంపొందించడం, అంతర్జాతీయ పెట్టుబడిదారుల కోసం సులభమైన నియమావళిని రూపొందించడం అవసరం. ఇవి అమలు చేస్తే, భారత్ మరింత వేగంగా ప్రపంచంలో అగ్రస్థానానికి చేరుకోగలదు.




**ట్రేడ్ డెఫిసిట్ :** ట్రేడ్ డెఫిసిట్ అనేది ఒక దేశం నిర్దిష్ట కాలంలో దిగుమతులు ఎగుమతుల కంటే ఎక్కువగా ఉన్నప్పుడు ఏర్పడే పరిస్థితి. దీన్ని వాణిజ్య లోటు లేదా నెగటివ్ బ్యాలెన్స్ ఆఫ్ ట్రేడ్ అని కూడా అంటారు. ఇది మొత్తం దిగుమతుల విలువ నుంచి మొత్తం ఎగుమతుల విలువను తీసినప్పుడు వచ్చే వ్యత్యాసం. దేశం ఇతర దేశాలకు అమ్మే వస్తువుల విలువ కంటే కొనుగోలు చేసే వస్తువుల విలువ ఎక్కువైతే ట్రేడ్ డెఫిసిట్ ఏర్పడుతుంది. ఇది ఆర్థిక అసమతుల్యానికి సంకేతం కానీ, కొన్నిసార్లు పెరుగుతున్న దిగుమతులు ఆర్థిక విస్తరణ సంకేతం కూడా కావచ్చు.2023%-%24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం మొత్తం 820.93 బిలియన్ అమెరికన్ డాలర్ల ఎగుమతులు చేయగా, 915.19 బిలియన్ అమెరికన్ డాలర్ల దిగుమతులు చేసింది. దీంతో సుమారు 94.26 బిలియన్ డాలర్ల ట్రేడ్ డెఫిసిట్ నమోదైంది. 2022%-%23లో ఎగుమతులు 770.18 బిలియన్ డాలర్లు, దిగుమతులు 892.18 బిలియన్ డాలర్లు కాగా, డెఫిసిట్ 122 బిలియన్ డాలర్లుగా ఉంది. 2023%-%24లో డెఫిసిట్ 78.1 బిలియన్ డాలర్లకు తగ్గింది, ఇది గత సంవత్సరం 121.6 బిలియన్ డాలర్లతో పోలిస్తే గణనీయమైన మెరుగుదల. 2025 జూలైలో మాత్రం ట్రేడ్ డెఫిసిట్ 8 నెలల గరిష్ట స్థాయికి చేరి 27.35 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఆ నెలలో ఎగుమతులు 37.24 బిలియన్ డాలర్లు (7.29% వృద్ధి), దిగుమతులు 64.59 బిలియన్ డాలర్లు (8.6% వృద్ధి) కాగా, పెట్రోలియం, బంగారం దిగుమతులు పెరగడం ప్రధాన కారణంగా ఉంది.

భారత్ ట్రేడ్ డెఫిసిట్ను పూర్తిగా ప్రతికూలంగా చూడలేం. సరుకుల డెఫిసిట్ 2023-24లో 238.3 బిలియన్ డాలర్లకు తగ్గింది, ఇది గత సంవత్సరం 264.9 బిలియన్ డాలర్లతో పోలిస్తే తక్కువ. సర్వీసుల రంగంలో భారత్ ప్రపంచంలో అగ్రగామి ఎగుమతిదారుగా ఉండటం వల్ల లోటును కొంత భర్తీ చేస్తోంది. అయితే చైనాతో వాణిజ్య లోటు 2024%-%25లో 99.2 బిలియన్ డాలర్లకు పెరిగింది, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, వినియోగ వస్తువుల దిగుమతుల వల్ల. అయినప్పటికీ, రిమిటెన్సులు, విదేశీ పెట్టుబడులు, సర్వీసుల ఎగుమతులు కరెంట్ అకౌంట్ పరిస్థితిని బలంగా నిలుపుతున్నాయి. 2025లో భారత్ నాలుగు త్రైమాసికాల తర్వాత మొదటిసారిగా 13.5 బిలియన్ డాలర్ల కరెంట్ అకౌంట్ సర్ప్లస్ను నమోదు చేసింది. ఈ లోటును తగ్గించడానికి దేశీయ ఉత్పత్తిని పెంపొందించడం, దిగుమతి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం, ఎగుమతులకు అనుకూల విధానాలు రూపొందించడం అత్యంత కీలకం.



**క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ :** క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ అనేది ఒక దేశం లేదా సంస్థ భవిష్యత్తులో అధిక ఆదాయం, ఉత్పత్తి మరియు ఆర్థిక వృద్ధి సాధించడానికి మౌలిక వసతులు, యంత్రాలు, భవనాలు వంటి భౌతిక ఆస్తులు లేదా టెక్నాలజీ, పేటెంట్లు వంటి మేధో ఆస్తులను కొనుగోలు చేయడం లేదా అభివృద్ధి చేయడం కోసం పెట్టుబడి పెట్టే ప్రక్రియ. ఇది దేశ ఆర్థిక శక్తిని పెంచడంలో, కొత్త ఉద్యోగావకాశాలు సృష్టించడంలో మరియు పరిశ్రమల పోటీ సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం భారతదేశంలో క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ స్థిరంగా పెరుగుతోంది. స్థూల స్థిర మూలధన రూపకల్పన 2023 నాటికి జీడీపీలో 33.32% ఉంది, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 0.9% అధికం. ప్రైవేట్ రంగం లో 2024-25లో ?6.56 లక్షల కోట్లు (సుమారు 77.5 బిలియన్ డాలర్లు ) పెట్టుబడులు పెట్టబడ్డాయి, ఇది 2021-22లోని 46.7 బిలియన్ డాలర్లతో పోలి స్తే 66% వృద్ధి. ప్రభుత్వ రంగంలో కూడా పెట్టుబడులు గణనీయంగా పెరిగి 20 23-24లో ?9.5 లక్షల కోట్లకు చేరాయి, ఇది నాలుగేళ్లలో దాదాపు మూడు రెట్లు పెరుగుదల. ఈ పెట్టుబడులు రోడ్లు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు, పరిశ్ర మల ప్రాంతాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి వెళ్తున్నాయి. భారతదేశం క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ను ఇంకా మెరుగుపరచాలంటే పెట్టుబడిదారులకు అనుకూ లమైన విధానాలు, వేగవంతమైన అనుమతులు, పన్ను రాయితీలు అందించాలి. ప్రైవేట్-ప్రభుత్వ భాగస్వామ్యంతో పెద్ద ప్రాజెక్టులను ప్రోత్సహిం చడం, బ్యాంకింగ్ రంగాన్ని బలపరచడం, పెట్టుబడిదారుల నమ్మకం పెంచడం ముఖ్యమైనవి.



**రక్షణ రంగం:** భారతదేశ రక్షణ రంగం దేశ భద్రతా పరిరక్షణలో, అంతర్జాతీయ స్థాయిలో శక్తి ప్రదర్శనలో కీలక పాత్ర పోషిస్తోంది. 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రక్షణ బడ్జెట్గా ?6.81 లక్షల కోట్లు కేటాయించింది, ఇది గత ఏడాదితో పోల్చితే సుమారు 9.5% పెరుగుదల. ఇందులో జీతాలు, పెన్షన్లు వంటి నిర్వహణ ఖర్చులకు ?1.77 లక్షల కోట్లు, సైనిక పరికరాల కొనుగోలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి మూలధన ఖర్చులకు ?1.92 లక్షల కోట్లు కేటాయించారు. ఈ మొత్తం, కేంద్ర ప్రభుత్వ మొత్తం వ్యయంలో 13.45% వాటా. అంతర్జాతీయంగా చూస్తే, భారతదేశం 86.1 బిలియన్ డాలర్ల ఖర్చుతో ప్రపంచంలో ఐదవ అతిపెద్ద రక్షణ వ్యయ దేశం, ఇది జీడీపీకి సుమారు 2.3%. స్వదేశీ రక్షణ ఉత్పత్తిని పెంచడానికి డి ఆర్ డి ఓ కి ?26,816.82 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం భారత్ 92 దేశాలకు ?23,500 కోట్ల విలువైన ఆయుధాలను ఎగుమతి చేస్తోంది, 2029 నాటికి ఈ లక్ష్యాన్ని ?3 లక్షల కోట్లకు పెంచే ప్రణాళిక ఉంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ అనేది దేశంలోని అన్ని ఆర్థిక కార్యకలాపాల్లో డిజిటల్ టెక్నాలజీలు, ప్లాట్ఫార్మ్లు, సేవలను వినియోగించడం ద్వారా ఏర్పడే విలువ. 2022%-%23 నాటికి భారత డిజిటల్ ఆర్థిక రంగం జీడీపీకి 11.74% వాటా కలిగి ఉంది, ఇది దాదాపు ?31.64 లక్షల కోట్లు (సుమారు 402 బిలియన్ డాలర్లు ). ఈ రంగం 1.46 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తోంది, ఇది మొత్తం కార్మిక శక్తిలో 2.55% అయినప్పటికీ, ఉత్పాదకత పరంగా సగటు కంటే రెండింతలు ఎక్కువ. ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో, 2029%-%30 నాటికి జీడీపీ/జీవిఏలో 20% వాటా చేరుకునే అవకాశం ఉంది.

భవిష్యత్తులో భారతదేశం ప్రపంచాన్ని ప్రభావితం చేయాలంటే రక్షణ రంగంలో స్వయం సమృద్ధి, ఆధునిక టెక్నాలజీలలో పెట్టుబడులు, డిజిటల్ మౌలిక సదుపాయాల విస్తరణ కీలకం. రక్షణ ఎగుమతులు పెంచడం, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, సెమీకండక్టర్ తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా దేశం గ్లోబల్ పవర్గా ఎదగగలదు. అదే విధంగా, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వినూత్నత, స్టార్టప్ల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలు దీర్ఘకాలిక ప్రగతికి మద్దతు ఇస్తాయి.



**సాంకేతికత రంగం:** భారతదేశం సాంకేతిక రంగంలో గణనీయమైన స్థానం సంపాదించింది. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో ఐటీ-బిపిఎం పరిశ్రమ మొత్తం ఆదాయం సుమారు 253.9 బిలియన్ అమెరికన్ డాలర్లు, అందులో 194 బిలియన్ డాలర్లు ఎగుమతుల రూపంలో వచ్చాయి. ఈ రంగం జీడీపీకి 7.4% వాటా అందిస్తూ, సుమారు 54 లక్షల మందికి ఉద్యోగాలను కల్పించింది. కృత్రిమ మేధస్సు (ఏఐ ), దీప్ సీక్ మోడల్లాంటి ప్రాజెక్టులు, సెమీకండక్టర్ల తయారీ వంటి రంగాల్లో 'మేడ్ ఇన్ ఇండియా' వ్యూహం బలపరచడం ద్వారా ప్రపంచ టెక్ మార్కెట్లో భారత ఆధిపత్యం మరింత పెరగవచ్చు.




**పెట్టుబడుల ఉపసంహరణ(డిస్ఇన్వెస్ట్మెంట్):** ఆర్థిక వ్యవస్థ పరంగా చూస్తే, 2024%-%25 నాటికి భారత జీడీపీ విలువ సుమారు 3.9 ట్రిలియన్ డాలర్లుకి చేరుకుంది, ఇది గత సంవత్సరంలోని 3.6 ట్రిలియన్ డాలర్ల నుండి గణనీయ వృద్ధి. ప్రభుత్వం పెట్టుబడులను ప్రోత్సహిస్తూ, డిస్ఇన్వెస్ట్మెంట్ ద్వారా పబ్లిక్ రంగ సంస్థల్లో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటోంది. అయితే, 2024%-%25లో డిస్ఇన్వెస్ట్మెంట్ ఆదాయం కేవలం ?9,319 కోట్లు మాత్రమే వచ్చింది, ఇది గత సంవత్సరంలోని ?16,507 కోట్ల కంటే తక్కువ. దీనికి ప్రధాన కారణం మార్కెట్ పరిస్థితులు మరియు వ్యూహాత్మక విక్రయాల ఆలస్యం. అయినప్పటికీ, 2025%-%26 సంవత్సరానికి ?47,000 కోట్ల డిస్ఇన్వెస్ట్మెంట్ లక్ష్యం నిర్ణయించారు.డిస్ఇన్వెస్ట్మెంట్ను పెంచడానికి పారదర్శక టెండర్ విధానాలు, వేగవంతమైన ఆమోద ప్రక్రియలు, మరియు పెట్టుబడిదారులకు పన్ను రాయితీలు ఇవ్వడం అవసరం.



**బంగారం నిల్వలు :** బంగారం నిల్వల విషయంలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఉన్న బంగారం 2024 మార్చి నాటికి 854.73 మెట్రిక్ టన్నుల నుండి 2025 మార్చి నాటికి 879.59 మెట్రిక్ టన్నులకు పెరిగింది, అంటే సుమారు 25 టన్నుల పెరుగుదల. అంతేకాకుండా, దేశీయ కుటుంబాలు మరియు దేవాలయాల వద్ద కలిపి సుమారు 25,000 టన్నుల బంగారం ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం, ఇది సుమారు 2.4 ట్రిలియన్ డాలర్ల సమానమై, దేశ ఆర్థిక భద్రతకు బలమైన ఆధారం అందిస్తుంది. బంగారం నిల్వలు మరింత పెంచడానికి, బంగారం దిగుమతులపై రాయితీలు, స్వదేశీ బంగారం తవ్వకాలు ప్రోత్సహించడం, మరియు సార్వత్రిక బంగారం బాండ్లలో ప్రజల పెట్టుబడులు పెంచే విధానాలు అమలు చేయాలి.



**ఆర్థిక సంస్కరణలు:** భారత ఆర్థిక వ్యవస్థ ఇటీవల మంచి పురోగతి సాధిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో దేశపు స్థూల ఉత్పత్తి వృద్ధి శాతం సుమారు 6.5% వద్ద నిలిచింది. నిర్మాణ రంగం, సేవల రంగం, వ్యవసాయ రంగం వంటి వాటిలో మంచి వృద్ధి కనిపించింది. నిర్మాణ రంగం దాదాపు 9% పెరిగింది, సేవల రంగం 7% పెరిగింది, వ్యవసాయ రంగం 4% కంటే ఎక్కువ వృద్ధి సాధించింది. ఈ వృద్ధి కొనసాగాలంటే మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెంచడం, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలకు సులభమైన రుణాలు ఇవ్వడం అవసరం. భారత ఎగుమతులు కూడా రికార్డు స్థాయికి చేరాయి. వస్తువులు మరియు సేవల ఎగుమతులు కలిపి ఈ సంవత్సరం 824 బిలియన్ డాలర్ల విలువకు చేరుకున్నాయి, ఇది గత సంవత్సరం కంటే 6% ఎక్కువ. రాబోయే సంవత్సరాల్లో ఈ విలువ 900 బిలియన్ డాలర్లను దాటే అవకాశం ఉంది. అయితే, కొన్ని దేశాలు పన్నులు పెంచడం వల్ల మన ఎగుమతులకు సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించాలంటే కొత్త మార్కెట్లు అన్వేషించడం, రవాణా ఖర్చులు తగ్గించడం, ఎగుమతి రంగానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడం ముఖ్యం.మన్మోహన్ సింగ్, పి.వి. నరసింహారావు అమలు చేసిన 1991 ఆర్థిక సంస్కరణల మాదిరిగా, మార్కెట్ స్వేచ్ఛ, విదేశీ పెట్టుబడులకు ప్రోత్సాహం, పన్ను తగ్గింపు వంటి ధైర్యవంతమైన నిర్ణయాలు మళ్లీ తీసుకోవాలి. ఈ విధానాలు పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచి, దేశ ఆర్థిక శక్తిని రెట్టింపు చేస్తాయి.మూలధన పెట్టుబడులు కూడా పెరుగుతున్నాయి. ఈ సంవత్సరం ప్రైవేట్ పెట్టుబడులు 20% కంటే ఎక్కువ వృద్ధి సాధించనున్నాయి. పెట్టుబడులను మరింత ఆకర్షించాలంటే పారదర్శక అనుమతి విధానం, పన్ను సరళత, ప్రైవేట్-ప్రభుత్వ భాగస్వామ్యాలు పెరగాలి. క్రిప్టోకరెన్సీ కూడా భారత్లో ప్రజాదరణ పొందుతోంది. క్రిప్టో ఫ్యూచర్స్ ట్రేడింగ్, స్పాట్ ట్రేడింగ్ కంటే మూడు రెట్లు ఎక్కువగా జరుగుతోంది. పన్నులు తగ్గించడం, స్పష్టమైన చట్టాలు రూపొందించడం, పెట్టుబడిదారులకు రక్షణ కల్పించడం, బ్లాక్చైన్ టెక్నాలజీని ప్రోత్సహించడం వంటివి చేస్తే క్రిప్టో రంగం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి వస్తుంది. ఇది స్టార్టప్లు, డిజిటల్ వ్యాపారాలు, అంతర్జాతీయ పెట్టుబడులకు కూడా సహాయపడుతుంది.



**ఎలక్ట్రిక్ వాహనాల పురోగతి :** ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో భారత్ వేగంగా ఎదుగుతోంది. గత సంవత్సరం కంటే ఈ సం వత్సరం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగం వేగంగా పెరుగుతోంది. 2025లో ఈ రంగం విలువ సుమారు 18.79 బిలియన్ అమెరికన్ డాలర్లు ఉంది. రాబోయే 10 సంవత్సరాల్లో ఇది 1,053 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. 2025లో ప్యాసింజర్ ఈవి అమ్మకాలు 1.38 లక్ష వాహనాలు దాటే అవకాశం ఉంది, ఇది గతంలో సుమారు 99,000 మాత్రమే ఉండేది. ఈ రంగం ఇంకా వేగంగా అభివృద్ధి చెందాలంటే రుణాలు సులభంగా ఇవ్వడం, పెట్టుబడిదారులకు సౌక ర్యాలు కల్పించడం, మంచి మౌలిక సదుపాయాలు అందించడం అవసరం. రాబోయే పదేళ్లలో ఈ రంగం విలువ అనేక రెట్లు పెరగనుంది. దేశీయంగా తయారీని ప్రోత్సహించడం, చౌకైన వాహనాలు అందించడం, చార్జింగ్ కేంద్రాలు పెంచడం ద్వారా ఈ రంగం మరింత అభివృద్ధి చెందుతుంది.



**ఔషధాలు :** భారత ఫార్మా రంగం ప్రపంచంలోనే అతిపెద్ద జనరిక్ ఔషధాల తయారీదారుల్లో ఒకటి. మన దేశం ప్రపంచ జనరిక్ మందుల సరఫరాలో దాదాపు 20% వాటాను కలిగి ఉంది. అయితే, ఔషధాల తయారీలో కీలకమైన ఏపిఐ(యాక్టివ్ ఫార్మాసుటికల్ ఇన్ గ్రిడియంట్)లు లేదా బేస్ డ్రగ్ ముడి పదార్థాల విషయంలో మనం ఇంకా ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతున్నాం. ప్రస్తుతం ఏపిఐ లలో సుమారు 65% చైనా నుంచి దిగుమతి అవుతున్నాయి, కొన్ని కీలక ముడి పదార్థాలు 80% వరకు చైనా ఆధారితమే.ఈ ఆధారపడటం వల్ల, అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరిగినప్పుడు లేదా సరఫరా ఆగిపోయినప్పుడు మన ఔషధ తయారీపై పెద్ద ప్రభావం పడుతుంది. 2020లో కరోనా కాలంలో ఇది స్పష్టమైంది, ఎందుకంటే అప్పట్లో ముడి పదార్థాల సరఫరా ఆగిపోవడంతో అనేక ఔషధాల ఉత్పత్తి తాత్కాలికంగా తగ్గింది. దీన్ని అధిగమించడానికి ప్రభుత్వం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పి ఎల్ ఐ ) పథకాన్ని ప్రారంభించింది, దాని ద్వారా దేశీయంగా ఏపిఐ ఉత్పత్తి చేసే కంపెనీలకు ఆర్థిక ప్రోత్సాహకాలు ఇస్తోంది. భారతదేశం ఈ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలంటే, ఆధునిక ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేయాలి, పరిశోధన మరియు అభివృద్ధికి (ఆర్ అండ్ డి ) ఎక్కువ నిధులు కేటాయించాలి, దిగుమతులపై ఆధారాన్ని 30%లోపు తగ్గించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఫార్మా పార్కులు ఏర్పాటు చేసి, మౌలిక వసతులు అందిస్తే, వచ్చే 5-7 ఏళ్లలో మనం ఏపిఐల విషయంలో పూర్తిగా స్వదేశీ ఉత్పత్తి సాధించగలం.



**రవాణా వ్యవస్థ:** అంతర్జాతీయ వాణిజ్యం మరియు కనెక్టివిటీ పెరగాలంటే, ప్రపంచ ప్రమాణాల డీప్ పోర్ట్స్, ఆధునిక అంతర్జాతీయ విమానాశ్రయాలు, హై-స్పీడ్ రైల్వే స్టేషన్లు నిర్మించాలి. చైనాలో బీజింగ్, షాంఘై రైల్వే స్టేషన్ల మాదిరిగా విస్తృత సామర్థ్యం, అధునాతన సదుపాయాలతో రైల్వేలు ఉండాలి. పోర్టులు 24%ఇ%7 లోడింగ్, అన్లోడింగ్ సదుపాయాలు, అధునాతన లాజిస్టిక్స్ సిస్టమ్స్, అంతర్జాతీయ సరుకు రవాణాకు తగిన లోతు కలిగి ఉండాలి. విమానాశ్రయాలు ప్రయాణికులకు వేగవంతమైన కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ సదుపాయాలు కలిగి ఉండాలి.




**అంతర్జాతీయ మీడియా - రేటింగ్ ఏజెన్సీలు :** అంతర్జాతీయ మీడియా మరియు రేటింగ్ ఏజెన్సీలు ప్రపంచానికి దేశం గురించి మంచి అభిప్రాయం కలిగించడానికి ఉపయోగపడ ˇతాయి. కాబట్టి, భారతదేశం గురించి సానుకూల దృక్పథాన్ని కల్పించాలంటే ఈ రెండింటినీ వ్యూహాత్మకంగా నిర్వహించడం అత్యంత అవసరం. ముందుగా, బ్లూమ్బర్గ్, రాయిటర్స్, బిబిసి , సి ఎన్ ఎన్ , అల్ జజీరా వంటి ప్రముఖ మీడియా సంస్థలతో నిరం తర సంబంధాలు కొనసాగిస్తూ, భారత ఆర్థిక, సాంకేతిక, సామాజిక పురోగతిపై సరిగ్గా పరిశోధ నాత్మక కథనాలు రావడానికి సహకరించాలి. భారతీయ రాయ బార కార్యాల యాలు, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలు, అంతర్జాతీయ పబ్లిక్ రిలేషన్స్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తే, విదేశీ పత్రికలు, టెలివిజన్, డిజిటల్ ప్లాట్ఫామ్లలో భారత ప్రతిష్ట పెరుగుతుంది.రేటింగ్ ఏజెన్సీల విషయానికి వస్తే, మూడీస్, ఎస్ అండ్ పి , ఫిచ్, లైమ్నూట్ ఇండియా వంటి సంస్థలతో నేరుగా ఆర్థిక సమా చారం, పెట్టుబడుల వాతావరణం, విధానాల స్పష్టత, మౌలిక వసతుల పురోగ ˇతి గురించి పునరావృతంగా పంచుకోవాలి. వారు చేసే అంచనాలు అంతర్జాతీ య పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచుతాయి. కాబట్టి, డేటా పారదర్శకత, గణాంకాల విశ్వసనీయత, ఆర్థిక సంస్కరణల అమలు వేగం వంటి అంశాలను కచ్చితంగా పాటించాలి.అంతేకాక, భారతదేశం తన సాంస్కృతిక వైవిధ్యం, సాంకేతిక ప్రతిభ, ఆర్థిక అవకాశాలను ప్రదర్శించే గ్లోబల్ బ్రాండ్ క్యాంపెయిన్ చేపట్టాలి. డావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, జి20 వంటి అంతర్జాతీయ వేదికలలో ప్రొఫెషనల్ ప్రెజెంటేషన్లు, ఆకర్షణీయమైన డిజిటల్ కంటెంట్, విజయగాథల ద్వారా భారత కథను ప్రపంచానికి వినిపించాలి. ఇది అంతర్జాతీయ మీడియా కవరేజ్ను సానుకూల దిశగా మలుస్తుంది, రేటింగ్ ఏజెన్సీల అభిప్రాయాలను మెరుగుపరుస్తుంది.ఇప్పటి వరకు పరిశీలించిన అన్ని అంశాలను తీసుకుంటే - పెట్టుబడులు, వాణిజ్యం, సాంకేతికత, రక్షణ, మౌలిక సదుపాయాలు, ఈవి, క్రిప్టో, ఫార్మా, ఎగుమతులు, పన్నుల విధానం, అంతర్జాతీయ ప్రతిష్ట ు ఇవన్నీ కలిపి చూస్తే భారత్ వద్ద అపారమైన సామర్థ్యం ఉందని స్పష్టంగా కనిపిస్తోంది.మన వద్ద మానవ వనరులు, సహజ సంపదలు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే కాకుండా, ఆర్థిక వృద్ధి కోసం అనుకూలమైన మార్కెట్ కూడా ఉంది. సరైన ఆర్థిక సంస్కరణలు, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం, అంతర్జాతీయ స్థాయిలో సానుకూల ప్రతిఛాయ, మరియు దీర్ఘకాల వ్యూహాలతో మనం కేవలం అభివృద్ధి చెందడం మాత్రమే కాకుండా, ప్రపంచానికి మార్గదర్శక దేశంగా నిలవగలం.భారత్ తన వనరులను సమర్థంగా ఉపయోగించి, మౌలిక వసతులను బలపరచి, సాంకేతిక మరియు ఆర్థిక రంగాలలో ముందంజ వేస్తే, రాబోయే దశాబ్దాల్లో ప్రపంచాన్ని ప్రభావితం చేసే శక్తిగా నిలబడటం కేవలం కల కాదుబీఅది సాధ్యమైన వాస్తవం.

# జీఎస్టీ 2.0కు మార్గం - ఒకే పన్ను రేటు లక్ష్యం




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1, 2025:థింక్ చేంజ్ ఫోరమ్ "జీఎస్టీ 2.0" పేరుతో విడుదల చేసిన శ్వేతపత్రంలో పన్నుల సరళత, పారదర్శకత కోసం 5% మరియు 18% అనే రెండు స్లాబ్‌లకే పరిమితంగా ఉండాలని సూచించింది. అదనపు 40% స్లాబ్ ప్రవేశపెట్టడం వల్ల మార్కెట్ లో చిక్కులు, నల్లబజార్లకు అవకాశం ఏర్పడే ప్రమాదముందని హెచ్చరించింది. దీన్ని నివారించేందుకు గరిష్ఠ పన్ను రేటును 18%కే పరిమితం చేయాలని సూచించింది.శ్వేతపత్రంలో పన్నుల సరళత ద్వారా వినియోగం పెరుగుతుందని, వ్యాపారాలు మెరుగవుతాయని, తద్వారా దేశానికి ఆర్థికంగా లాభం కలుగుతుందని స్పష్టం చేశారు. 40 శాతం రేటుతో వ్యవస్థమైన మార్పాన్ని తీసుకుంటే, అది క్రమేపీ మరిన్ని వస్తువులకు వర్తించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అలాంటి చర్యల వల్ల అసలు లక్ష్యం అయిన పన్ను సరళత దెబ్బతింటుందని అన్నారు. ఈ శ్వేతపత్రంలో పన్ను విధానాల్లో స్పష్టత లేకపోవడం వల్ల వ్యాపారాలు, వినియోగదారులు నష్టపోతున్నారని, తరచూ చట్టపరమైన వివాదాలు తలెత్తుతున్నాయని వివరించారు. రూల్‌బుక్‌ను, స్పష్టమైన వర్గీకరణలు ఉండటం ద్వారా అనవసరమైన లిటిగేషన్ తగ్గింది, వ్యాపారాలకు పారదర్శకత కలుగుతుందని సూచించారు. అదే విధంగా, మాక్స్ రిటైల్ ప్రైస్ ఆధారంగా పన్నుల వసూలు, లేదా నికర పన్ను క్రెడిట్ లేకుండా మినహాయింపులు వంటి మార్గాలు తప్పించాలన్నారు. రాష్ట్రాల ఆదాయాన్ని రక్షిస్తూ దశలవారీగా సంస్కరణలు చేయాలని, జీఎస్టీ నష్ట పరిహార ముగియ-డబోయే సమయంలో అవి గౌరవంగా కొనసాగించాలని పేర్కొన్నారు. కేంద్ర-రాష్ట్ర ఆర్థిక సంబంధాలు బలపడాలంటే, రాష్ట్రాల విశ్వాసాన్ని కోల్పోకుండా ముందడుగు వేయాలని కోరారు. ఈ సంస్కరణలు అమలైతే, నిజమైన "ఒక దేశం – ఒక పన్ను" కలను సాకారం చేయవచ్చని థింక్ చేంజ్ ఫోరమ్ అభిప్రాయపడింది.

## సెబికి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన సీఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్ లిమిటెడ్

నాన్-ఫెర్రస్ మెటల్ రీసైక్లింగ్ దిగ్గజం సీఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ము-సాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేసింది. దీని ప్రకారం ఆఫర్ ఫర్ సేల్ విధానంలో 4,28,90,735 ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 2గా ఉంటుంది. 2025 మార్చి 31 నాటికి స్థాపిత సామర్థ్యంపరంగా కంపెనీ అగ్రగామిగా ఉంది. అలాగే భారతీయ సెకండరీ అల్యూమినియం మార్కెట్లలో ఆదాయంపరంగా కంపెనీకి అత్యధిక మార్కెట్ వాటా ఉంది. సమీప ప్రత్యర్థి సంస్థతో పోలిస్తే స్థాపిత సామర్థ్యం నాలుగు రెట్లు అధికం. ఈ అంశంలో, అంతర్జాతీయంగా కూడా అల్యూమినియం రీసైక్లింగ్ పరిశ్రమ దిగ్గజాల్లో ఒకటిగా కంపెనీ కార్యకలాపాలు సాగిస్తోంది. 2007-2025 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో సంస్థ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 23 శాతం మేర వృద్ధి చెందింది. ఈ ఇష్యూకి ఈక్విరస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## మారుతీ సుజుకి ఈ విటారా ఎగుమతులు ప్రారంభం

**భారత్‌లో తయారీ, ప్రపంచానికి పంపిణీ**



గుజరాత్‌లోని పిపావావ్ పోర్టు నుండి 12 యూరోపియన్ దేశాలకు మారుతి సుజుకి కంపెనీ తన తొలి బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం అయిన ఈ విటారా ను ఎగుమతులను ప్రారంభించింది. ఆగస్టు నెలలో మొదలైన ఈ ఎగుమతులలో యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, డెన్మార్క్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, స్వీడన్, హంగేరీ, ఐస్‌లాండ్, ఆస్ట్రియా, బెల్జియం వంటి దేశాలకు 2,900 కి పైగా వాహనాలు పంపబడి అయ్యాయి. గుజరాత్‌లోని హన్సల్‌పూర్ కేంద్రంలో తయారైన ఈ విటారా, సుజుకి సంస్థ భారతదేశాన్ని గ్లోబల్ ఉత్పత్తి కేంద్రంగా మార్చే దిశగా మరొక ముఖ్యమైన మెట్టు వేసింది. ఆగస్టు 26న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరై, మారుతి సుజుకి 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి బ్రాండ్ అంబాసడర్‌గా అభివర్ణించారు. కొత్త హార్ట్-ఈ ప్లాట్‌ఫామ్‌పై నిర్మించబడిన ఈ వాహనం అధునిక సాంకేతికత, భద్రత, డిజైన్ మరియు పనితీరు పరంగా ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడింది. ఇక్కడ ఇది 100కి పైగా దేశాలకు ఎగుమతయ్యే అవకాశం ఉంది మరియు దేశీయంగా కూడా అమ్మకాలు ప్రారంభం కానున్నాయి.

## హ్యుందాయ్ ఆగస్టులో మొత్తం 60,501 యూనిట్లు విక్రయించింది

**ఎగుమతుల్లో 21% వృద్ధి, భారత్ కేంద్రంగా ఉత్పాదం**

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) ఆగస్టు 2025లో దేశీయంగా 44,001 యూనిట్లు మరియు ఎగుమతులను 16,500 యూనిట్లు కలిపి మొత్తం 60,501 యూనిట్లను విక్రయించి నిలకడగా తన వృద్ధి మార్గాన్ని కొనసాగిస్తోంది. జనవరి నుంచి ఆగస్టు వరకు కంపెనీ ఇప్పటికి 1,18,840 యూనిట్లను విదేశ అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేసింది. గత ఆగస్టుతో పోల్చితే ఈ ఏడాది ఎగుమతుల్లో 21 శాతం వృద్ధిని సాధించడంతో, భారత్‌ను గ్లోబల్ తయారీ కేంద్రంగా మార్చే దిశగా కంపెనీ మరింత బలపడుతోంది. కంపెనీ డైరెక్టర్ తరుణ్ గార్గ్ ప్రకారం, భారతదేశంలో తయారు చేస్తున్న ప్రపంచ స్థాయి వాహనాలను అభివృద్ధి చేస్తూ, 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్ళామని తెలిపారు. భారతీయ నైపుణ్యంతో కూడిన తయారీ శక్తిని అంతర్జాతీయ ప్రమాణాలతో కలిపి, హ్యుందాయ్ గ్లోబల్ ఎగుమతి కేంద్రంగా భారత్‌ను మరింతగా స్థాపించాలన్న దిశలో సంస్థ కృషి కొనసాగిస్తోంది.

## టాటా మోటార్స్ ఆగస్టులో 73,178 యూనిట్లు విక్రయం

**ఈవీ విభాగం అత్యధిక నెలవారీ అమ్మకాలు సాధించింది**

టాటా మోటార్స్ 2025 ఆగస్టు నెలలో దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లో కలిపి మొత్తం 73,178 యూనిట్లను విక్రయించింది, గతేడాది ఇదే నెలలో 71,693 యూనిట్లు విక్రయించగా ఇది స్వల్పంగా పెరిగిన సంఖ్య. అయితే మొత్తం దేశీయ అమ్మకాలు మాత్రం 68,482 యూనిట్లకు తగ్గి, గత ఏడాది 70,006 యూనిట్లతో పోలిస్తే 2 శాతం పడిపోయాయి. కమర్షియల్ వాహనాలు (సివి) విభాగంలో మాత్రం మంచి వృద్ధి కనిపించింది %-% మొత్తం 29,863 యూనిట్లు అమ్మకాలు జరిగాయి, ఇది 10 శాతం వృద్ధిని సూచిస్తోంది. ముఖ్యంగా ఇంటర్మీడియేట్, లైట్ మరియు మిని ట్రక్కుల (ఐఎల్ఎంసివి) అమ్మకాలు 15 శాతం పెరిగాయి, అంతర్జాతీయ సివి అమ్మకాలు 77 శాతం భారీగా పెరిగాయి. మరోవైపు ప్యాసింజర్ వాహనాలు (పివి) విభాగంలో స్వల్ప మందగమనం కనిపించింది %-% మొత్తం 43,315 యూనిట్లు అమ్మకాలు జరిగగా, గత ఏడాది 44,486తో పోలిస్తే ఇది 3 శాతం తక్కువ. అయితే ఈవీ విభాగంలో మాత్రం టాటా మోటార్స్ భారీ అభివృద్ధిని నమోదు చేసింది %-% మొత్తం 8,540 యూనిట్లను అమ్మకంతో ఇప్పటివరకు అత్యధిక నెలవారీ అమ్మకాల రికార్డు నెలకొల్పింది, ఇది గత ఏడాది ఇదే నెలలో 5,935 యూనిట్లతో పోలిస్తే 44 శాతం వృద్ధిని సూచిస్తోంది. వర్షాకాలానికి అనుకూలమైన శూన్య కాలుష్య వాహనాలపై వినియోగదారుల నమ్మకం పెరుగుతోందని, గ్రీన్ మొబిలిటీ మార్గంలో టాటా మోటార్స్ వేగంగా దూసుకెళ్తుందని స్పష్టంగా కనిపిస్తోంది.

## మారుతి సుజుకి ఆగస్టులో 1.80 లక్షల యూనిట్లు విక్రయం

**దేశీయంగా తగ్గినా, ఎగుమతుల్లో భారీ వృద్ధి**

మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ 2025 ఆగస్టులో దేశీయ, ఇతర ఓఈఎమ్ లకు అమ్మకాలు, ఎగుమతులను కలిపి మొత్తం 1,80,683 యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఇది గత ఏడాది ఇదే నెలలో నమోదైన 1,81,782 యూనిట్లతో పోలిస్తే స్వల్ప తగ్గుదల అయినప్పటికీ, కంపెనీ ఎగుమతుల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది. దేశీయంగా ప్యాసింజర్ వాహనాల విభాగంలో 1,31,278 యూనిట్లు అమ్ముడవగా, లైట్ కమర్షియల్ వాహనం సూపర్ క్యారీ 2,772 యూనిట్లు అమ్మడై మొత్తం దేశీయ అమ్మకాలు 1,34,050గా నమోదయ్యాయి. ఇతర వాహన తయారీదారులకు (ఓఈఎమ్) 10,095 యూనిట్లు సరఫరా చేయగా, ఎగుమతులు మాత్రం 36,538 యూనిట్లతో 40 శాతం పైగా వృద్ధిని సాధించాయి. మినీ, కాంపాక్ట్ కార్ల అమ్మకాలు గతేడాది కంటే తక్కువగా నమోదవగా, మిడ్-సైజ్ సెడాన్ సియాజ్ అమ్మకాలు పూర్తిగా నిలిచిపోయాయి. యుటిలిటీ వాహనాల విభాగం కూడా గతేడాదితో పోల్చితే తగ్గింది (54,043 వర్సెస్ 62,684 యూనిట్లు). అయితే మొత్తం ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు లెక్కలతో చూస్తే కంపెనీ మొత్తం 8.89 లక్షల యూనిట్లు అమ్మకాలు నమోదు చేసింది, ఇది గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 8.78 లక్షలతో పోల్చితే స్వల్ప వృద్ధిని సూచిస్తోంది. ఎగుమతుల వృద్ధి కారణంగా కంపెనీ మొత్తం అమ్మకాల్లో స్థిరత్వాన్ని కొనసాగించగలిగింది.

## హెచ్‌సీఎల్ టెక్ అవసాంట్ రేడార్స్‌లో గ్లోబల్ లీడర్‌గా గుర్తింపు

**జెన్ఏఐ ఆధారిత జీసిసి సేవల్లో అగ్రస్థానంలో నిలిచింది**

గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్‌కు 2025 అవసాంట్ గ్లోబల్ కాంపిటెన్సీ సెంటర్ (జీసీసి) సర్వీసెస్ రాడార్ వ్యూ నివేదికలో లీడర్ హోదా లభించింది. కంపెనీ తన టెక్నాలజీ-ఫస్ట్, ఇండస్ట్రీ-సెంట్రిక్ డెలివరీ మోడల్, పూర్తి స్థాయి సామర్థ్యాలు, మరియు జనరేటివ్ ఏఐ ఆధారిత పరిష్కారాల ద్వారా, 200కు పైగా జీసీసిలను స్థాపించడంలో కీలక పాత్ర పోషించిందని నివేదిక పేర్కొంది. ఫైనాన్స్, హెచ్.ఆర్., కస్టమర్ ఆపరేషన్స్, అడ్వాన్స్‌డ్ ఇంజినీరింగ్ వంటి విభాగాల్లో సంస్థ విస్తృత సేవలు అందిస్తోంది. ఇండియా, పోలాండ్, ఫిలిప్పీన్స్ దేశాల్లో గ్లోబల్ నెట్‌వర్క్‌తో పాటు, కొత్త టెక్నాలజీ ప్రోగ్రాం ద్వారా టియర్-2 భారతీయ నగరాలలో వ్యాపారాన్ని విస్తరిస్తోంది. ఏఐ ల్యాబ్స్, ఏఐ ఫోర్స్, ఏఐ ఫౌండ్రీ వంటి ప్రముఖ ఏఐ ప్లాట్‌ఫామ్స్ ద్వారా 500కు పైగా జెన్ఏఐ ప్రాజెక్టులను హెచ్‌సీఎల్ టెక్ మద్దతిస్తున్నది. ఈ ఏఐ ప్రయోగశాలలు సుమారు 400కిపైగా క్లయింట్లతో కలిసి సంయుక్త ఆవిష్కరణకు కేంద్రంగా మారాయి. ఏర్పాటు సంస్థలతో భాగస్వామ్యం, ఇన్నొవేషన్ ప్రోగ్రామ్‌లు గ్లోబల్ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయడంలో కీలకంగా ఉన్నాయి. సంభావ్ ఇప్పుడు, సెబర్ సేవలను, దీనివల్ల %-% అభ్యర్థుల నైపుణ్య లేమి దొరకినది, పరిపర్తన చేయడం వంటి సేవల పూర్తి జీవచక్రంలో నైపుణ్యం కలిగి ఉండడం ద్వారా, కంపెనీ లను స్వతంత్రంగా రూపాంతరమయ్యే కేంద్రాలుగా అభివృద్ధి చేయడంలో సహాయపడు.

## మార్కెట్లకు కొనుగోళ్ల కళ.. లాభాల్లో ముగిసిన సూచీలు



ముంబయి: గతవారం నష్టాల బాట పయనించిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాలతో కళకళలాడాయి. జీడీపీ సంస్కరణలు, అంచనాలకు మించిన జీడీపీ గణాంకాలు వంటి అంశాలను మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చాయి. దీంతో సూచీలు నేడు లాభాలను దక్కించుకున్నాయి. సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా పెరగ్గా.. నిఫ్టీ 24,600 మార్క్ దాటింది. ఈ ఉదయం 79,828.99 వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ మొదట్లో కాస్త ఒడుదొడుకులను ఎదుర్కొంది. అయితే, ఆ తర్వాత కీలక రంగాల షేర్లలో కొనుగోళ్లు మార్కెట్‌ను ముందుకు నడిపించాయి. దీంతో ఇంట్రాడేలో 80,406 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సూచీ.. చివరకు 554.84 పాయింట్ల లాభపడి 80,364.49 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 198.20 పాయింట్లు పెరిగి 24,625.05 వద్ద స్థిరపడింది. ఆటోమొ-బైల్, ఐటీ, లోహ రంగ సూచీలు రాణించాయి. మార్కెట్ ర్యాలీకి కారణాలివే.. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8శాతం జీడీపీ నమోదయ్యింది. ఈ త్రైమాసికంలో 6.5శాతం వృద్ధిరేటు నమోదవుతుందని ఆర్‌బీఐ అంచనా వేయగా.. దాన్ని మించి గణాంకాలు వెలువడటం మదుపర్లలో ఉత్సాహాన్ని నింపింది. చైనాలో జరుగుతున్న షాంఘై సహకార సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ట్రంప్ టారిఫ్‌లు, రాజకీయ భౌగోళిక ఉద్రిక్తల వేళ ఈ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. ట్రంప్ టారిఫ్‌లు చట్టవిరుద్ధం అంటూ అమెరికా కోర్టు ఇచ్చిన తీర్పు కూడా మన మార్కెట్లను ప్రభావితం చేసింది. ఇక, గతవారం సూచీలు భారీగా నష్టపోవడంతో కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు చేసేందుకు మదుపర్లు మొగ్గు చూపారు. జీవనకాల కనిష్ఠానికి రూపాయి మరోవైపు, రూపాయి విలువ అంతకంతకూ పడిపోతోంది. సోమవారం నాటి ట్రేడింగ్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 11 పైసలు క్షీణించి 88.20 వద్ద ఆల్‌టైం కనిష్ఠ స్థాయిలో ముగిసింది.

## పీసీ డయాగ్నోస్టిక్స్ ఎన్ఎస్ఇ ఎమర్జ్ ఐపీవోకు ఆమోదం పొందింది

**ఐపీవో ద్వారా ₹28 కోట్ల నిధులు సమీకరించనుంది**




ముంబయిని కేంద్రంగా చేసుకుని పనిచేస్తున్న ఇన్ఫిక్స్ డయాగ్నోస్టిక్స్ లిమిటెడ్ కంపెనీ ఎన్ఎస్ఈ ఎమర్జ్ ఎక్స్చేంజ్ నుండి తన ఐపీవోకు ఇన్-ప్రిన్సిపల్ ఆమోదం పొందింది. జూలై 2025లో డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పి)ను దాఖలు చేసిన ఈ కంపెనీ, త్వరలోనే అప్డేటెడ్ సమాచారంతో రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పి)ను కూడా ఆర్ఓసి మరియు ఎన్ఎస్ఈ వద్ద దాఖలు చేయనుంది. కంపెనీ బుక్ బిల్డింగ్ మార్గంలో ₹10 ముఖ విలువ కలిగిన 33,08,800 ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది. మొత్తం ఐపీవో ద్వారా సుమారు ₹28 కోట్ల సమీకరించాలన్న లక్ష్యంతో ఉంది.ఇన్ఫిక్స్ డయాగ్నోస్టిక్స్ "ఇంఫిక్స్ డయాగ్నోస్టిక్స్" బ్రాండ్ పేరుతో పనిచేస్తు, సుమారు 60 సాధారణ మరియు 487 ప్రత్యేక పాథాలజీ పరీక్షలు, అలాగే 96 ప్రాథమిక మరియు 130 ఆధునిక రేడియాలజీ పరీక్షలను అందిస్తుంది. చిన్న స్థాయి బయోకెమిస్ట్రీ నుండి పెద్దతి సెట్ వరకు టెస్టులు అందుబాటులో ఉన్నాయి. కొంత భాగం టెస్టులు స్వయంగా నిర్వహించబడుతున్నప్పటికీ, కొన్ని అధునాతన పరీక్షలు బయటి ల్యాబ్‌ల ద్వారా చేయించబడుతున్నాయి. ముంబయి మెట్రోపాలిటన్ పరిధిలో హబ్ అండ్ స్పోక్ మోడల్ ప్రకారం సేవలు అందిస్తున్నారు. ఈ ఐపీవో ద్వారా సమీకరించే ₹28 కోట్లలో ₹21.11 కోట్లు కొత్తగా మహారాష్ట్రలో 5 డయాగ్నోస్టిక్ సెంటర్ల స్థాపన కోసం అవసరమైన మెడికల్ పరికరాల కొనుగోలుకు వెచ్చించనున్నారు. మిగతా మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు మరియు ఇతర ఖర్చులకు వినియోగించనున్నారు. ప్రస్తుతం థానేలో ఉన్న ఫ్లాగ్‌షిప్ సెంటర్‌తో పాటు, మరో మూడు హబ్ సెంటర్లు మరియు మూడు స్పోక్ సెంటర్లు కలిపి మొత్తం ఏడింటి నెట్‌వర్క్‌ కంపెనీ కలిగి ఉంది. 2025 ఆర్థిక సంవత్సరం చివరి వరకు కంపెనీ సుమారు 79,727 పాథాలజీ పరీక్షలు మరియు 96,521 రేడియాలజీ పరీక్షలు నిర్వహించింది. మొత్తం 1,03,602 మంది రోగులకు సేవలు అందించింది. ప్రతి పేషెంట్ ఒక్కరికి సగటు టెస్టులు 1.70 కాగా, సగటు ఆదాయం ₹2,904.89 మరియు ఒక్క పరీక్షకు ఆదాయం ₹1,707.55గా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే, కంపెనీ ఆదాయం 90 శాతం పెరిగి ₹30.09 కోట్లకు చేరగా, నికర లాభం ₹4.92 కోట్లకు పెరిగింది. ప్రమోటర్లు డాక్టర్ కేతన్ జైన్ మరియు డాక్టర్ సంతేత్ జైన్ గార్లు కంపెనీ స్థాపకులు కాగా, మరో ప్రమోటర్ రోహిత్ శ్రీవాస్తవ కంపెనీ ఆర్థిక బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ఇలియోస్ట్రూవరీలో కింగ్‌ఫిషర్ ఉత్పత్తి ప్రారంభం

**ఏపీలో యునైటెడ్ బ్రూవరీస్ కార్యకలాపాలు విస్తరణ**

విజయవాడ: హైనెకెన్ కంపెనీలో భాగమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యుబిఎల్), ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరిలో ఇటీవల లీజుకు తీసుకున్న ఇలియోస్ట్రూవరీలో తమ ప్రతిష్ఠాత్మక బ్రాండ్ కింగ్‌ఫిషర్ ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ సందర్భంగా యునైటెడ్ బ్రూవరీస్ డైరెక్టర్ వివేక్ గుప్తా మాట్లాడుతూఆంధ్రప్రదేశ్‌లో యుబిఎల్ తమ తయారీ కార్యకలాపాలను బలోపేతం చేస్తోంది అని నిర్ధారిస్తూ పొందే ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో కూడిన ఇలియోస్ట్రూవరీ ప్రతి నెలా 4.5 లక్షల బీర్ కేసుల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. దీనితోఈకాలంలోని బ్రూవరీ సామర్థ్యంతో కలిపి నెలకు 12 లక్షల కేసుల బీరు తయారీ సామర్థ్యాన్ని చేరుకుంటుందన్నారు. తద్వారా అధిక నాణ్యత గల బీర్ కోసం ఈ ప్రాంతంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగలదు అని చెప్పారు. "ఇలియోస్ట్రూవరీలో ఉత్పత్తిని ప్రారంభించటం అనేది ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన వృద్ధి పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. ఉత్పత్తిని స్థానికీకరించడం, మా సరఫరా చైన్ ను బలోపేతం చేయడం, స్థానిక పర్యావరణ వ్యవస్థకు దీర్ఘకాలిక విలువను సృష్టించడం ద్వారా, పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడానికి మేము మంచి స్థితిలో ఉన్నాము అని చెప్పారు. ప్రగతిశీల విధాన వాతావరణం, రాష్ట్రంలో మా ఉమ్మడి బ్రూవరీ నెట్‌వర్క్ మద్దతుతోకింగ్‌ఫిషర్ ప్రేమికులకు స్థిరంగా మంచి సేవలు అందించగలమనిహామీ మేముహామీ నిర్ధారిస్తున్నాము అన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి, స్థిరమైన వృద్ధిని పెంపొందించడానికి, పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు.ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి ద్వారా 500 కంటే ఎక్కువమంది జీవనోపాధికి ఇలియోస్ట్రూవరీ మద్దతు ఇస్తుందని, ఇందులో ప్యాకేజింగ్, లాజిస్టిక్స్ మరియు వ్యవసాయం వంటి అనుబంధ పరిశ్రమలలో అవకాశాలను సృష్టించడం కూడా ఉంటుంది అని తెలిపారు.



## నియోగ్రోత్ ద్వారా 9,000 మహిళా వ్యాపారులకు ₹1,680 కోట్లు

**మహిళలకి మద్దతుగా నియోగ్రోత్ ఆర్థికంగా నూతన దిశ చూపింది**

మహిళా వ్యాపారులకి భారీ స్థాయిలో ఆర్థిక సాయం అందిస్తూ, నియోగ్రోత్ గత మూడు సంవత్సరాల్లో రూ. 1,680 కోట్లను మంజూరు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో (2024%-%25) మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాలకు మొత్తం లోన్లలో 25 శాతం విలువను కేటాయించింది. ఈ సాయం ద్వారా స్వయం ఉపాధి పొందే మహిళల సంఖ్య పెరిగింది. నియోగ్రోత్ 11వ ఎడిషన్ "ఇంపాక్ట్ రిపోర్ట్"లో ఈ విజయాలను సవివరంగా వివరించింది, ఇది సమగ్ర అభివృద్ధికి అంకితమైన వ్యూహాలను ప్రతిబింబిస్తోంది.అభివృద్ధి చెందుతున్న టియర్%-%2 నగరాల్లో 27 శాతం లోన్లను ఇచ్చిన నియోగ్రోత్, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తోడ్పడుతోంది. ఈ నగరాల్లోని యువ వ్యాపారులకు అవసరమైన నిధులు అందించడంతో, వారు తమ వ్యాపారాలను విస్తరించడానికి, సాంకేతికతలో పెట్టుబడులు పెట్టడానికి మరియు ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి అనుకూలంగా మారింది. సుమారు 80 శాతం నియోగ్రోత్ కస్టమర్లు మొదటి తరం వ్యాపారులు కావడం విశేషం. వారంతా వారసత్వంగా ఏమి పొందకుండానే తమ వ్యాపారాలను నిర్మించుకున్నారు.సాంకేతికత ఆధారిత లోన్ అండర్‌రైటింగ్, సమగ్ర ధ్రువీకరణ విధానాలు, సామాజిక, పర్యావరణ అధ్యయనాలతో నియోగ్రోత్ అభివృద్ధి సాధిస్తోంది. వ్యాపారాల వృద్ధికి తోడ్పడటం మాత్రమే కాదు, సమాజంలో స్పష్టమైన మార్పును తీసుకురావడమే లక్ష్యంగా నియోగ్రోత్ పని చేస్తోంది. మహిళలు, యువ వ్యాపారులు, చిన్న పరిశ్రమలకు స్థిరమైన మద్దతు అందిస్తూ ఆర్థికంగా దేశ నిర్మాణానికి పునాది వేస్తోంది. ఒక్కో లోన్ వెనుక సమాజపు వృద్ధికి బలమైన ఆధారం ఉండేలా సంస్థ తన విధానాలను రూపొందించింది. యునైటెడ్ నేషన్స్ స్థిర అభివృద్ధి లక్ష్యాలతో ఆరు ముఖ్య లక్ష్యాలతో అనుసంధానంగా నియోగ్రోత్ తన విధానాలను రూపొందించుకుంది. లైంగిక సమానత్వం, గౌరవమైన ఉపాధి, పరిశ్రమ అభివృద్ధి వంటి రంగాల్లో సంస్థ ప్రముఖ స్థానం కలిగింది. 'నియోశక్తి' అనే కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమం ద్వారా, ట్రైమ్ ఫౌండేషన్ మరియు గూంజ్ సంస్థలతో కలిసి, దిగువ తరగతి మహిళలకు జీవనోపాధి అవకాశాలను కల్పిస్తోంది. ఇలా నియోగ్రోత్, ఆర్థిక రంగంలో సామాజిక ప్రయోజనాలను సమన్వయంతో నడిపిస్తూ కొత్త దారిని చూపిస్తోంది.



## స్టైలిష్ గెలాక్సీ ఎ17 5 జి ఐఐ ఫీచర్లతో విడుదల

**కెమెరా, ఎఐ, పనితీరు అందుబాటులో ప్రత్యేక ఫీచర్లు**

సామ్‌సంగ్ ఇండియాలో అతి తక్కువ ధరలో గెలాక్సీ ఎ17 5 జి విడుదల చేసింది. స్లిమ్ డిజైన్, తేలికపాటి బరువు, అద్భుతమైన పనితీరు వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఫ్లాగ్‌షిప్ స్థాయి ఫీచర్లు, సర్కిల్ టు సర్చ్, జెమిని లైవ్ వంటి ప్రముఖ ఏఐ ఫీచర్లు ఉన్నాయి. గెలాక్సీ ఎ16 5 జి విజయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కొత్త మోడల్ రూపొందించబడింది. గెలాక్సీ ఎ17 5 జి లో యుజయోగపడ్డ సహాయకరంగా ఉంది ప్రత్యేకంగా భారతీయ వినియోగదారుల కోసం ఆన్-డివైస్ వాయిస్ మెయిల్ ఫీచర్ విడుదలైంది. ఈ ఫీచర్లు వినియోగదారుల అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తాయి.50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరా ఓఐఎస్ సాంకేతికతతో వస్తుంది, దృఢమైన, స్టేబుల్ ఫోటోలు, వీడియోలు తీసుకోవచ్చు. 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ సూపర్ అమోలెడ్ స్క్రీన్ స్పష్టమైన ప్రదర్శన అందిస్తుంది. ఈ ఫోన్ మట్టి, నీటి చొరబడటం నివారించే ఐపీ54 రేటింగ్ కలిగి ఉంది. ఓఎస్ఓఎమ్ ఎక్సినోస్ 1330 ప్రాసెసర్ వేగంగా పనిచేస్తుంది.




5000ఎమ్ఏహెచ్ బ్యాటరీ మరియు 25వా ఫాస్ట్ ఛార్జింగ్ కలిగిన ఈ ఫోన్ విస్తృత నిల్వతో వస్తుంది. బ్లూ, గ్రే, బ్లాక్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది, పండుగ సీజన్ కోసం ఉత్తమ ఎంపిక.

## థమ్స్ అప్ మరియు బిర్యానీ, రెండూ కలిసి అందిస్తాయి మోస్ట్ తూఫానీ

**బిర్యానీ, థమ్స్ అప్ పట్ల భారతదేశ ప్రేమను వేడుక చేసుకోవడానికి-ప్రత్యేకమైన టీవీ, డిజిటల్, వినియోగదారుల నిమగ్నత కార్యకలాపాలతో షారుఖ్ ఖాన్, జగపతి బాబులను కలిపింది థమ్స్ అప్ కొత్త ప్రచార కార్యక్రమం**



బిర్యానీ-థమ్స్ అప్: ఆహారంగా మారిన ఆనందం థమ్స్ అప్ బ్రాండ్ తమ కొత్త ప్రచార కార్యక్రమంగా "బిర్యానీ ఏక్ నహీ, దో హైం" ని ప్రారంభించింది. బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్, తెలుగు స్టార్ జగపతి బాబు నటించిన ఈ ప్రచారం, బిర్యానీ అనుభవాన్ని మరింత తలకెత్తిస్తుంది. తూఫానీ రుచుల కోసం ఆహారం పట్ల నిజమైన ప్రేమను చాటుతుంది. బిర్యానీ తినడమంటే వేగంగా కాకుండా, ప్రతి ముద్దను ఆస్వాదిస్తూ జీవించే కళ అని తెలిపింది. సూపర్ స్టార్లు కలిసి రెండో ప్లేటు ముందు తీరు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ టీవీసీ, షారుఖ్ ఖాన్ మరియు జగపతి బాబు మధ్య తిన్నగా ప్రారంభమై, బిర్యానీతో కలిసి థమ్స్ అప్ వచ్చినప్పుడు ఆది మామూలు సందర్భాన్ని తూఫానీ అనుభవంగా మార్చడం చూపిస్తుంది. ఈ ప్రచారం ద్వారా బిర్యానీని ఒక వేడుకగా మార్చిన థమ్స్ అప్, ఫోర్‌ను పట్టిన పెట్టి, రెండు ప్లేటులతో భోజనం చేసే ఆనందాన్ని గుర్తుచేస్తుంది. ప్రముఖుల భావనలు %-% రుచి, సాంప్రదాయం, అనుభవం షారుఖ్ మాట్లాడుతూ బిర్యానీ తినడమంటే తొందరపడకూడదని, ప్రతి రుచిని థమ్స్ అప్‌తో ఆస్వాదించాలని అన్నారు. జగపతి బాబు బిర్యానీని కేవలం వంటకం కాదు, సంప్రదాయమని పేర్కొన్నారు.

## రాజస్థాన్‌లో 21 ఆటోమేటెడ్ డ్రైవింగ్ ట్రాక్‌లు ఏర్పాటు

**మారుతి సుజుకి, ప్రభుత్వ ఒప్పందంతో రోడ్ భద్రతకు బలం**



మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్, రాజస్థాన్ రాష్ట్ర రవాణా శాఖతో కలిసి 21 ఆటోమేటెడ్ డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షా ట్రాక్‌లను ఏర్పాటు చేయడానికి ఒప్పందాన్ని (ఎంఓఏ) కుదుర్చుకుంది. ఈ ట్రాక్‌లు 20 ప్రధాన నగరాల్లో – అల్వార్, జైపూర్, జోధ్‌పూర్, కోటా, ఉదయ్‌పూర్ తదితర నగరాల్లో ఏర్పాటు చేయబడతాయి. ఈ ప్రాజెక్టు మారుతి సుజుకి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమం కింద నిధులు సమకూర్చి అమలు చేయబడుతుంది. టూ-వీలర్లు మరియు లైట్ మోటార్ వెహికల్స్ (ఎల్ఎంవిలు) కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ ట్రాక్‌లు హై-డెఫినిషన్ కెమెరాలు, ఆర్ఎఫ్ఐడి సెన్సర్లు, ఇంటిగ్రేటెడ్ ఐటి సిస్టమ్ మరియు ఎనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతతో అమర్చబడతాయి. పరీక్షా ప్రక్రియను పూర్తిగా కంప్యూటరైజ్ చేసి, సిసిటివి నిఘాతో అనుసంధానం, నిష్పక్షపాత ప్రమాణాలతో న్యాయంగా లైసెన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ విధానం ద్వారా మానవ తప్పిదాలు తగ్గి, నైపుణ్యం గల డ్రైవర్లు మాత్రమే లైసెన్స్ అభించేలా వ్యవస్థ ఉండనుంది. ఈ కార్యక్రమం రాజస్థాన్ ప్రభుత్వం రూపొందించిన 10 సంవత్సరాల రోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా అమలవుతుంది. మానవీయ జోక్యాన్ని తగ్గించి పారదర్శకతను పెంచే మార్గంలో ఈ ఆటోమేటెడ్ టెస్టింగ్ మోడల్ రోడ్ భద్రతకు దీర్ఘకాలిక ప్రయోజనాలు తీసుకురానుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## స్టార్ లోకల్‌మార్ట్-డన్‌మినిట్ విలీనం: ప్రాంతీయ రిటైల్‌లో అగ్రస్థానం

**170 స్టోర్లతో దేశంలోని అతిపెద్ద రిటైలర్‌గా ఎదిగింది**



స్టార్ లోకల్‌మార్ట్, సంజయ్ ఘోడావత్ గ్రూప్‌కు చెందిన రిటైల్ విభాగం, బెంగళూరుకు చెందిన డన్‌మినిట్ రిటైల్ చైన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంది. ఈ వ్యూహాత్మక కొనుగోలు ద్వారా సంస్థ తన నెట్‌వర్క్‌ను 170 స్టోర్ల వరకు విస్తరించి, భారతదేశంలో అతిపెద్ద ప్రాంతీయ రిటైలర్‌గా ఎదిగింది. గ్రామీణ భారతకు ఆధునిక రిటైల్ అనుభవాన్ని అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్న స్టార్ లోకల్‌మార్ట్ ఇప్పటికే మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గోవా రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తోంది. 2030 నాటికి 3,000 స్టోర్ల లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ, ఈ విలీనంతో ₹5,000 కోట్ల రెవెన్యూకు చేరుకోవాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు వెల్లడించింది. డన్‌మినిట్ సంస్థ గేటెడ్ కమ్యూనిటీల్లో నిత్యావసర సరుకులను తక్షణం డెలివరీ చేసే ప్రత్యేకతతో గుర్తింపు పొందింది. మొబైల్ యాప్, హైపర్‌లోకల్ మోడల్, అలాగే నివాస సముదాయాల మధ్య నేరుగా వ్యవహరించే విధానం, స్టార్ లోకల్‌మార్ట్ దృక్పథానికి సరిపోతుందని అధికారులు పేర్కొన్నారు. డన్‌మినిట్ వ్యవస్థాపకులు అపూర్వ మిత్రా, నిఖిల్ గుప్తా, అంతిత ఆస్థ కలిసి ప్రారంభించిన ఈ సంస్థ ప్రస్తుతం 40 స్టోర్లతో పని చేస్తోంది, ఇంకా కొన్ని కొత్త స్టోర్లు ప్రారంభం కావాల్సి ఉంది.స్టార్ లోకల్‌మార్ట్ ఇప్పటికే పశ్చిమ మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక ప్రాంతాల్లో 130కి పైగా స్టోర్లను నిర్వహిస్తూ, దేశీయ (50%), ప్రాంతీయ (30%) మరియు స్థానిక బ్రాండ్లతో (20%) వినియోగదారులకు 3,000కిపైగా ఉత్పత్తులను అందిస్తుంది. ఉద్యోగావకాశాలు, శిక్షణ, జీవన ప్రమాణాల మెరుగుదల వంటి అంశాల్లో కూడా స్థానిక సమాజానికి మేలు చేయగల సేవలందించడమే లక్ష్యంగా సంస్థ ముందుకెళ్తోంది. డన్‌మినిట్‌ను పూర్తిగా విలీనం చేయడం ద్వారా, గ్రామీణ మరియు నగర ప్రాంతాల్లో వినియోగదారులకు సమర్థవంతమైన, ఆధునిక మరియు దగ్గరలో లభించే రిటైల్ సేవలను అందించడంలో స్టార్ లోకల్‌మార్ట్ మరింత ముందుకు సాగనుంది.

## బేయర్ సుప్రాడిన్ మామ్స్, న్యాచురల్స్ విడుదల

**గర్భిణీ మాతృస్వాస్థ్యానికి పోషక లోపాల నివారణ లక్ష్యం**

నేషనల్ న్యూట్రిషన్ వీక్ సందర్భంగా, బేయర్ కన్స్యూమర్ హెల్త్ డివిజన్ (సైంటిఫిక్ న్యూట్రిషన్ విభాగంలోకి కీలకంగా ప్రవేశించింది. దేశవ్యాప్తంగా ఉన్న మహిళల్లో విస్తృతమైన పోషక లోపాలను దృష్టిలో ఉంచుకొని, బేయర్ తన విశ్వసనీయ మల్టీవిటమిన్ బ్రాండ్ సుప్రాడిన్ కింద సుప్రాడిన్ మామ్స్ మరియు సుప్రాడిన్ న్యాచురల్స్ కల్లియం అనే రెండు కొత్త సప్లిమెంట్లను విడుదల చేసింది. భారతదేశంలో సుమారు 60% మహిళలు రక్తహీనతతో బాధపడుతుండగా, 70%కిపైగా కల్షియం లోపంతో బాధపడుతున్నారు. గర్భధారణ సమయంలో ఐరన్, కల్షియం వంటి పోషకాలు రెండింతలవుతాయి. ఈ సమయంలో సరైన పోషణ లేకపోతే తల్లి, శిశువు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.సుప్రాడిన్ మామ్స్ సప్లిమెంట్‌లో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి6, బి12, కాపర్, జింక్ వంటి పోషకాలు ఉండగా, ఇవి ప్రీనటల్ ఐఎఫ్ఏ టాబ్లెట్లకు మెరుగైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. ఇక సుప్రాడిన్ న్యాచురల్స్ కల్లియం సప్లిమెంట్‌లో కల్షియం, విటమిన్ డి2, మాగ్నీషియం సహజఖనిజాలు ఉంది, శిశువు ఎముకల అభివృద్ధి, తల్లి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి. ఈ ఉత్పత్తులు మిషన్ పోషణ్ 2.0 వంటి జాతీయ కార్యక్రమాలకు అనుగుణంగా రూపొందిద్దుకొని, పోషకాహార లోపాలను శాస్త్రీయంగా అధిగమించేందుకు సహాయపడతాయి.



## మహీంద్రా ఆగస్టులో 75,901 వాహనాలు విక్రయించి స్థిర వృద్ధి

**ఎస్‌యూవీలలో -9%, మొత్తం విక్రయాల్లో స్థిరత నెలకొంది**

మహీంద్రా %c% మహీంద్రా లిమిటెడ్ (ఎం అండ్ ఎం లిమిటెడ్.) ఆగస్టు 2025లో మొత్తం 75,901 వాహనాలు విక్రయించింది. ఇందులో %ఆటో%లు 39,399 యూనిట్లు విక్రయమై, గత సంవత్సరం అదే నెలతో పోల్చితే 9% తగ్గుదల నమోదు అయింది. వాణిజ్య వాహనాల్లో దేశీయంగా 22,427 యూనిట్లు విక్రయించారు. కాగా, మొత్తం ఎక్స్‌పోర్ట్స్ 3,548 యూనిట్లుగా ఉండగా, గత ఏడాదితో పోలిస్తే 16% వృద్ధి నమోదైంది.మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ సిఇఒ నలినికాంత్ గొల్లగుంట వ్యాఖ్యానిస్తూ, "జీఎస్టీ రేట్ల మార్పుల వల్ల సానుకూలతతో ఎస్‌యూవీలకు డిమాండ్ బలంగా ఉంది. అయినా, స్టాకు తగ్గించేందుకు హోల్‌సేల్ బిల్లింగ్‌ను తక్కువగా ఉంచాం," అని తెలిపారు. వాణిజ్య వాహన రిజిస్ట్రేషన్లు ప్యాసింజర్ విభాగంలో 7.4% సంవత్సరం, కమర్షియల్ వాహనాల్లో 16% సంవత్సరం వృద్ధి సాధించాయి.కమర్షియల్ వాహనాల విభాగంలో, 2 టన్నుల లోపు ఎల్‌సివిలు 2,925 యూనిట్లు, 2%-%3.5 టన్నుల మధ్య ఎల్‌సివిలు 19,502 యూనిట్లు, 3 వీలర్లు (ఎలక్ట్రిక్ సహా) 10,527 యూనిట్లుగా అమ్మాయి. మొత్తం ఇవి, మూడు చక్రాల వాహనాల విక్రయాల్లో 13% వృద్ధి కాగా, ఏడాది మొత్తంగా 33% సంవత్సరం వృద్ధి నమోదు అయింది. ఎస్‌యూవీ విభాగంలో స్వల్ప తగ్గుదల ఉన్నప్పటికీ, వాణిజ్య వాహనాలు, ఎక్స్‌పోర్ట్, మరియు 3 వీలర్ల విభాగాల్లో వృద్ధితో మహీంద్రా మొత్తం విక్రయాల్లో స్థిరంగా కొనసాగింది.



## ఓఖామండల్ విద్యాబలానికి టాటా కెమికల్స్, సిఎస్‌పిసి భాగస్వామ్యం

**స్థానిక యువతకి శిక్షణ, విద్యకు నిలకడ కల్పన**



ఓఖామండల్‌లో విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, టాటా కెమికల్స్ లిమిటెడ్ మరియు కోస్టల్ సాలినిటీ ప్రివెన్షన్ సెల్ (సిఎస్‌పిసి) కలిసి ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ప్రభుత్వ పాఠశాలలు బదిలీల నేపథ్యంలో ఏర్పడిన లోటును పూరించేందుకు, స్థానికంగా ఉత్తీర్ణులైన యువతను గుర్తించి, ఆధునిక బోధన పద్ధతులు, తరగతి నిర్వహణ తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ పూర్తిచేసిన 40 మంది యువ ఉపాధ్యాయులు ఇప్పుడు స్థానిక పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.మిథాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో, ఈ 40 మందిని ఘనంగా సత్కరించారు.

ఈ వేడుకకు శ్రీ పటుభా మానెక్, జిల్లా విద్యా కమిటీ చైర్మన్ శ్రీ లునాభా సుమనియా, ఇతర ప్రజాప్రతినిధులు, టాటా కెమికల్స్ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని టీసీఎస్ఆర్డి, సిఎస్‌పిసి, జిల్లా ప్రాథమిక విద్యాధికారి కార్యాలయం (డిపిఇఒ) మరియు జిల్లా విద్యాధికారి కార్యాలయం (డిఇఒ) సహకారంతో తీర్చిదిద్దారు.

## మహీంద్రా ఆగస్టులో 28% వృద్ధితో ట్రాక్టర్లు విక్రయం



మహీంద్రా అండ్ మహీంద్రా ఫార్మ్ ఎక్విప్‌మెంట్ బిజినెస్, ఆగస్టు 2025లో 26,201 ట్రాక్టర్లను దేశీయంగా విక్రయించింది, గత ఏడాది ఇదే నెలలో 20,518 యూనిట్లతో పోల్చితే 28% వృద్ధి నమోదు చేసింది. మొత్తం విక్రయాలు 28,117 యూనిట్లకు చేరాయి, కాగా ఎగుమతులు 1,916 యూనిట్లు, అంటే 37% వృద్ధి నమోదు చేశాయి. మాన్సూన్ సాధారణ స్థాయికి మించి ఉండటం, జలాశయాలు నిండిపోవడం, ఖరీఫ్ పంటలతో పాటు రాబోయే రబీ సీజన్‌కు అనుకూలంగా మారాయి. సకాలంలో వర్షాలు రావడం రైతుల్లో నమ్మకాన్ని పెంచుతుండగా, ప్రభుత్వ మద్దతు పథకాలు కూడా ట్రాక్టర్ డిమాండ్‌కు ఊతమిస్తున్నాయని మహీంద్రా ఫార్మ్ బిజినెస్ అధ్యక్షుడు వీజే నక్రా వెల్లడించారు. ఆగస్టు వరకు మొత్తం 1.90 లక్షల ట్రాక్టర్ విక్రయం నమోదవగా, ఇందులో 1.82 లక్షలు దేశీయ మార్కెట్, 8,524 యూనిట్లు ఎగుమతులు కాగా, మొత్తం 12% వృద్ధిని సాధించింది. గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మహీంద్రా, ప్రపంచంలో అత్యధిక ట్రాక్టర్లు తయారు చేసే సంస్థగా తన స్థానాన్ని బలంగా నిలుపుకుంది.



"మనం కూర్చున్నప్పుడు భయాలను సృష్టిస్తాము. మనం వాటిని చర్య ద్వారా అధిగమిస్తాము.' డాక్టర్ హెన్రీ లింక్



"ప్రతిదానికీ అందం ఉంటుంది, కానీ అందరూ దానిని చూడరు. కన్ఫ్యూషియస్



'ఆనందం మనపై ఆధారపడి ఉంటుంది. అరిస్టాటిల్

# మన స్నేహం ఇలానే సాగాలి

● మోడీ కోసం పుతిన్ అరగంట వెయిటింగ్ ● ఒకే కారులో ప్రయాణించిన ప్రధాని మోడీ, పుతిన్..
● ఇది కదా భారత్-రష్యా స్నేహం అంటూ నెటిజన్ల కామెంట్స్.. ● పలు అంశాలపై పుతిన్‌తో ప్రత్యేక చర్చలు
● ఆఫ్ఘాన్‌ను అన్ని రకాలుగా ఆదుకుంటాం: ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : అఫ్గానిస్థాన్లో భారీ భూకంపం సంభవించంతో వందలమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్తులో కుటుంబసభ్యులను, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భూకంపం ధాటికి నష్టపోయిన అఫ్గాన్కు అన్ని రకాల మనవతా సాయం అందించి.. ఆ దేశాన్ని ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. రిక్టర్ స్కేల్పై 6.0 తీవ్రతతో అఫ్గానిస్థాన్లో భారీ భూకంపం సంభవించింది. ఈ ఘోర విపత్తు కారణంగా 800 మందికి పైగా మరణించినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 2500 మంది వరకు గాయపడినట్లు తెలిపింది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్పారీ పేర్కొన్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉందని.. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ఈ సమయంలో అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**స్పెషల్ అట్రాక్షన్గా ప్రధాని నరేంద్రమోదీ :** చైనాలోని టియాంజిన్లో జరుగుతున్న 25వ షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్సీఓ) శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీ స్పెషల్ అట్రాక్షన్గా నిలిచారు. దాదాపు 7 ఏళ్ల తర్వాత మోడీ, చైనాలో పర్యటిస్తున్నారు. ట్రంప్ భారత్పై విధించిన 50 శాతం సుంకాల తర్వాత, ఈ సమావేశం జరుగుతుండటంతో ప్రపంచ దృష్టి అంతా ఈ సమావేశాలపైనే ఉంది. ఇదిలా ఉంటే, ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకే కారులో ప్రయాణించడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా వైరల్గా మారింది. ఈ సన్నివేశం భారత్, రష్యాల మధ్య స్నేహానికి నిదర్శనంగా మారింది. దీని తర్వాత, ప్రధాని మోడీ ఎక్స్లో ఈ ప్రయాణం గురించి రాశారు. "%బాజూ% శిఖరాగ్ర సమావేశ వేదిక వద్ద జరిగిన కార్యక్రమాల తర్వాత, అధ్యక్షుడు పుతిన్ మరియు నేను కలిసి మా ద్వైపాక్షిక సమావేశ వేదికకు ప్రయాణించాము. ఆయనతో సంభాషణలు ఎల్లప్పుడూ అంతర్దృష్టితో కూడుకున్నవి" అని ట్వీట్ చేశారు. ఎస్సిఓ శిఖరాగ్ర సమావేశ వేదిక నుండి రిట్జ్-కార్టన్ హోటల్కు ప్రధాని మోదీతో పాటు ప్రయాణించాలని అధ్యక్షుడు పుతిన్ ప్రత్యేకంగా కోరుకున్నారని తెలిసింది. ఇందు కోసం పుతిన్ స్వయంగా ప్రధాని మోడీ కోసం దాదాపుగా 10 నిమిషాలు వేచి చూశారు, చైనా నుంచి పుతిన్కి గిఫ్ట్గా వచ్చిన ఆరస్ సెడాన్ కారులో కలిసి ప్రయాణించారు. పుతిన్, మోడీ మధ్య స్నేహంపై అంతర్జాతీయ మీడియా విస్తృత కవరేజ్ ఇచ్చింది. వీరిద్దరి మధ్య చర్చలు, పలకరింపులకు సంబంధించిన ఫోటోలు వైరల్గా మారాయి. ఇది కాదా భారత్-రష్యాల మధ్య స్నేహం అంటే అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు నేతలు కారు ప్రయాణంలోనే కాకుండా, ద్వైపాక్షిక సమావేశంలో 45 నిమిషాల పాటు ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి.

**పుతిన్తో ప్రధాని సమావేశం :** చైనాలోని టియాంజిన్లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ వ్లాదిమిర్ పుతిన్తో సమావేశమయ్యారు. ఆర్థిక, ఆర్థిక మరియు ఇంధన రంగాలతో సహా ద్వైపాక్షిక సహకారం గురించి నాయకులు చర్చించారు మరియు ఈ రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలలో స్థిరమైన వృద్ధి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉక్రెయిన్కు సంబంధించిన తాజా పరిణామాలతో సహా ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలపై కూడా ఇద్దరు నాయకులు చర్చించారు. ఉక్రెయిన్లో సంఘర్షణను పరిష్కరించడానికి ఇటీవల తీసుకున్న చొరవలకు ప్రధానమంత్రి తన మద్దతును పునరుద్ఘాటించారు మరియు సంఘర్షణను త్వరగా ముగించాల్సిన అవసరాన్ని మరియు శాశ్వత శాంతి పరిష్కారాన్ని కనుగొనాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. రెండు దేశాల మధ్య ప్రత్యేక మరియు విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇద్దరు నాయకులు తమ మద్దతును పునరుద్ఘాటించారు. ఈ సంవత్సరం చివర్లో జరిగే 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశానికి భారతదేశంలో ఆయనను స్వీకరించడానికి తాను ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి అధ్యక్షుడు పుతిన్కు తెలియజేశారు.

# అధ్యక్ష వాహనాలలో ప్రయాణం

● అరుదైన గౌరవాన్ని పొందిన భారత ప్రధాని మోడి ● ఎస్ సిఓ సమ్మిట్ లో హొంగ్చీ ఎల్5, ఔరస్ సెనాట్ కార్ల హల్చల్
● రెండు దేశాల గౌరవ ప్రతిష్టలకు ప్రతీకగా నిలచిన రెండు కార్లు ● చైనా, రష్యాలు భారత్‌కు ఇచ్చిన గౌరవానికి ప్రతిబింబం



షాంఘైః చైనా, రష్యా లాంటి శక్తివంతమైన దేశాలు తమ అధినేతలకు ప్రత్యేకంగా నిర్మించే లగ్జరీ లిమోజిన్లు కేవలం రవాణా వాహనాలు మాత్రమే కావు. అవి ఆ దేశం యొక్క సార్వభౌమాధికారం, గౌరవం, సాంకేతిక సామర్థ్యాన్ని ప్రతిబింబించే ప్రతీకలు. వీటిలో కూర్చునే వ్యక్తి కేవలం దేశాధినేత మాత్రమే కాదు, ఆ దేశ ప్రతిష్టను మోసుకెళ్తున్న ప్రతినిధి. అందుకే ప్రతి దేశం తమ జాతీయ ప్రతిష్టను ప్రదర్శించేందుకు ఈ వాహనాలను ప్రత్యేకంగా డిజైన్ చేసి తయారు చేస్తుంది.

చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రయాణించిన రెండు ప్రత్యేక కార్లు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించాయి. ఒకవైపు చైనాకు గర్వకారణమైన హొంగ్చీ ఎల్ 5 లిమోజిన్లో మోడీ ప్రయాణించడం, మరోవైపు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో కలిసి ఔరస్ సెనాత్లో కూర్చోవడం కేవలం ప్రోటోకాల్ మాత్రమే కాదు. ఇవి అంతర్జాతీయ హుందాతనాన్ని ప్రతిబింబించే ప్రత్యేక సంకేతాలు. హొంగ్చీ 5 చైనా "మేడ్ ఇన్ చైనా " గర్వాన్ని ప్రదర్శిస్తే, ఔరస్ సెనాట్ రష్యా భద్రతా సామర్థ్యాన్ని, సాంకేతిక నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ రెండు కార్లు ఒకే వేదికపై భారత ప్రధాని ప్రయాణానికి వాహనాలవ్వడం ద్వారా, భారత్ రష్యాల మధ్య ఏర్పడుతున్న స్నేహపూర్వక వాతావరణానికి నడుస్తున్న ప్రతినిధుల్లా నిలిచాయి.

**హొంగ్చీ ఎల్ 5 – చైనా గర్వం 'రెడ్ ఫ్లాగ్' :** 1958లో ఫస్ట్ ఆటోమొబైల్ వర్క్స్ ద్వారా ప్రారంభమైన హొంగ్చీ అంటే మాండరిన్లో "రెడ్ ఫ్లాగ్". అప్పటి నుంచీ ఇది చైనీస్ కమ్యూనిస్టు నాయకుల ప్రతిష్టాత్మక వాహనంగా గుర్తింపు పొందింది. మావో జెడాంగ్ కాలంలో ఇవి పూర్తిగా చేతితో తయారు చేయబడ్డాయి.

**ఆకర్షణీయమైన శరీరాకృతి :** హొంగ్చీ ఎల్5 పొడవు 5.5 మీటర్లకుపైగా, బరువు 3 టన్నులు. ఇది కేవలం కారు కాదు, రహదారులపై రథంలా దూసుకుపోతుంది. శక్తివంతమైన ఇంజిన్: 6.0 లీటర్ల వి12 ఇంజిన్, 400ం హార్స్పవర్, 0–100 గంటకు కిలోమీటర్లు వేగం: కేవలం 8.5 సెకన్లుగరిష్ఠ వేగం: 210 గంటకు కిలోమీటర్లు. ఈ బరువైన వాహనానికి ఇది నిజంగా అద్భుత వేగం. అంతర్గత విలాసాలు: లోపలికి అడుగు పెట్టగానే ఇది సాధారణ కారు కాదని తెలుస్తుంది., వెచ్చని లెదర్ సీట్లు, వుడ్ ట్రిమ్స్, జేడ్ ఇన్లేస్ (చైనీస్ సంప్రదాయానికి గుర్తు), రియర్ సీట్లకు మసాజ్, హీటింగ్, వెంటిలేషన్ సౌకర్యాలు, ఎంటర్టైన్మెంట్ స్క్రీన్స్, భద్రతకు కంచుకోట హొంగ్చీ ఎల్ 5ను నిజమైన కదిలే దుర్గంలా తయారు చేశారు. బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్, ఆర్మర్ ప్లేటింగ్, రన్-ఫ్లాట్ టైర్లు, 360ళీ కెమెరా వ్యవస్థ, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, పార్కింగ్ సెన్సార్లు ఇది కేవలం వాహనం కాదు, ఒక గట్టి రక్షణ వలయం.

**ధర ప్రత్యేకత:** ధర 5 మిలియన్ యువాన్ (?7 కోట్లు). ఇది చైనాలో అత్యంత ఖరీదైన ప్రొడక్షన్ కారు. సాధారణ ప్రజలు కొనలేరు. కేవలం దేశాధినేతలు, అత్యున్నత ప్రతినిధులకే ఇది కేటాయించబడుతుంది.

**ఔరస్ సెనాట్ – రష్యా 'క్రెమ్లిన్ఆన్ వీల్స్' :** రష్యా అధ్యక్షుడు పుతిన్ తన నాలుగో ప్రమాణ స్వీకారం (2018)లో తొలిసారి ఉపయోగించిన ఈ కారు రష్యా స్వీయగౌరవానికి ప్రతీక. కోర్టేజ్ ప్రోగ్రామ్ లో భాగంగా నిర్మించిన ఈ లిమోజిన్ను చాలామంది " రష్యన్ రోల్స్ రాయస్ "గా పిలుస్తారు. ఇంజిన్ శక్తి: 4.4 లీటర్ల ట్విన్ టర్బో వి8, 600 హార్స్పవర్, 0–100 గంటకు కిలోమీటర్లు వేగం: కేవలం 6 సెకన్లు గరిష్ఠ వేగం: 250 గంటకు కిలోమీటర్లు , భవిష్యత్తులో వి12 హైబ్రిడ్ వెర్షన్ కూడా సిద్ధమవుతోంది. భద్రతా ఫీచర్లు: విఆర్ 10 బాలిస్టిక్ స్టాండర్డ్ ఆర్మరింగ్ %-% ఆర్మర్ పియర్సింగ్ బుల్లెట్లను తట్టుకోగలదు, 6 సెం.మీ మందమైన గ్లాస్, గ్రెనేడ్ దాడులను, రసాయన దాడులను ఎదుర్కొనే సామర్థ్యం, ఫైర్ సప్రెషన్ సిస్టమ్, ఎమర్జెన్సీ ఎగ్జిట్స్, ఆక్సిజన్ సరఫరా వ్యవస్థ, కమాండ్ కమ్యూనికేషన్ సూట్ ఇది కేవలం ఒక లిమోజిన్ కాదు, ఒక పరుగెత్తే భద్రతా దుర్గం. ఈ రెండు కార్లలో మోడీ ప్రయాణం చేయడం అంటే చైనా, రష్యాలు భారత్ పట్ల చూపిన గౌరవ సూచకం. అంతర్జాతీయ వేదికపై ఒక దేశం తన అత్యున్నత అతిథిని ఎలా సత్కరిస్తుందో, ఎలా గౌరవిస్తుందో చెప్పే దౌత్య సందేశాలు ఇవి.

# భారత్ ఘన దౌత్య విజయం

● ఉగ్రవాదంపై మొదటిసారి కఠిన తీర్మానం ● పహల్గాం దాడిని ప్రత్యేకంగా ఖండించిన ఎస్ సిఓ





షాంఘైః చైనాలోని టియాంజిన్ వేదికగా జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్ సిఓ ) సమ్మిట్ భారత్కి చారిత్రక మైలురాయిగా నిలిచింది. ఎస్ సిఓ సభ్య దేశాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించిన టియాంజిన్ డిక్లరేషన్ ఈ సదస్సు ప్రధాన ఆకర్షణ. ఎందుకంటే ఇది మొదటిసారిగా ఉగ్రవాదాన్ని "అన్ని రూపాల్లో, అన్ని మార్గాల్లో" ఖండించింది. గతంలో ఎస్ సిఓ సంయుక్త ప్రకటనల్లో ఉగ్రవాదంపై ఇంత కఠినమైన భాష ఎప్పుడూ ఉపయోగించలేదు. అందుకే భారత్ తరచూ మద్దతివ్వకుండా ఉండేది. ఈసారి మాత్రం భారత అభ్యంతరాలు, ఆందోళనలు ప్రతిబింబించేలా తీర్మానం రావడం ఒక దౌత్య మలుపుగా మారింది. ముఖ్యంగా ఈ తీర్మానం ద్వారా భారత్ ఉగ్రవాదంపై తన వాదనను అంతర్జాతీయ వేదికపై బలంగా ప్రకటించింది. ఎస్ సిఓ లో భారత స్థాయి పెరిగిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈ డిక్లరేషన్తో ఎస్ సిఓ చరిత్రలోనే ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఉగ్రవాదం, వేర్పాటువాదం, మాదకద్రవ్య రవాణా, అంతర్జాతీయ నేరాలపై సంయుక్త పోరాటానికి సభ్య దేశాలు ఒకే మాట మీద నిలబడటం విశేషం. ఇంతవరకు "ఉగ్రవాదం" అనే పదాన్ని సాధారణంగా మాత్రమే ప్రస్తావించే %బాజూ%, ఈసారి కేవలం ప్రస్తావనకే పరిమితం కాలేదు. నేరుగా దాడుల ఉదాహరణలు ఇస్తూ, వాటి వెనుక ఉన్న ప్రేరేపకులు, నిర్వాహకులు, ప్రాయోజకులు ఎవరికీ మినహాయింపు ఉండదని ఖండించడం చాలా ముఖ్యమైన పరిణామం. ముఖ్యంగా ఈ తీర్మానం భారత ప్రధాని మోదీ పాల్గొన్న సమ్మిట్ వేదికపైనే రావడం, న్యూఢిల్లీ దౌత్యానికి ఒక చారిత్రక విజయంగా నిలిచింది.

**భారత్ ఆందోళనలు ప్రతిఫలించిన తీర్మానం :** డిక్లరేషన్లో "టెర్రరిజం పై ద్వంద్వ ప్రమాణాలు అంగీకారయోగ్యం కావు" అని స్పష్టంగా పేర్కొన్నారు. అంతర్జాతీయ సమాజం ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు మరింత కృషి చేయాలని, ముఖ్యంగా సరిహద్దు దాటి జరిగే ఉగ్రవాద కదలికలపై దృష్టి పెట్టాలని సభ్య దేశాలు కోరాయి. ముఖ్యంగా, 2025 ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్లోని పహల్గాం దాడిని నేరుగా ప్రస్తావించి ఖండించడం విశేషం. ఈ ఘటనతో పాటు పాకిస్థాన్లోని ఖుజ్దార్ (మే 21, 2025), జాఫర్ ఎక్స్ప్రెస్ (మార్చి 11, 2025) దాడులనూ ఖండిస్తూ బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపింది. ఉగ్రదాడుల నేరస్తులు, ఆర్గనైజర్లు, స్పాన్సర్లు ఎవరైనా సరే న్యాయానికి లొంగిపోవాలని తీర్మానం స్పష్టం చేసింది.

**కొత్త ఉగ్రవాద నిరోధక సంస్థలు :** ఈ సమ్మిట్లో ఎస్ సిఓ దేశాలు రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి:యూనివర్సల్ సెంటర్ ఫర్ కౌంటరింగ్ ఛాలెంజెస్ అండ్ థ్రెట్స్,ఎస్ సిఓ యాంటీ-డ్రగ్ సెంటర్,అదేవిధంగా, 2025–27 ఉగ్రవాద వ్యతిరేక సహకార ప్రణాళికను అమలు చేయాలని, భద్రతా రంగంలో ఒక ప్రత్యేక సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భారత్కి వ్యూహాత్మక విజయం ఇప్పటి వరకు ఎస్ సిఓ ప్రకటనల్లో ఉగ్రవాదంపై నిర్వేద భాష ఉండటంతో భారత్ అనేకసార్లు మద్దతివ్వలేదు. కానీ ఈసారి:భారత్ ఆందోళనలు ప్రతిబింబించాయి,పహల్గాం దాడిని ప్రత్యేకంగా ప్రస్తావించారు,ద్వంద్వ ప్రమాణాలను ఖండించారు ఇది న్యూఢిల్లీకి ఒక వ్యూహాత్మక దౌత్య విజయంగా నిలిచింది.

**ఇతర ముఖ్యాంశాలు :** 2024లో చైనాలో జరిగిన పరస్పర చర్య – ఉగ్రవాద వ్యతిరేక చర్య కార్యక్రమాల ఫలితాలను ఎస్సిఓ ప్రశంసించింది. సరిహద్దు భద్రత, నిర్వహణపై దుషాంబే ప్రక్రియ కింద 2026లో న్యూయార్క్లో హై-లెవల్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. న్యూఢిల్లీలో ఏప్రిల్ 3-5, 2025 మధ్య జరిగిన ఎస్ సిఓ ఫోరమ్ , మే 21-22న జరిగిన థింక్, థాంక్ ఫోరమ్ విజయాలను ప్రత్యేకంగా గుర్తించారు. భారత సాంస్కృతిక, మానవతా సహకారంలో కీలక పాత్ర పోషించిందని ప్రస్తావించారు. టియాంజిన్ ఎస్ సిఓ సమ్మిట్ భారతదేశానికి కేవలం ఒక సాధారణ దౌత్య కార్యక్రమం కాదు. అధ్యక్ష వాహనాల్లో మోడీ ప్రయాణం ద్వారా లభించిన అరుదైన గౌరవం, వెంటనే వెలువడిన టియాంజిన్ డిక్లరేషన్ రూపంలో లభించిన వ్యూహాత్మక విజయంతో ఈ పర్యటన చరిత్రాత్మకంగా నిలిచిపోయింది. ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనైనా అంగీకరించబోమని స్పష్టమైన సందేశం ఇవ్వడం, పహల్గాం దాడి ప్రస్తావన ద్వారా భారత ఆందోళనలకు అంతర్జాతీయ మద్దతు దక్కడం %-% ఇవన్నీ న్యూఢిల్లీ దౌత్య విజయ గాథగా గుర్తించబడతాయి. భారత్ కోసం ఇది కేవలం ఒక రోజు సంఘటన కాదు, భవిష్యత్తులో ఉగ్రవాద వ్యతిరేక అంతర్జాతీయ కూటమిలో మరింత ప్రభావవంతమైన పాత్ర పోషించే మార్గదర్శక క్షణం. ఈ సమ్మిట్లో వెలువడిన తీర్మానం, భారత వాదనలకు లభించిన మద్దతు %-% రెండూ కలిపి న్యూఢిల్లీకి ఒక దౌత్య మైలురాయిగా నిలిచాయి.

# త్వరలో.. హైడ్రోజన్ బాంబు పేలుస్తాం..!

● దేశానికి ప్రధాని మోడీ ముఖం చూపించలేరు..! ● ప్రజలను ధైర్యంగా ఎదుర్కోలేని ప్రధాని మోడీ
● మరోసారి రాహుల్ సంచలన వ్యాఖ్యలు



పట్నా ః ఓట్ల చోరీ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దూకుడుగా ముందుకెళ్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ పై తీవ్ర ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీ.. తాజాగా అంతకుమించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓట్ల చోరీ విషయంలో ఇటీవలే అణుబాంబు పేల్చామన్న రాహుల్.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామన్నారు. ఆ తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని అన్నారు. ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పాట్నాలో రాహుల్ ఈ కామెంట్స్ చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలకు సంబంధించి కాంగ్రెస్ త్వరలో "హైడ్రోజన్ బాంబు"ను పేలుస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు రాహుల్ గాంధీ. 'ఓటు చోరి' నినాదం చైనాలో కూడా ప్రతిధ్వనిస్తోందన్నారు. ఆ బాంబు పేల్చిన తర్వాత ప్రధాని మోదీ ఇక దేశానికి తన ముఖం చూపించలేరు, ప్రజలను ఎదుర్కోలేరని రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు.

**ఓట్ల దొంగతనం గురించి నిజం బయటపడుతుంది..!**

"బీజేపీ నాయకులకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నా. మీరు అణుబాంబు కంటే పెద్ద దాని గురించి విన్నారా? అదే హైడ్రోజన్ బాంబు. సిద్ధంగా ఉండండి. అతి త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం. ఓట్ల దొంగతనం గురించి నిజం బయటపడుతుంది" అని హెచ్చరించారు రాహుల్ గాంధీ."ఓట్ చోర్, గద్దీ చోడ్' అనే నినాదాన్ని నేను లేవనెత్తాను. ప్రజలు దాన్ని స్వీకరించారు. ఇప్పుడు అది చైనాలో కూడా ప్రతిధ్వనిస్తోంది. అమెరికాలోని ప్రజలూ అలాగే చెబుతున్నారు" అని ఇండియా బ్లాక్ ఓటర్ అధికార్ యాత్ర ముగింపులో రాహుల్ వ్యాఖ్యానించారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తాం అంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు మూర?ంగా ఉన్నాయని కొట్టిపారేసింది. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిజమే అయితే ఎన్నికల కమిషన్ కోరిన అఫిడవిట్ను ఎందుకు సమర్పించలేదని బీజేపీ ప్రశ్నించింది. "రాహుల్ వ్యాఖ్యలు ఆయన మూర?త్వానికి నిదర్శనం. ఓటర్లను అవమానించేలా ఉన్నాయి. అణు బాంబు, హైడ్రోజన్ బాంబు అని ఏదేదో అంటున్నారు. అసలు ఎన్నికలకు ఈ బాంబులకు ఏంటి సంబంధం?" అని బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు."ఓటర్ల జాబితాలో 21 లక్షల మందికి పైగా చనిపోయిన వారి పేర్లు కనిపించాయి. అవి అక్కడే ఉండాలా? రాహుల్ గాంధీ దీనికి సమాధానం చెప్పాలి. ఆయన అఫిడవిట్ సమర్పించడానికి ఎందుకు నిరాకరిస్తున్నారు? అందులో అబద్ధం చెబితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయనకు తెలుసు" అని ఎంపీ రవిశంకర్ ప్రసాద్ అన్నారు. కాగా.. ఓటర్ల జాబితాలో ఈసీ అవకతవకలకు పాల్పడిందని, బీజేపీ అప్రజాస్వామికంగా ఓటు చోరీ చేసిందని రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేసినఅంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు మూర?ంగా ఉన్నాయని కొట్టిపారేసింది. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిజమే అయితే ఎన్నికల కమిషన్ కోరిన అఫిడవిట్ను ఎందుకు సమర్పించలేదని బీజేపీ ప్రశ్నించింది. "రాహుల్ వ్యాఖ్యలు ఆయన మూర?త్వానికి నిదర్శనం. ఓటర్లను అవమానించేలా ఉన్నాయి. అణు బాంబు, హైడ్రోజన్ బాంబు అని ఏదేదో అంటున్నారు. ముగింపులో రాహుల్ వ్యాఖ్యానించారు. హైడ్రోజన్ బాంబు ఓట్ చోర్, గద్దీ చోడ్' అనే నినాదాన్ని నేను లేవనెత్తాను. ప్రజలు దాన్ని స్వీకరించారు. ఇప్పుడు అది చైనాలో కూడా ప్రతిధ్వనిస్తోంది. అమెరికాలోని ప్రజలూ అసలు ఎన్నికలకు ఈ బాంబులకు ఏంటి సంబంధం?" అని బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు."ఓటర్ల జాబితాలో సంగతి తెలిసిందే. దీనిపై ఆయన ఓటర్ అధికార్ యాత్రను చేపట్టారు. ఓట్ చోరీ అంటూ కేంద్రాన్ని, ఈసీని రాహుల్ టార్గెట్ చేశారు. బీజేపీ, ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను దుర్వినియోగం చేయడం ద్వారా ఎన్నికలను తారుమారు చేస్తున్నాయని రాహుల్ మండిపడ్డారు. ఓట్లను దొంగిలించే క్రమబద్ధమైన ప్రక్రియ ద్వారా బీజేపీ ఎన్నికల్లో గెలుస్తోందని సంచలన ఆరోపణలు చేశారు.

# ముంబయి వీధులను ఖాళీ చేయండి

మరాఠాలకు బాంబే హైకోర్టు ఆదేశం
సామాజిక కార్యకర్త మనోజ్ జరాంగే ఉద్యమం తీవ్రరూపం
ఆ మార్గాల్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపో వటంపై ధర్మాసనం ఆగ్రహం



ముంబయి: మరాఠాలకు 10శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సామాజిక కార్యకర్త మనోజ్ జరాంగే చేస్తున్న ఉద్యమం తీవ్రరూపం దాలుస్తోంది. మరోవైపు మరాఠా కోటా నిరసనలపై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిరసనలు ముంబయిలో తీవ్ర ట్రాఫిక్ జామ్కు కారణం కావడంతో హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. సెప్టెంబర్ 2 లోగా నిరసనకారులు ముంబయి వీధులను వీడాలని ఆదేశాలిచ్చింది. సోమవారం ముంబయిలోని ఆజాద్ మైదాన్లో మరాఠా రిజర్వేషన్ల ఆందోళన చేపట్టారు. వేలాది మంది నిరసనకారులు దక్షిణ ముంబయికి చేరుకోవడంతో.. సీఎస్టీ, ఫోర్ట్, చర్చిగేట్ తదితర మార్గాల్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. నిరసనకారులు పలు మార్గాలను బ్లాక్ చేశారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ఈ నిరసనలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిరసనలు శాంతియుతంగా జరగడం లేదని.. నిబంధనలన్నీ ఉల్లంఘిస్తున్నారని కోర్టు వ్యాఖ్యనించింది. ఉద్యమకారుడు మనోజ్ జరాంగే పాటిల్, అతడి మద్దతుదారులు ముంబయి వీధులను మంగళవారం మధ్యాహ్నంలోగా ఖాళీ చేయాలని ఆదేశించింది.

**మరాఠా కోటా.. ఏమిటీ 'హైదరాబాద్‌గెజిట్'?**

మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలన్న తన డిమాండ్ నెరవేరే వరకూ ముంబయి విడిచి వెళ్లబోనని కోటా ఉద్యమకారుడు మనోజ్ జరాంగే పాటిల్ ఆదివారం తెగేసిచెప్పిన విషయం తెలిసిందే.

# తాను చెడ్డ కోతిలా ట్రంప్ వ్యవహారం

భారత్‌పై సుంకాలు విధించాలని ఈయూ, ఇజ్రాయిల్‌పై ఒత్తిడి
భారత్ లొంగకపోవడంతో ఫ్రస్టేషన్‌లో అమెరికా అధ్యక్షుడు



వాషింగ్టన్ : తాను చేస్తే న్యాయం, అదే ఇతరులు చేస్తే అన్యాయం అన్న రీతిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రవర్తిస్తున్నారు. అమెరికా రష్యాతో వ్యాపారం చేసుకోవచ్చు, కానీ భారత్ చేస్తే మాత్రం అది ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చడం అని విమర్శిస్తోంది. ఇదే కారణం చెబుతూ ట్రంప్, భారత్పై 50 శాతం టారిఫ్ విధించారు. అయితే, అంతటితో ఆగకుండా తాను చేస్తున్న పనినే మీరు చేయాలంటూ పలు దేశాలకు అమెరికా సూచిస్తోంది. ఇందతా చూస్తుంటే "తాను చెడిన కోతి వనమంతా చెరిచింది" అనే రీతిలో ట్రంప్ వ్యవహారం కొనసాగుతోంది. ఇప్పుడు అమెరికా విధిస్తున్నట్లే ఇజ్రాయిల్, యూరోపియన్ యూనియన్, ఇతర యూరోపియన్ దేశాలు భారత్పై సుంకాలు విధించాలని వైట్ హౌజ్ ఆయా దేశాలను కోరుతోంది. సుంకాలతో భారత్ని లొంగదీసుకోవచ్చని భావించిన ట్రంప్కి ఎదురుదెబ్బ తగలడంతో ఇప్పుడు వేరే దేశాలను ఉపయోగించి భారత్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాడు. సుంకాలు విధించిన తర్వాత కూడా రష్యాతో స్నేహాన్ని విడిచిపెట్టమని స్పష్టమైన వైఖరిని భారత్ ప్రదర్శించింది. యథావిధిగా రష్యన్ ఆయిల్ని కొనుగోలు చేస్తోంది. ఇదే కాకుండా చైనాతో భారత్ సంబంధాలను మెరుగుపడుతున్నాయి. ఓ రకంగా చూస్తే, భారత్ని చైనాకు పరోక్షంగా అమెరికానే దగ్గర చేసింది. తాజాగా, భారత్ నుంచి కొనుగోలు చేసే గ్యాస్, చమురును పూర్తిగా నిలిపేయాలని అమెరికా యూరప్ని కోరుతోంది. ఒక వేళ చమురు కొనుగోలును ఆపకుంటే, తమ లాగే భారత్పై సుంకాలు విధించాలని కోరింది. నిజానికి, రష్యా నుంచి భారత్ కన్నా ఎక్కువగా చైనా రష్యన్ ఆయిల్ని కొనుగోలు చేస్తోంది, అయినప్పటికీ ఆ దేశంపై ట్రంప్ సుంకాలు వేసే సాహసం చేయడం లేదు. మరోవైపు, భారత్కి మరో మిత్ర దేశం ఇజ్రాయిల్ని కూడా ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ భారత్తో సంబంధాలు తగ్గించుకోవాలని కోరుతోందని తెలుస్తోంది. భారత్కి రక్షణ రంగంలో ఇజ్రాయిల్తో దశాబ్దాలుగా మంచి సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయిల్ రక్షణ ఉత్పత్తులకు భారత్ అతిపెద్ద మార్కెట్. ఇజ్రాయిల్ టెక్నాలజీ సాయంతో భారత్ అనేక ఆయుధాలు తయారు చేస్తోంది. ఇటీవల "ఆపరేషన్ సిందూర్" సమయంలో ఇజ్రాయిలీ టెక్నాలజీ "స్కై స్ట్రైకర్" డ్రోన్లను ఉపయోగించి పాక్ పథకాలను తిప్పికొట్టాం. ఇదే కాకుండా ఇజ్రాయిల్ లేజర్ గైడెడ్ మిస్సైళ్లను భారత్ వాడుతోంది. ఇప్పుడు భారత్తో రక్షణ రంగ సహకారం, టెక్నాలజీ షేరింగ్ను తగ్గించుకోవాలని అమెరికా ఒత్తిడి తెస్తోంది.

# ఈ-స్పోర్ట్స్‌కు ప్రోత్సాహం

గేమింగ్ కంపెనీలతో ఐటీ మంత్రి కీలక చర్చ
ప్రజల డబ్బును సురక్షితంగా ఉంచేందుకు నిబంధనలు
సోషల్ గేమ్స్‌ను ప్రోత్సహించే మార్గాలపై చర్చ



న్యూఢిల్లీ : దేశంలో వేగంగా పెరుగుతున్న ఆన్లైన్ గేమింగ్ రంగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ గేమింగ్ రంగాన్ని నియంత్రణలో ఉంచుతూ, ప్రజలకు నష్టాలు కలగకుండా చూసే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోమవారం ఆన్లైన్ గేమింగ్ రంగ ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఈ–స్పోర్ట్స్ (ఇంటర్నెట్ ద్వారా ఆడే పోటీ గేమ్స్), మరియు స్నేహితులతో ఆడే సామాజిక గేమ్స్ (సోషల్ గేమ్స్) అభివృద్ధి గురించి ముఖ్యంగా చర్చించారు. ఇటీవల ఆన్లైన్ గేమ్స్ విపరీతంగా పాపులర్ అవుతున్నాయి. కొందరు వీటిలో డబ్బు పెట్టి ఆడుతూ నష్టపోతున్నారు. ఇతర మోసాలు కూడా జరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వం ఈ రంగాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో ముందడుగు వేసింది. ఈ సమావేశంలో మూడు ప్రధాన విషయాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఆన్లైన్ గేమింగ్ను ఎలా సురక్షితంగా ఉంచాలి?, డబ్బు పెట్టి ఆడే వినియోగదారుల డబ్బు ఎలా కాపాడాలి?, గేమింగ్ కంపెనీలు భారతదేశ చట్టాలను ఎలా పాటిస్తున్నాయో సమీక్షించాలి%ొ%? అనే అంశాలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ రంగం అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. కానీ అదే సమయంలో ప్రజలకు నష్టం రాకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. వినియోగదారులు పెట్టిన డబ్బు ఎలాంటి మోసాలకు గురికాకుండా ఉండేలా గేమింగ్ కంపెనీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర మంత్రి సూచించారు. ఇప్పటికే కొన్ని కంపెనీలు కొత్త చట్టాలకు అనుగుణంగా మార్పులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, నిబంధనలు పాటిస్తూ, ప్రజల డబ్బును కాపాడుతూ వ్యవహరించడమే ఈ రంగానికి భవిష్యత్తులో బలమని అధికారులు భావిస్తున్నారు. ఆన్లైన్ గేమింగ్ రంగం ఇప్పుడు దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువతకు ఉపాధిని, ఆదాయాన్ని కలిగిస్తోంది. కాబట్టి దీనిని సరైన మార్గంలో తీసుకెళ్లడం ద్వారా యువతకు మంచి అవకాశాలు అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆటలు ఆడడమే కాదు, వాటిని రూపొందించే టెక్నాలజీ రంగంలో కూడా ఎన్నో ఉద్యోగాలు వస్తున్నాయి.



"మీ సవాళ్లను పరిమితం చేయవద్దు. మీ పరిమితులను సవాలు చేయండి."
- జవహర్లాల్ నెహ్రూ



"అది పూర్తయ్యే వరకు ఇది ఎల్లప్పుడూ అసాధ్యంగా అనిపిస్తుంది."
- నెల్సన్ మండేలా



"మనసు అనేది ప్రతిదీ మీరు ఏమి అవుతారని మీరు అనుకుంటున్నారో అది."
- బుద్ధుడు

# పోరుబాటలో ఆటోడ్రైవర్లు

● ఉచిత బస్ పథకం ప్రకటించే ముందు సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చాలి ● పెంచిన ఫీజులు, పెనాల్టీలు తగ్గించాలి
● 19న ఛలో విజయవాడ పిలుపు ● తర్జనభర్జనలో ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉచిత బస్ పథకం ప్రారంభించే ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటోడ్రైవర్లకు సానుకూలంగా నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. పథకం ప్రారంభమై 15 రోజులు దాటినా ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయలేదంటున్నారు. ఇప్పటికే తమ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పథకం ప్రారంభానికి ముందే కిరాయిలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఈ స్థితిలో మహిళలకు ఉచిత బస్ పథకం వలన భారీగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని చెబుతున్నారు. ఇదే విధంగా కొనసాగితే తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లించలేని పరిస్థితి వస్తుందని, ఫైనాన్స్ సంస్థలు ఆటోలను సీజ్ చేసే పరిస్థితులు నెలకొన్నాయని చెబుతున్నారు. నగరాల్లోని ఆటో డ్రైవర్ల మినహా ఇతర ప్రాంతాల వారు ఇప్పటికే సమస్యల పరిష్కారానికి రోడ్డు ఎక్కారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచేందుకు ఈ నెల 19న ఛలో విజయవాడకు పిలుపునిచ్చారు. హైకోర్టు వద్ద సోమవారం జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆందోళనా కార్యక్రమాన్ని సెప్టెంబర్ 19న చలో విజయవాడ చేపట్టేందుకు నిర్ణయించారు. ఆటో రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్న జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని కోరారు. పెంచిన అన్ని రకాల ఫీజులు , పెనాల్టీలు తగ్గించాలన్నారు. వాహన ఫిట్నెస్, ఏటిఎస్ ఆటోమేటిక్ ట్రాకులు ప్రైవేటు వారికి ఇవ్వడాన్ని రద్దు చేయాలని, వాహన ఫిట్నెస్ ను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన నేపథ్యంలో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల అందరికీ వాహన మిత్ర ద్వారా 25 వేల రూపాయలు వెంటనే అందజేయాలని యూనియన్ నేతలు కోరారు. అలాగే ఆటోవాలాలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఓలా , ఉబర్, రాపిడో యాప్స్ ను రద్దుచేసి ప్రభుత్వమే యాప్స్ ను నిర్వహించాలని కూడా కోరారు.

**తర్జన భర్జనలో ప్రభుత్వం**

ఆటోడ్రైవర్ల సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలో అర్ధంకాని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ఆటో వర్కర్ల డిమాండ్లు పరిష్కరించడానికి అనువుగా లేవనే అభిప్రాయాన్ని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. వారికి నష్టపరిహారం చెల్లింపు వరకు ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని, అందుకు భిన్నంగా వారి కోర్కెలు ఉన్నాయని చెబుతున్నారు. సాధారణంగా కొన్ని మార్పులు, కొత్త పథకాలు, కొత్త ఉత్తర్వులు వచ్చిన సమయంలో ఒక వర్గం కొంత వరకు నష్టపోయే అవకాశాలు ఉంటాయని, వారికి కొంత వరకే ప్రభుత్వం సాయం చేయగలదని, మిగిలిన సమస్యలు పరిష్కరించే అవకాశాలు ఉండవని చెబుతున్నారు. ఆ రంగానికి చెందిన కార్మికులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాల్సిందే కానీ ప్రభుత్వం పూర్తిగా నష్టపరిహారం చెల్లించలేదంటున్నారు.



**న్యాయపరమైన డిమాండ్లు కావు**

ఆటోడ్రైవర్లు న్యాయపరమైన డిమాండ్లు కోరడం లేదని, ప్రజలకు ఇప్పుడు ఎంతో సౌలభ్యంగా ఉన్న ఓలా , ఉబర్, రాపిడో యాప్స్ ను రద్దు చేయాలంటున్నారని, వాటిని రద్దు చేస్తే ..వాటిపై ఆధారపడిన కార్మికులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ప్రజలు కూడా వీటి సేవలను తక్కువ రేటుకు పొందుతున్నారని, వాటిని రద్దు చేస్తే మొత్తం ప్రజల నుంచే వ్యతిరేకత వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నరు. వీటిని పరిగణనలోకి తీసుకుని సమస్య పరిష్కారానికి ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఆ కమిటీ ఇచ్చే సూచనల మేరకు ఆటో వర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి మరో నెల రోజుల సమయం పట్టే అవకాశం ఉందని అధికారుల కథనం. ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి మరి.

## రాష్ట్రంలో సంపద సృష్టిస్తున్న సీఎం చంద్రబాబు

### ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా టిడిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ అప్పుడప్పుడే దేశంలో మారుతున్న ఆర్థిక విధానాల ద్వారా వచ్చిన అవకాశాలను బాగా అందిపుచ్చుకున్నారు చంద్రబాబు. రాష్ట్రంలో సంపద సృష్టికి నాంది పలికారు. రాష్ట్రంలో మౌలిక వసతులను మెరుగు పరిచారు. ఐటి, టెలికాం, విద్యుత్, సాగునీటి రంగ సంస్కరణలతో ప్రజల జీవితాలని మార్చేసారు. రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులను రప్పించారు. పెట్టుబడిదారులను ఒక మ్యాగ్నెట్ లాగా చంద్రబాబు ఆకర్షించారు. పరిపాలనలో, టెక్నాలజీని జోడించి ప్రజలకు మెరుగైన సేవలు అందించింది చంద్రబాబు . పాలనలో పారదర్శకత కోసం "ఈ-గవర్నెన్స్", ప్రజలకు ఈ-పరిపాలన అందించేందుకు 160 సేవలతో "ఈ-సేవా" కేంద్రాల ఏర్పాటు, ఏపి అధికారిక వెబ్సైటు "ఏపీ ఆన్లైన్", రికార్డుల కంప్యూటీకరణ, రెవిన్యూ వ్యవస్థ కంప్యూటీకరణ చేసింది. ఆయన. నేడు వాట్సప్ గవర్నెన్స్ తో పరిపాలనను మన అరచేతిలోకి తెచ్చారు అని మన్నవ మోహన కృష్ణ అన్నారు.

## మహిళ ఎస్.ఈ.జెడ్.కు భూమిని గుర్తించండి

### ఏపీఐఐసీ అధికారులను ఆదేశించిన గంటా



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : మహిళ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్.ఈ.జెడ్) కోసం భీమిలి నియోజకవర్గంలో 50 ఎకరాల భూమిని గుర్తించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఏపీఐఐసీ అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ప్రత్యేక ఎస్.ఈ.జెడ్. కావాలని మహిళా పారిశ్రామికవేత్తలు ఎప్పటినుంచో కోరుతున్నారన్నారు. 2014-19 మధ్య తాను మంత్రిగా ఉన్నప్పుడు 100 ఎకరాలు గుర్తించామని, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ విషయాన్ని పూర్తిగా విస్మరించిందని చెప్పారు. ఓజోన్ వ్యాలీ, బావికొండ ప్రాంతాల్లో 25 ఎకరాల నుంచి 50 ఎకరాలు అందుబాటులో ఉన్నాయని ఏపీఐఐసీ అధికారులు గంటాకు తెలియజేశారు. కణమాంలో ఎస్.ఈ.జెడ్.కు అవసరమైన భూమి అందుబాటులో ఉందన్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు కాబోతున్న ఐటీ కంపెనీలకు ఇచ్చిన భూముల సమాచారాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. భీమిలి నియోజకవర్గంలో ఏపీఐఐసీ సేకరించిన, సేకరిస్తున్న భూముల గురించి తెలిపారు. ప్రభుత్వ విధానాల మేరకు ఐటీ, ఇతర పరిశ్రమల అవసరాలకు భూములను సేకరించి సిద్ధంగా ఉంచాలని గంటా శ్రీనివాసరావు సూచించారు. జోనల్ మేనేజర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



# ఆరుగురు ప్రొఫెసర్లకు ఎడిఎంఇలుగా పదోన్నతి

● 321 మంది సెకండరీ ఆసుపత్రుల వైద్యులకు ప్రమోషన్లు ● గతేడాది కాలంలో 600 మంది ప్రభుత్వ వైద్యులకు ప్రమోషన్లు

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ఆగష్టు 31తో ముగిసిన 2024-25 ప్యానల్ సంవత్సరంలో ప్రభుత్వ వైద్యులకు వైద్యారోగ్య శాఖ భారీ స్థాయిలో పదోన్నతులు కల్పించింది. వివిధ విభాగాల అధీనంలో పనిచేసే దాదాపు 600 మంది వైద్యులు ప్రమోషన్లు పొందారు. గత కాలంలో పదోన్నతుల విషయంలో ఆలస్యం జరిగినట్లు ఫిర్యాదులొచ్చిన నేపథ్యంలో నిర్ణీత సమయంలో అర్హులైన వైద్యులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించడంతో ఈ స్థాయిలో పదోన్నతులు జరిగాయని ఉన్నతాధికారులు తెలిపారు.

**ప్రిన్సిపాళ్లు/ సూపరింటెండెంట్లుగా పదోన్నతి**

వివిధ విభాగాలకు చెందిన ఆరుగురు సీనియర్ ప్రొఫెసర్లను ఎడిఎంఇలుగా(అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ) ప్రమోట్ చేయాలని తాజాగా వచ్చిన కమిటీ సిఫారసులను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. వీరు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్ళ, బోధానాసుపత్రుల సూపరింటెండెంట్లుగా నియమించబడతారు. వీరికి త్వరలో పోస్టింగ్లిస్తారు. దీంతో 2024-25 ప్యానల్ ఇయర్లో మొత్తం 13 మంది సీనియర్ వైద్యులు ఎడిఎంఇలుగా ప్రమోటయ్యారు.

సెంకడరీ వైద్య సేవలందిస్తున్న 321 మందికి ప్రమోషన్లు

ప్రభుత్వ సెంకడరీ ఆసుపత్రుల్లో వివిధ స్థాయిల్లో సేవలందిస్తున్న 321 మంది వైద్యులకు శని, ఆది వారాల్లో పదోన్నతులు కల్పించినట్లు సెంకడరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి తెలిపారు.

వీరిలో...34 మంది సివిల్ సర్జన్ స్పెషలిస్టులుగాను, 78 మంది డెప్యూటీ సివిల్ సర్జన్ స్పెషలిస్టులుగాను, 109 మంది డిప్యూటీ సివిల్ సర్జన్ జనరల్గాను పదోన్నతి పొందారు. వీరితో పాటు 100 మంది డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు డెప్యూటీ డెంటల్ సర్జన్లుగా ప్రమోటయ్యారు.

**డిఎంఇలో కూడా భారీగా పదోన్నతులు**

ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధానాసుపత్రుల్లో పనిచేసే 217 మంది వైద్యులకు 2024-25లో ప్రమోషన్లు కల్పించడం జరిగింది. వీరిలో 13 మంది వైద్యులు ఎడిఎంఇలుగాను, 96 మంది ప్రొఫెసర్లుగాను, మరో 108 మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగాను ప్రమోటయ్యారు.

**600 మందికి పదోన్నతులు**

2024-25 ప్యానల్ సంవత్సరంలో ప్రైమరీ, సెంకడరీ, టెరిషరీ మరియు ఆయుష్ వైద్య సేవలు అందిస్తున్న దాదాపు 600 మంది వైద్యులకు ఆయా విభాగాల్లో పదోన్నతులు కల్పించినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. నిర్ణీత సమయంలో వైద్యులకు పదోన్నతులు కల్పించడానికి కృషి చేసిన మంత్రిత్వ శాఖ మరియు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులను మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు.

## ఆపరేషన్ స్వర్ణ పేరిట స్వర్ణముఖి నది ప్రక్షాళన...

● హైడ్రా తరహాలో ప్రత్యేక టీం ఏర్పాటు
● ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
● మీడియా సమావేశంలో తుడా చైర్మన్ డాక్టర్ సి. దివాకర్ రెడ్డి...



తిరుమల : పవిత్రమైన స్వర్ణముఖి నది పరివాహ ప్రాంతాలు ఆక్రమణలకు గురయ్యాయని, ఆపరేషన్ స్వర్ణ పేరిట స్వర్ణముఖి నది ప్రక్షాళన చేపట్టేందుకు శ్రీకారం చుట్టామని తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం తుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ సి దివాకర్ రెడ్డి మాట్లాడారు. పవిత్రమైన స్వర్ణముఖి నది 130 కిలోమీటర్ల మేర పొడవు ఉందని, దాని వెంబడి వైసిపి హయాంలో భారీగా ఆక్రమణలు జరిగాయని ఆరోపించారు. పవిత్రమైన స్వర్ణముఖి నది పరిరక్షణ కోసం కొత్త జీవో తీసుకువచ్చామని చెప్పారు. వైసిపి నాయకులు సురముకి నదికి ఇరువైపులా భూములు కబ్జాలు చేసి కోట్లాది రూపాయలకు అమ్మేశారని తెలిపారు. వంకలు చెరువులను తప్పుడు పుత్రాలను సృష్టించి అమ్ముకున్నారని పేర్కొన్నారు. స్వర్ణముఖి నది బఫర్ జోన్ అని తెలిసి కూడా పట్టించుకోకుండా వైసిపి నేతలు కబ్జాలకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా స్వర్ణముఖి నది అభివృద్ధికి నడుం బిగించామని చెప్పారు. నదికి ఇరువైపులా ఉన్న ఆక్రమణ కట్టడాలు కబ్జాలను తొలగిస్తామని తెలిపారు. హైదరాబాదులోని హైడ్రా తరహాలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్వర్ణముఖి నది బఫర్ జోన్ లో స్థలాలు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. స్వర్ణముఖి నది ఆక్రమణలకు గురి కావడం వల్ల రెండేళ్ల క్రితం స్వర్ణముఖి నది వరదల్లో అపార నష్టం జరిగిందన్నారు. ఇదంతా వైసిపి ప్రభుత్వం చేసిన పాపమేనని చెప్పారు. త్వరలో తుడా మున్సిపల్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కమిటీ వేసి ఆక్రమణలను తొలగించేందుకు శ్రీకారం చుడుతామని చెప్పారు. ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్రమ కట్టడాల తొలగింపు బాధ్యతను తుడాకు అప్పగిస్తూ జీవో జారీ చేశారన్నారు. తుమ్మలగుంట లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ పేరిట 40 కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. చూడాలో జరిగిన అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. తుడా నిధులు 270 కోట్లు ఎంపీడీవోల ఖాతాలకు మళ్లించి వైసీపీ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. తనకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి ఎలాంటి విభేదాలు లేవని మేము కలసి పనిచేసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు ఆశించకుండా తుడా భూములను వినియోగించుకుని నిధుల సమీకరణకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. నగరంలో కొన్ని స్టార్ హెూటల్ నిర్మాణంకు అనుమతులు ఇచ్చాం తిరుపతిలో పెట్టుబడులు పెట్టమని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశామని చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్... క్యాన్సర్ రహిత రాష్ట్రం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

● కేజీహెచ్ లో రూ.42 కోట్లతో సమకూర్చిన వైద్య పరికరాల ప్రారంభం ● అనంతర వైద్య కళాశాల విద్యార్థులతో, వైద్యులతో ఆత్మీయ సమావేశం ● కార్యక్రమాల్లో భాగస్వామ్యమైన ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, విష్ణుకుమార్ రాజు



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి ః ఆంధ్రప్రదేశ్ ను క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మార్చటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. దానిలో భాగంగానే విశాఖలోని కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రుల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్నామని, నిధులు కేటాయిస్తున్నామని, వైద్యులను, సిబ్బందిని నియమిస్తున్నామని పేర్కొన్నారు. కేజీహెచ్ క్యాన్సర్ చికిత్సా కేంద్రంలో సుమారు రూ.42 కోట్లతో సమకూర్చిన అధునాతన వైద్య పరికరాలను, స్క్రీనింగ్ యంత్రాలను ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. వాటిలో లీనియర్ యాక్సిలరేటర్ (రూ.25 కోట్లు), సిటీ సిమ్యులేటర్ (రూ. 9.5 కోట్లు), బ్రాకీథెరపీ (రూ.7.5 కోట్లు) ఉన్నాయి. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, డీఎంఈ డా. రఘునందన్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ. వాణి, అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. సంధ్యాదేవి, సీఎస్ ఆర్ఎంవో డా. శ్రీహరి, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు డా. ఎం. శ్రీనివాస్, డా. శిల్ప, పాండురంగా కుమారి భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ పలు అంశాలపై మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు గాను రూ.45 కోట్లతో, లీనియర్ యాక్సిలరేటర్, హెచ్.డి.ఆర్. బ్రాకీథెరపీ, సిటీ సిమ్యులేటర్లను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీంతో సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలలో సేవలు అందుతాయని, ఇప్పటి వరకు ఇక్కడ సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల, క్యాన్సర్ రోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇక నుంచి కేజీహెచ్ లో ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని కర్నూలులో కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, దీనికి గాను కేంద్రం ఇప్పటికే నిధులు కూడా కేటాయించిందని వివరించారు. క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తి%శీ%చ్చేందుకు తరలో ప్రత్యేక సర్వే చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ ఒక పెద్ద సవాలుగా మారిందని, 2022 ఐసీఎంఆర్ సర్వే ప్రకారం భారతదేశంలో 15 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయని, 8.84 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని మంత్రి వెల్లడించారు. డబ్ల్యూ.హెచ్.వో. గణాంకాల (2022) ప్రకారం ఆంధ్రప్రదేశ్లో 73వేల మంది క్యాన్సర్ బారిన పడ్డారని వివరించారు. దేశంలో రోజుకు 16వేల మంది క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశారు.

దీన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేశామని, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కర్నూలులో సమగ్ర క్యాన్సర్ చికిత్సా కేంద్రం ఏర్పాటు చేసుందుకు గతంలో నిధులు కేటాయించామని ఉద్ఘాటించారు.

**క్యాన్సర్ వల్ల ముగ్గురు కుటుంబ సభ్యులను కోల్పోయాను**

క్యాన్సర్ మహమ్మారి వల్ల మా కుటుంబంలో ముగ్గురు వ్యక్తులను కోల్పోయానని వైద్య కళాశాల సెంటినరీ భవనంలో వైద్య విద్యార్థులు, వైద్యులతో జరిగిన మీట్ -గ్రీట్ సమావేశంలో మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అమ్మ.. సోదరుడు.. అక్క వేరువేరు సమయాల్లో ప్రాణాలు విడిచారని వివరించారు. ఈ ఘటనలు నన్నెంతగానో కలచివేశాయని, అందుకే క్యాన్సర్ మహమ్మారిపై ప్రజా ప్రతినిధిగా పోరాటం చేస్తున్నానని అన్నారు. ఈ రంగంలో నిష్ణాతులను తయారు చేసుందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకెళ్తామని, వైద్యులు, సిబ్బందికి సర్వేపై ప్రత్యేక శిక్షణా తరగతుల్ని నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అయితే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించటంలో క్యాన్సర్ను జయించటంలో వైద్యులు, విద్యార్థులు అంకితభావంతో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అలాగే వైద్యులు మైదాన ప్రాంతాలతో పాటు, గ్రామీణ, గిరిజన గ్రామాల్లో కూడా పని చేయడానికి సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. రోజువారీ మార్పులు, ఆధునిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమని, ప్రజలకు నాణ్యమైన సేవ అందించడంలో అంకితభావం అవసరమని పేర్కొన్నారు.

కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ అప్పలరత్నం, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు పి. మాధురి, పవన్ కుమార్, పుష్ప, వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి 12 గంటల వరకు బార్లలో అమ్మకాలు

● సోమవారం నుంచి అమలులోకి వచ్చిన నిబంధనలు
● మద్యం అమ్మకాలు పెంచేందుకు ప్రభుత్వ నిర్ణయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొత్త బార్ల పాలసీ అమలులోకి వచ్చిన నేపథ్యంలో సోమవారం నుంచి కూడా సమయాలను మార్పు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మెట్రో సిటీల్లో రాత్రి 12 గంటల వరకు బార్ అండ్ రెస్టారెంట్లు పని చేస్తున్న విధంగానే ఏపీలోని అన్ని ప్రాంతాల్లోని బార్ల సమయాలను పొడగించింది. వాస్తవంగా మద్యం వ్యాపారం అంత లాభసాటిగా లేకపోవడంతో కొత్త బార్లకు ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ కు వ్యాపారులు స్పందించలేదు. సగానికిపైగా బార్లకు టెండర్లు దాఖలు కాలేదు. దీంతో ప్రభుత్వం టెండర్లు పడని బార్లను లాటరీ విధానంలో కేటాయించింది. మొత్తం 840 బార్లకు లైసెన్సులు ఇవ్వడంతో సోమవారం నుంచి వ్యాపారులు అమ్మకాలను ప్రారంభించారు. ఈ సమయంలోనే బార్ల టైమింగ్స్ పెంచారు. అర్ధరాత్రి 12 గంటల వరకు బార్లు తెరిచి ఉండనున్నాయి. ఏపీలో నేటి నుంచి నూతన బార్ పాలసీ అమల్లోకి వచ్చింది. అందులో భాగంగా రాష్ట్రంలో ఉదయం 10.00 గంటల నుంచి అర్ధరాత్రి 12.00 గంటల వరకు బార్లు తెరచి ఉండనున్నాయి. ఈ విధానం నేటి నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో దేశంలోని అన్ని ముఖ్య నగరాలలో దాదాపుగా ఇదే విధానం అమలు అవుతోంది. ఈ నూతన బార్ పాలసీ 2025 నుంచి 2028 వరకు అమలులో ఉండనుంది.. బార్ల ద్వారా మద్యం అమ్మకాలు పెంచుకునేందుకు.. మందుబాబులను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగా అర్ధరాత్రి 12 గంటల వరకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇక, దరఖాస్తులు రాకుండా మిగిలిన బార్లకు మరో సారి నోటిఫికేషన్ ఇవ్వాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయం తీసుకుంది.

# వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యం

: విసి జయలక్ష్మి దేవి



తిరుమల : వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెడం జరుగుతుందని ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ జయలక్ష్మిదేవి అన్నారు. సోమవారం ఆమె ఎస్వీ వ్యవసాయ కళాశాలను సందర్శించారు. అనంతరం పలు బ్లాక్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్ణముఖి అతిథి గృహంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రైతులకు మంచి చేయడం.. వ్యవసాయ సాగును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంకు ఏర్పాటు అయ్యిందన్నారు. రైతులకు సాగులో మంచి చేయడానికి వివిధరకాల పరిశోధనలు, కొత్త కొత్త ప్రాజెక్టులను అమలులోకి తీసుకువసున్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి తగ్గట్టుగా వ్యవసాయం సాగులో ఆధునికతను అనుసరించేలా చర య్యలు తీసుకో వడం, విశ్వవిద్యా లయం ఆధీనంలో నడిచే వ్యవసా య కళాశా లల అభి వృద్ధి. విద్యార్థుల బాగోగులకు కీలక నిర్ణయాలు తీసుకో వ డ ం జరుగుతుందన్నారు. వ్యవసా య విశ్వవిద్యాలయం ఆర్థిక స్థితిగ తులను ఎప్పటిక ప్పుడు అంచనాలు వేసుకుంటూ సామాజిక సమీకరణను దృష్టిలో పెట్టుకుని డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్, డీన్ ఆఫ్ అగ్రి ఇంజనీరింగ్, రిజిస్ట్రార్, డైరెక్టర్ ఆఫ్ ఎక్సెన్షన్, డీన్ పోస్టగ్రాడ్యుయేట్ స్టడీస్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ వంటి కీలక పదవులను ఆమె నియమించారు. వర్శిటీకి వచ్చే ఆర్థిక వనరులను శాఖాపరంగా నిర్ణయించి వారి ద్వారానే విశ్వ విద్యాలయంలోని పరిశోధన సంస్థలకు, వ్యవసాయ కళాశాలలకు వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలకు, విస్తరణ కేంద్రాలకు నిధులను కేటాయించడం జరుగుతోందన్నారు.. ఆర్థికపరమైన అవకతవకలు జరగకుండా చేయడానికి వీసీ శారద జయలక్ష్మిదేవి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విశ్వవిద్యాలయము వ్యవసాయ విశ్వ విశ్వవిద్యాలయము ఏర్పాటై 60 సంవత్సరాలైన సందర్భంగా వజ్రోత్సవాలు నిర్వహించి నూతన విశ్వ విద్యాలయ పరిపాలన భవనము నందు మౌలిక సదుపాయాలు సమకూర్చి అందులో నుండి పరిపాలన చేపట్టడం కొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

ఏఐసిఆర్పి ఆన్ సీడ్స్, ఏఐసిఆర్బి ఆన్ ఉమెన్ ఎంపవర్మెంట్, ఫార్మర్స్ ఫస్ట్ ప్రోగ్రాం వంటి పథకాలను మొదటిసారిగా తీసుకొచ్చినట్లు తెలిపారు. క్వాంటమ్ అల్గోరిమ్స్ ద్వారా పురుగులు, తెగుళ్లను ముందే గుర్తించి దానికి ఫోర్మాక్యాస్టింగ్ మోడల్స్ తయారు చేయడానికి, అలాగే అగ్రి ఇంజనీరింగ్ లో నూతన ఆవిష్కరణకు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు.

డ్రోన్ టెక్నాలజీ ద్వారా రైతులకు వివిధ పంటలలో క్రిమిసంహారక మందులను పిచికారీ చేయడం కోసం పరిశోధనలు, పంటలలో వున్న వివిధ సమస్యలను గుర్తించుటకు కృషి చేస్తున్నామన్నారు. రైతులకు కూలీల బర్చులు తగ్గించేందుకు ఫాం మెకనైజేషన్ అందుబాటులోకి తీసుకురావడానికి, ఫాం రోబోస్ మీద కూడా పరిశోధనలు చేస్తున్నామని. అందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అనుసంధానం చేయడానికి ప్రత్యేక ప్రాజెక్టులను త్వరలో ప్రాంభించడం జరుగుతుందన్నారు. బాపట్ల, తిరుపతి వ్యవసాయ కళాశాలల్లో బాలికల వసతి గృహ నిర్మాణానికి రూ.3 కోట్లు చొప్పున (ఐసీఏఆర్ నిధులు) విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 23వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబర్ 16వ తేదిన శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు.బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వాహన సేవలు ఉంటాయి.

**వాహన సేవల వివరాలు :**

24/09/2025 - సాయంత్రం 05:43 నుండి 6.15 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం. 25/09/2025 -ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం. 26/09/2025 - ఉదయం 8 గంటలకు సింహ వాహనం, మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనం 27/09/2025 - ఉదయం 8 గంటలకు కల్పవృక్షం వాహనం,మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహనం 28/09/2025 - ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6:30 నుండి రాత్రి గరుడ వాహనం.

29/09/2025 - ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహనం 30/09/2025 - ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం,రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం 01/10/2025 - ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహనం 02/10/2025 - ఉదయం 6 నుండి 9 వరకు చక్రస్నానం, రాత్రి 8:30 నుండి 10 గంటల వరకు ధ్వజావరోహణం.

ఏ రాష్ట్రం చూసినా ఏమున్నది గర్వ కారణం !!
ఎన్నికలు వచ్చాయంటే చాలు కుల, కుటుంబ, వారసత్వ, ధన రాజకీయాలు ఊపందుకుంటాయి. త్వరలో అసెంబ్లీ పోల్స్ జరగనున్న బిహార్లో ఇలాంటి రాజకీయాల ప్రభావం ఇంకా ఎక్కువగా ఉంది. దీనికి ఏ ఒక్క రాజకీయ పార్టీ అతీతం కాదు. కండబలాన్ని, ధనబలాన్ని కలిగిన నేతల వారసులకు అసెంబ్లీ టికెట్లు ఇచ్చేందుకు పార్టీలన్నీ రెడీ అయి-పోతున్నాయి. ఎందుకంటే వాటికి కావాల్సింది బలమైన అభ్యర్థి మాత్రమే. బిహార్లోని ప్రధాన పార్టీలకు కుటుంబ రాజకీయాలే ముఖ్య ఆధారం. ప్రముఖ రాజకీయ కుటుంబాల వారసులూ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సమాయత్తం అయ్యారు.

# బిహార్ రాజకీయాల్లో వారసులొచ్చారు

బిహార్ రాజకీయాల్లో ప్రస్తుతం నీతీశ్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్, రాంవిలాస్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, శకుని చౌదరి కుటుంబాల హవా వీస్తోంది. వీటితో పాటు మరో 15 కుటుంబాలు ఇక్కడి పాలిటిక్స్లో ప్రముఖంగా చక్రం తిప్పుతున్నాయి. ఈ రాష్ట్రంలో షాబుద్దీన్, ఆనంద్ మోహన్, పప్పూ యాదవ్ వంటి కండబలం కలిగిన బాహుబలి నేతలు, వారి వారసులు, కుటుంబీకులూ ఈజీగా నెగ్గుకొస్తున్నారు. ఈవిధంగా బలమైన కుటుంబ, రాజకీయ నేపథ్యాలు కలిగిన వారు ఈ ఎన్నికల్లో తమ వారసుల కోసం అసెంబ్లీ టికెట్లను సాధించేందుకు సీరియస్గా ప్రయత్నాలు చేస్తున్నారు. కుటుంబ రాజకీయాలపై పార్టీల్లో వ్యతిరేకత ఉన్నప్పటికీ, ఏదో ఒకటి చేసి తమ వారసులకు టికెట్లను తెచ్చుకుంటామనే భరోసాతో వారంతా ఉన్నారు. ఈ అంశంపై జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ ఇటీవలే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 30 ఏళ్లుగా బిహార్ రాజకీయాలపై 1250 కుటుంబాలే పెత్తనం చెలాయిస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, బిహార్ అధికారం మాత్రం ఆ కుటుంబాల చేతిలోనే ఉంటోందన్నారు.

## రంగంలోకి బాహుబలి నేతల రాజకీయ వారసులు



**మహ్మద్ షాబుద్దీన్ - ఒసామా :** మహ్మద్ షాబుద్దీన్ ఆర్జేడీకి చెందిన బాహుబలి నేత. ఈయన 1990లో జిరాదేయి అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్ర ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1995లో ఆర్జేడీ నుంచి ఎమ్మెల్యే అయ్యారు. 1996లో లోక్సభ ఎన్నికల్లో గెలిచారు. 2004లో జైలులో ఉండగానే ఆయన ఎన్నికల్లో గెలవడం గమనార్హం. 1996 నుంచి 2004 వరకు వరుసగా నాలుగు ఎన్నికల్లో ఆయన గెలిచారు. షాబుద్దీన్ భార్య వరుసగా గత మూడు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఓడిపోయారు. ఇప్పుడు షాబుద్దీన్ కుమారుడు మహ్మద్ ఒసామా ఆర్జేడీ టికెట్పై అసెంబ్లీకి పోటీ చేసేందుకు రెడీ అయ్యారు. మహ్మద్ షాబుద్దీన్ 2021 మే 1న చనిపోయారు.

**ఆనంద్ మోహన్ - అన్షుమన్**



బాహుబలి నేత ఆనంద్ మోహన్ 1990లో జనతాదళ్ టికెట్పై ఎన్నికల్లో గెలిచారు. 1993లో ఆయన బిహార్ పీపుల్స్ పార్టీని స్థాపించారు. లాలూ ప్రసాద్ యాదవ్కు వ్యతిరేకంగా రాజకీయాలు చేశారు. 1996లో జైలులో ఉండగానే శివహర్ స్థానం నుంచి లోక్సభకు ఎన్నికయ్యారు. జి.క్రిష్ణయ్య తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 1994లో జరిగిన జి.క్రిష్ణయ్య హత్యలో ఆనంద్ మోహన్ కీలక పాత్ర ఉందనే అభియోగాలు వచ్చాయి. ఓ దిగువ కోర్టు 2007లో ఆనంద్ మోహన్కు మరణశిక్ష విధించింది. ఏడాది తర్వాత పాట్నా హైకోర్టు దీన్ని జీవితఖైదుగా మార్చింది. 14 ఏళ్ల తర్వాత 2023లో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. బిహార్ జైల్ మాన్యువల్లో నీతీశ్ కుమార్ సర్కారు సవరణలు చేసి, 14 ఏళ్ల జైలుశిక్షను పూర్తి చేసుకున్న 27 మందిని రిలీజ్ చేశారు. వీరిలో ఆనంద్ మోహన్ కూడా ఉన్నారు. ఆనంద్ మోహన్ కుమారుడు చేతన్ ఆనంద్ 2020 ఎన్నికల్లో ఆర్జేడీ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే అనంతర ఆయన మహాఘట్బంధన్ కూటమిలో చేరారు. 2024 లోక్సభ ఎన్నికలకు ముందు నీతీశ్ కుమార్కు చెందిన జేడీయూ పార్టీలో ఆనంద్ మోహన్ భార్య చేరారు. ఆమె శివహర్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆనంద్ మోహన్ రెండో కుమారుడు అన్షుమన్ ఆనంద్ సిద్ధమవుతున్నారు. ఆనంద్ మోహన్ తన కుమారుడిని ప్రధానమంత్రికి కూడా పరిచయం చేశారు.



**పప్పూ యాదవ్ - సార్థక్ రంజన్ :** బాహుబలి నేత పప్పూ యాదవ్ తొలిసారిగా 1990 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. ఆ తర్వాత 1991, 1996, 1999, 2004, 2014, 2024 ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. ఒకసారి స్వతంత్ర ఎమ్మెల్యేగా, నాలుగుసార్లు స్వతంత్ర ఎంపీగా ఎన్నికయ్యారు. ఆర్జేడీ టికెట్పై ఒకసారి ఎంపీ అయ్యారు. పప్పూ యాదవ్ కొంతకాలం పాటు సొంత పార్టీని నడిపారు. అయితే దాన్ని కాంగ్రెస్లో విలీనం చేసి, కాంగ్రెస్ నాయకుడిగా మారారు. ఇందుకు ప్రతిగా పప్పూ యాదవ్ భార్య రంజిత్ రంజన్కు కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ టికెట్ (సుపాల్ స్థానం) ఇచ్చింది. ఇప్పుడు పప్పూ యాదవ్ కుమారుడు సార్థక్ రంజన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి రెడీ అవుతున్నారు.



**ప్రభునాథ్ సింగ్ - రణధీర్ కుమార్ :** బాహుబలి నేత ప్రభునాథ్ సింగ్ తొలిసారిగా 1985లో ఎమ్మెల్యే అయ్యారు. ఆయన 1998లో సమతా పార్టీ తరఫున మహారాజ్గంజ్ నుంచి ఎంపీ అయ్యారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో జేడీయూ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2013 ఉప ఎన్నికల్లో ఆర్జేడీ టికెట్పై ఎంపీ అయ్యారు. అయితే ఓ కేసులో దోషిగా తేలడంతో, ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని ప్రభునాథ్ సింగ్ కోల్పోయారు. అయితే ఆయన కుమారుడు రణధీర్ కుమార్ సింగ్ రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. ఈయన గతంలో ఆర్జేడీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం జేడీయూలో ఉన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రణధీర్ కుమార్ సింగ్ సిద్ధమవుతున్నారు.

**సునీల్ పాండే - విశాల్ ప్రశాంత్**



బాహుబలి నేత సునీల్ పాండే కుటుంబం చాలా కాలంగా రాజకీయాల్లో ఉంది. సునీల్ పాండే జేడీయూ తరఫున పలు మార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన సోదరుడు హులాస్ పాండే ఎమ్మెల్సీగా వ్యవహరించారు. ప్రస్తుతంహులాస్ పాండే లోక్జనశక్తి పార్టీ (ఎల్జేపీ)లో ఉన్నారు. ఇక సునీల్ పాండే గత సంవత్సరమే బీజేపీలో చేరారు. ఆయన కుమారుడు విశాల్ ప్రశాంత్ సైతం రాజకీయాల్లోకి ప్రవేశించారు. తరారి స్థానానికి జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికలో బీజేపీ తరఫున పోటీ చేసి విశాల్ గెలిచారు. ఈసారి కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పోటీ చేయబోతున్నారు.

## ఎన్నికల బరిలో రాజకీయ కుటుంబాల వారసులు

**లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం**



లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం చాలా కాలం పాటు బిహార్ రాష్ట్రాన్ని పాలించింది. ఆయన భార్య రబ్రీ దేవి, ఇద్దరు కుమారులు తేజస్వి యాదవ్, తేజ్ ప్రతాప్ యాదవ్, కుమార్తెలు మిసా భారతి, రోహిణి రాజకీయాల్లో ఉన్నారు. లాలూ ప్రసాద్ బావమరుదులు సాధు యాదవ్, సుభాష్ యాదవ్ కూడా రాజకీయాల్లో ఉన్నారు. అయితే ఇటీవలే తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ను పార్టీ నుంచి లాలూ బహిష్కరించారు. దీంతో ఇప్పుడు తేజ్ ప్రతాప్ సొంత రాజకీయాలు చేస్తున్నారు. తేజస్వి యాదవ్ ఆర్జేడీలో అగ్రనేతగా ఎదిగారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తేజస్వి, తేజ్ ప్రతాప్ ఇద్దరూ పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు.

**రాంవిల్లాస్ పాశ్వాన్ కుటుంబం**



రాంవిల్లాస్ పాశ్వాన్ కుమారుడు చిరాగ్ పాశ్వాన్ ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఇప్పుడు ఎల్జేపీ పార్టీని ఈయనే నడుపుతున్నారు. రామ్ విలాస్ పాశ్వాన్ సోదరుడు పశుపతి పారస్ రాష్ట్రీయ లోక్జనశక్తి పేరుతో మరో పార్టీని నడుపుతున్నారు. రాంవిలాస్ మేనల్లుడు ప్రిన్స్ పాశ్వాన్, అల్లుడు అరుణ్ భారతి కూడా రాజకీయాల్లో ఉన్నారు. రామ్ విలాస్ పాశ్వాన్ మరణం తరువాత ఎల్జేపీ పార్టీ రెండు భాగాలుగా విడిపోయింది. ఒక భాగాన్ని చిరాగ్, మరో భాగాన్ని పశుపతి నడుపుతున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని చిరాగ్ ప్రకటించారు. రాష్ట్ర రాజకీయాలపై ఆయనకున్న ఆసక్తికి ఈ ప్రకటన నిదర్శనం.



**జితన్ రామ్ మాంఝీ కుటుంబం**

జితన్ రామ్ మాంఝీ ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఈయన గతంలో బిహార్ సీఎంగా సేవలు అందించారు. జితన్ రామ్ మాంఝీ కుమారుడు సంతోష్ మాంఝీ ప్రస్తుతం ఎమ్మెల్సీ హోదాలో మంత్రిగా ఉన్నారు. జితన్ మాంఝీ కోడలు దీపా మాంఝీ, అత్తగారు జ్యోతి మాంఝీ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఆయన కోడలు, అత్తగారు ఈసారి కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈసారి ఈ కుటుంబం నుంచి మరో కొత్త రాజకీయ వారసుడు కూడా ఎంట్రీ ఇస్తాడనే ప్రచారం జరుగుతోంది.



**శకుని చౌదరి కుటుంబం :** ప్రస్తుతం బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న బీజేపీ నేత సామ్రాట్ చౌదరి, శకుని చౌదరి కుమారుడే. ఈయన చాలా కాలం గా రాజకీయాల్లో ఉన్నారు. గతం లో మంత్రిగానూ శకుని చౌదరి సేవలు అందించారు. ఆయన భార్య పార్వతీ దేవి ఎమ్మెల్యే అయ్యారు. శకుని చౌదరి ఇతర కుమారులు కూడా రాజకీయాల్లో ఉన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ లభిస్తే పోటీ చేస్తామని వారు అంటున్నారు.



**నీతీశ్ కుమార్ కుటుంబం :** సీఎం నీతీశ్ కుమార్ మొదటి నుంచీ వారసత్వ రాజకీయాలను వ్యతిరేకిస్తున్నారు. జేడీయూ పార్టీలోనూ ఈ దిశగానే ఆయన నిర్ణయాలు తీసుకుంటారు. అయితే ఇటీవల కాలంలో నీతీశ్ కుమారుడు నిశాంత్ కుమార్ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. దీంతో జేడీయూ పార్టీ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే తమ వారసులకు అసెంబ్లీ టికెట్లు ఇవ్వాలంటూ పలువురు జేడీయూ నేతలు నీతీశ్పై ఒత్తిడిని పెంచుతున్నారు. దీనిపై నీతీశ్ ఎలా స్పందిస్తారో ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఒకవేళ జేడీయూలోని నేతల రాజకీయ వారసులకు అసెంబ్లీ టికెట్లు ఇవ్వకుంటే, వారు ఇతర పార్టీల వైపు చూసే అవకాశాలు లేకపోలేదు.

**కర్పూరి ఠాకూర్ కుటుంబం**



కర్పూరి ఠాకూర్ కుటుంబం బిహార్ రాజకీయాల్లో చాలా ఫేమస్. కర్పూరి ఠాకూర్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు వంటి కీలక పదవులను నిర్వర్తించారు. చాలా కాలం ఎమ్మెల్యేగా ఉన్నారు. అయినప్పటికీ ఆయన జీవితకాలంలో కుటుంబంలోని ఎవరూ రాజకీయాల్లోకి రాలేదు. అయితే కర్పూరి ఠాకూర్ మరణం తరువాత, ఆయన చిన్న కుమారుడు రామ్నాథ్ ఠాకూర్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆయనకు కేంద్ర మంత్రి పదవి కూడా లభించింది. ఇటీవలే కర్పూరి ఠాకూర్ రెండో కుమారుడి కుమార్తె సైతం రాజకీయాల్లోకి వచ్చారు. ఆమె ప్రశాంత్ కిశోర్కు చెందిన జన్ సురాజ్ పార్టీలో చేరారు. టికెట్ లభిస్తే ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆమె అంటున్నారు.

**బాబూ జగ్జీవన్ రామ్ కుటుంబం**



బాబూ జగ్జీవన్ రామ్ పేరు బిహార్తో పాటు యావత్ దేశ రాజకీయాల్లో చాలా ఫేమస్. మాజీ లోక్సభ స్పీకర్, కాంగ్రెస్ నాయకురాలు మీరా కుమార్ మరెవరో కాదు. బాబూ జగ్జీవన్ రామ్ కుమార్తెనే. బాబూ జగ్జీవన్ రామ్ ఫోకస్ అంతా జాతీయ రాజకీయాలపైనే ఉండేది. ఆయన వారసుల రాజకీయ గమనం కూడా అదే దిశగా సాగుతోంది. మీరా కుమార్ కుమారుడు అన్షుల్ రాజకీయాల్లోకి వస్తున్నారు. ఆయన 2024 లోక్సభ ఎన్నికల్లో పాట్నా సాహిబ్ నుంచి పోటీ చేశారు.



**తస్లిముద్దీన్ కుటుంబం :** బిహార్లోని సీమాంచల్ ప్రాంతంలో ఉన్న జిల్లాల్లో ముస్లిం జనాభా చాలా ఎక్కువ. ఆ జిల్లాలపై తస్లిముద్దీన్ కుటుంబానికి మంచి పట్టు ఉంది. తస్లిముద్దీన్ను బిహార్ ప్రజలు సీమాంచల్ గాంధీ అని పిలుస్తుంటారు. ఆయన 1969 నుంచి 1996 మధ్యకాలంలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1989లో ఎంపీ అయ్యారు. 1996, 1998, 2004, 2014లో ఎంపీగా ఎన్నికయ్యారు. అరారియా జిల్లాలోని జోకిహాట్, కిషన్గంజ్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఒకటి కంటే ఎక్కువసార్లు ఎన్నికల్లో గెలిచారు. తొలుత పూర్నియా నుంచి, తదుపరిగా కిషన్గంజ్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. తస్లిముద్దీన్ మరణం తరువాత ఆయన కుమారులు సర్ఫరాజ్ ఆలం, షానవాజ్ ఆలం రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. వారు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు.



**జగన్నాథ్ మిశ్రా కుటుంబం:** జగన్నాథ్ మిశ్రా చాలా కాలంగా బిహార్ రాజకీయాల్లో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈయన బిహార్ ముఖ్యమంత్రి కూడా అయ్యారు. జగన్నాథ్ మిశ్రా అన్నయ్య లలిత్ నారాయణ్ మిశ్రా సైతం కాంగ్రెస్లోనే ఉన్నారు. గతంలో లలిత్ నారాయణ్ మిశ్రా రైల్వే మంత్రి పదవిని పొందారు. లలిత్ నారాయణ్ మిశ్రా కుమారులు విజయ్ కుమార్ మిశ్రా, రిషి మిశ్రా కూడా రాజకీయాల్లో ఉన్నారు. జగన్నాథ్మిశ్రా కుమారుడు నితీశ్ మిశ్రా బిహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఈసారి ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారు.



**అశోక్ చౌదరి కుటుంబం :** అశోక్ చౌదరి తండ్రి మహావీర్ చౌదరి కాంగ్రెస్లో పెద్ద నాయకుడు. అశోక్ చౌదరి చాలా కాలంగా బిహార్ రాజకీయాల్లో ఉన్నారు. ఆయనను నితీశ్ కుమార్ తన ప్రత్యేక మంత్రిగా భావిస్తారు. అశోక్ చౌదరి కుమార్తె శాంభవి చౌదరి ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు.

**జగదానంద్ సింగ్ కుటుంబం :** జగదానంద్ సింగ్ చాలా కాలంగా బిహార్ రాజకీయాల్లో ఉన్నారు. ఆయన కుమారుడు సుధాకర్ సింగ్ ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు. మరో కుమారుడు అజిత్ సింగ్ రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. రామ్గఢ్లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత, ఆయన మళ్లీ ఈసారి అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.







## ప్రభావవంతమైన ఇతర రాజకీయ కుటుంబాలు

మహేశ్వర్ హజారి బిహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఆయన తండ్రి కూడా రాజకీయాల్లో ఉన్నారు. ఇప్పుడు మహేశ్వర్ హజారి కుమారుడు సన్నీ హజారి సైతం రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. టికెట్ లభిస్తే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారు. అయితే గత లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్పై సన్నీ హజారి పోటీ చేసి ఓడిపోయారు. నరేంద్ర సింగ్ చాలా కాలంగా రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. ఆయన కుమారుడు సుమిత్ సింగ్ ప్రస్తుతం బిహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. మరోసారి ఆయన చకై అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. జేడీయూ సీనియర్ నాయకుడు వశిష్ఠ నారాయణ్ సింగ్ తన కొడుకు ప్రశాంత్ కుమార్ అలియాస్ సోను సింగ్కు జేడీయూ అసెంబ్లీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే ఆయన సీఎం నీతీశ్ కుమార్తో మాట్లాడారు. దుమ్రాన్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని ప్రశాంత్ కుమార్ భావిస్తున్నారు. అనుగ్రహ్ నారాయణ్ సిన్హా చాలా కాలం పాటు బిహార్ రాజకీయాల్లో కొనసాగారు. ఆయన కుమారుడు సత్యేంద్ర నారాయణ్ సిన్హా కూడా రాజకీయాల్లో భాగమయ్యారు. సత్యేంద్ర భార్య ఎంపీ అయ్యారు. సత్యేంద్ర కుమారుడు నిఖిల్ కుమార్ తొలుత ఎంపీ అయ్యారు. ఆ తర్వాత ఆయనకు గవర్నర్గా అవకాశం లభించింది.

# సోనీ బేకర్ అంతర్జాతీయ డెబ్యూ




ఇంగ్లండ్ క్రికెట్ జట్టు స్వదేశంలో సౌతాఫ్రికా తో పరిమిత ఓవర్ల సిరీస్లకు సిద్ధమైంది. ప్రొటిస్ జట్టుతో సెప్టెంబరు 2- 14 మధ్య మూడు వన్డే, మూడు టీ20 మ్యాచ్లు ఆడనుంది. ఇందులో భాగంగా తొలుత వన్డే సిరీస్ జరుగనుంది.

**అనక్యాప్డ్ ప్లేయర్కు చోటు :** ఈ క్రమంలో లీడ్స్ లోని హెడింగ్లీ మైదానంలో మంగళవారం జరిగే తొలి వన్డేకు ఇంగ్లండ్ తమ తుదిజట్టును ప్రకటించింది. హ్యారీ బ్రూక్ సారథ్యంలోని ఈ ప్లేయింగ్ ఎలెవన్లో హాంప్షైర్ యువ కెరటం సోనీ బేకర్కు చోటు దక్కింది. దీంతో 22 ఏళ్ల ఈ ఫాస్ట్ బౌలర్ అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టడం ఖరారైంది. కాగా ది హండ్రెడ్ లీగ్లో సోనీ బేకర్ మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. తొమ్మిది వికెట్లతో ఈ లీగ్లో సత్తా చాటాడు.ఇక లిస్ట్-ఎ క్రికెట్లో సోనీ బేకర్కు మంచి రికార్డే ఉంది. ఇప్పటి వరకు అతడు 24 వికెట్లు పడగొట్టాడు. ఇక ఇప్పుడు.. సౌతాఫ్రికాతో తొలి వన్డేకు ఇంగ్లండ్ పేస్ దళంలో జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్తో సోనీ బేకర్ భాగం కానున్నాడు.ఇదిలా ఉంటే.. జేమీ స్మిత్, బెన్ డకెట్ ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ఆరంభించనుండగా.. మూడో స్థానంలో టెస్టు దిగ్గజం జో రూట్.. నాలుగో స్థానంలో కెప్టెన్ బ్రూక్ బ్యాటింగ్ చేయనున్నాడు. ఇక మాజీ కెప్టెన్ జోస్ బట్లర్తో జేకబ్ బెతెల్ కూడా జట్టులో స్థానం దక్కించుకోగా.. స్పిన్ ఆల్రౌండర్ విల్ జాక్స్ ఏడో స్థానంలో బరిలోకి దిగనున్నాడు.

**వరల్డ్క్లాస్ బ్యాటర్లకు బౌల్ చేసి..**

ది హండ్రెడ్ లీగ్లో మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టుకు సోనీ బేకర్ ప్రాతినిథ్య వహించాడు. గంటకు 145 కిలోమీటర్ల గంటకు 145 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బౌలింగ్ చేసిన అతడు.. కేన్ విలియమ్సన్, డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, జానీ బెయిర్ స్టో వంటి ప్రపంచస్థాయి బ్యాటర్లను కూడా భయపెట్టాడు.ఈ క్రమంలో హ్యారీ బ్రూక్ దృష్టిని ఆకర్షించిన ఈ హాంప్షైర్ బౌలర్.. ఏకంగా జాతీయ జట్టు సెలక్టర్ల నుంచి పిలుపువేగంతో నిలకడగా బౌలింగ్ చేసిన అతడు.. కేన్ విలియమ్సన్, డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, జానీ బెయిర్ స్టో వంటి ప్రపంచస్థాయి బ్యాటర్లను కూడా భయపెట్టాడు.ఈ క్రమంలో హ్యారీ బ్రూక్ దృష్టిని ఆకర్షించిన ఈ హాంప్షైర్ బౌలర్ ఏకంగా జాతీయ జట్టు.

**సెలక్టర్ల నుంచి పిలుపు అందుకోవడమే గాక..** తుదిజట్టులోనూ చోటు సంపాదించుకున్నాడు.సౌతాఫ్రికాతో వన్డేలకు ఈ క్రమంలో లీడ్స్ లోని హెడింగ్లీ మైదానంలో మంగళవారం జరిగే తొలి వన్డేకు ఇంగ్లండ్ తమ తుదిజట్టును ప్రకటించింది. హ్యారీ బ్రూక్ సారథ్యంలోని ఈ ప్లేయింగ్ ఎలెవన్లో హాంప్షైర్ యువ కెరటం సోనీ బేకర్కు చోటు దక్కింది. దీంతో 22 ఏళ్ల ఈ ఫాస్ట్ బౌలర్ అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టడం ఖరారైంది. కాగా ది హండ్రెడ్ లీగ్లో సోనీ బేకర్ మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. తొమ్మిది వికెట్లతో ఈ లీగ్లో సత్తా చాటాడు.ఇక లిస్ట్-ఎ క్రికెట్లో సోనీ బేకర్కు మంచి రికార్డే ఉంది. ఇప్పటి వరకు అతడు 24 వికెట్లు పడగొట్టాడు. ఇక ఇప్పుడు.. సౌతాఫ్రికాతో తొలి వన్డేకు ఇంగ్లండ్ పేస్ దళంలో జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్తో సోనీ బేకర్ భాగం కానున్నాడు.ఇదిలా ఉంటే.. జేమీ స్మిత్, బెన్ డకెట్ ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ఆరంభించనుండగా.. మూడో స్థానంలో టెస్టు దిగ్గజం జో రూట్.. నాలుగో స్థానంలో కెప్టెన్ బ్రూక్ బ్యాటింగ్ చేయనున్నాడు. ఇక మాజీ కెప్టెన్ జోస్ బట్లర్తో జేకబ్ బెతెల్ కూడా జట్టులో స్థానం దక్కించుకోగా.. స్పిన్ ఆల్రౌండర్ విల్ జాక్స్ ఏడో స్థానంలో బరిలోకి దిగనున్నాడు.హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, సోనీ బేకర్, టామ్ బాంటన్, జేకబ్ బేతెల్, జోస్ బట్లర్, బ్రైడన్ కార్స్, బెన్ డకెట్, విల్ జాక్స్, సకీబ్ మహమూద్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, జో రూట్, జేమీ స్మిత్.సౌతాఫ్రికాతో తొలి వన్డేకు ఇంగ్లండ్ తుదిజట్టు జేమీ స్మిత్, బెన్ డకెట్, జో రూట్, హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జోస్ బట్లర్, జేకబ్ బెతెల్, విల్ జాక్స్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, సోనీ బేకర్.

# సౌత్ జోన్ కొత్త కెప్టెన్ అజారుద్దీన్



టీమిండియా స్టార్ బ్యాటర్ తిలక్ వర్మకీలక టోర్నమెంట్ నుంచి తప్పుకొన్నాడు. దేశీ రెడ్బాల్ టోర్నీ దులిప్ ట్రోఫీ 2025 నుంచి అతడు విరమించుకున్నాడు. కాగా సౌత్ జోన్ కెప్టెన్గా ఎంపికైన ఈ హైదరాబాదీ.. జాతీయ జట్టు విధులతో బిజీ కానున్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాడు.కాగా దులిప్ ట్రోఫీ తాజా ఎడిషన్లో సౌత్ జోన్ నేరుగా సెమీ ఫైనల్కు అర్హత సాధించింది. సెప్టెంబరు 4- 7 వరకు నార్త్ జోన్తో మ్యాచ్ ఆడనుంది. కాగా.. సౌత్ జోన్ జట్టుకు కెప్టెన్గా తిలక్ వర్మ ఎంపికయ్యాడు. అయితే, ఆ తర్వాత ఆసియా కప్-2025 టోర్నీకి ప్రకటించిన భారత జట్టులోనూ తిలక్ స్థానం సంపాదించాడు.

**ఆసియా కప్ కోసం..**

ఈసారి టీ20 ఫార్మాట్లో జరిగే ఈ మెగా టోర్నీ సెప్టెంబరు 9- 28 వరకు జరుగనుంది. ఈ ఖండాంతర ఈవెంట్కు సన్నద్ధమయ్యే క్రమంలో తిలక్ వర్మ.. సౌత్ జోన్ జట్టుకు దూరమయ్యాడు. కాగా ఐపీఎల్లో ముంబై ఇండియన్స్ తరఫున సత్తా చాటి టీమిండియాలోకి వచ్చిన తిలక్ వర్మ.. భారత టీ20 జట్టులో కీలక సభ్యుడిగా మారాడు.సౌతాఫ్రికా పర్యటనలో ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ వరుస సెంచరీలతో దుమ్మురేపాడు. ఇక చివరగా స్వదేశంలో ఫిబ్రవరిలో ఇంగ్లండ్తో జరిగిన టీ20 సిరీస్లో ఆడిన తిలక్.. ఆ తర్వాత ఇంగ్లండ్ కౌంటీల్లో భాగమయ్యాడు. అనంతరం దులిప్ ట్రోఫీ టోర్నీకి అతడు అందుబాటులోకి వచ్చాడు. కెప్టెన్గా అతడు.. జట్టులోకి గుంటూరు కుర్రాడు అయితే, దులిప్ ట్రోఫీ తొలి సెమీస్.. ఆసియా కప్ టోర్నీ ఆరంభానికి మధ్య కాల వ్యవధి తక్కువగా ఉండటంతో ఈ దేశీ టోర్నీకి తిలక్ వర్మ దూరంకాక తప్పలేదు. అతడితో పాటు.. చెన్నైకి చెందిన సాయి కిశోర్ కూడా సౌత్ జోన్ జట్టుకు దూరమయ్యాడు.ఈ క్రమంలో వీరిద్దరి స్థానంలో పుదుచ్చేరికి చెందిన అంకిత్ శర్మ, ఆంధ్ర క్రికెటర్, గుంటూరుకు చెందిన షేక్ రషీద్ సౌత్ జోన్ తరఫున దులిప్ ట్రోఫీలో సెమీస్ ఆడే సౌత్ జోన్ జట్టులోకి వచ్చారు. ఇక కెప్టెన్గా కేరళకు చెందిన వికెట్కీపర్ బ్యాటర్ మొహమ్మద్ అజారుద్దీన్ తిలక్ వర్మ స్థానాన్ని భర్తీ చేయనున్నాడు. అతడి డిప్యూటీగా తమిళనాడు వికెట్ కీపర్ బ్యాటర్ ఎన్. జగదీశన్ వ్యవహరించనున్నాడు.దులిప్ ట్రోఫీ-2025: సౌత్ జోన్ జట్టు మొహమ్మద్ అజారుద్దీన్ (కెప్టెన్, వికెట్ కీపర్), తన్మయ్ అగర్వాల్, షేక్ రషీద్, దేవ్దత్ పడిక్కల్, మోహిత్ కాలే, సల్మాన్ నిజార్, ఎన్.జగదీశన్ (వికెట్ కీపర్), టి. విజయ్, అంకిత్ శర్మ, తనయ్ త్యాగరాజన్, వైశాక్ విజయ్కుమార్, ఎండీ నిదీశ్, రిక్కీ భుయ్, బాసిల్ ఎన్పీ, గుర్జప్నీత్ సింగ్, స్నేహల్ కౌతంకర్.

# పెగూలా క్వార్టర్స్‌లోకి, జ్వెరెవ్ షాక్‌తో ఔట్

యుఎస్ ఓపెన్లో స్థానిక క్రీడాకారిణి జెస్సికా పెగులా జోరు కొనసాగుతోంది. మహిళల సింగిల్స్లో ఈ నాలుగో సీడ్ ప్లేయర్ క్వార్టర్ఫైనల్లోకి ప్రవేశించింది. ఆదివారం ప్రిక్వార్టర్స్లో ఆమె 6-1, 6-2తో ఆన్ లి (అమెరికా)ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్లో పెగులా దూకుడు ముందు ఆన్ లి ఏమాత్రం నిలవలేకపోయింది. తొలి సెట్ ఆరంభంలోనే బ్రేక్ సాధించిన పెగులా.. 3-0తో ఆధిక్యంలో నిలిచింది. అదే జోరుతో తేలిగ్గా సెట్ గెలుచుకుంది. రెండో సెట్లోనూ పెగులా దూకుడు తగ్గలేదు. మెరుపు విన్నర్లతో 4-1తో నిలిచిన ఈ అమెరికా అమ్మాయి.. ఆపై సెట్తో పాటు మ్యాచ్ను కైవసం చేసుకుంది. మ్యాచ్లో ఆరుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసిన పెగులా.. 2 ఏస్లు, 12 విన్నర్లు కొట్టింది. టైటిల్ ఫేవరెట్ ఇగా స్వైటెక్ ప్రిక్వార్టర్స్ చేరింది. మూడో రౌండ్లో ఈ రెండోసీడ్ ప్లేయర్ 7-6 (7-2), 6-4తో కలిన్స్కయా (రష్యా)ను ఓడించింది. తొలి సెట్లో 1-5తో వెనుకబడిన స్థితి నుంచి స్వైటెక్ గొప్పగా పుంజుకుంది. తర్వాతి ఆరు గేమ్లలో అయిదింటిని గెలుచుకుని సెట్ను టైబ్రేకర్కు మళ్లించింది. టైబ్రేకర్లో సర్వీసుల్లో రాణించి సెట్ను సొంతం చేసుకుంది. అదే జోరును రెండో సెట్లోనూ కొనసాగించిన స్వైటెక్ సెట్తో పాటు మ్యాచ్ను సొంతం చేసుకుంది. మాజీ ఛాంపియన్ ఒసాకా (జపాన్) ప్రిక్వార్టర్స్ చేరింది. ఆమె 6-0, 4-6, 6-3తో కసత్కినా (ఆస్ట్రేలియా)ను ఇంటిముఖం పట్టించింది. ప్రిక్వార్టర్స్లో కొకో గాఫ్తో ఒసాకా అమీతుమీ తేల్చుకోనుంది. ఎనిమిదో సీడ్ అనిసిమోవా (అమెరికా) 6-4, 4-6, 6-2తో క్రిస్టియన్ (రొమేనియా)పై, హడాడ్ మలా (బ్రెజిల్) 6-1, 6-2తో సకారి (గ్రీస్)పై, అలెగ్జాండ్రోవా (రష్యా) 6-0, 6-1తో సిగ్మండ్ (జర్మనీ)పై నెగ్గి ప్రిక్వార్టర్స్ చేరారు. జ్వెరెవ్కు షాక్: జర్మనీ స్టార్ అలెగ్జాండర్ జ్వెరెవ్కు షాక్ తగిలింది. ఈ మూడో సీడ్ ప్లేయర్ టోర్నీ నుంచి నిష్క్రమించాడు. పురుషుల సింగిల్స్ మూడో రౌండ్లో జ్వెరెవ్ 6-4 6-7 (7-9), 4-6, 4-6తో ఫెలిక్స్ అలియాసిమ్ (కెనడా) చేతిలో కంగుతిన్నాడు. తొలి సెట్ గెలిచి జోరు మీద కనిపించిన జ్వెరెవ్ తర్వాత తడబడ్డాడు. అనవసర తప్పిదాలతో ప్రత్యర్థికి పుంజుకునే అవకాశం ఇచ్చాడు. దీంతో వరుసగా మూడు సెట్లు నెగ్గిన అలియాసిమ్.. జ్వెరెవ్ను ఓడించి ముందంజ వేశాడు. మ్యాచ్లో అతడు 10 ఏస్లతో పాటు 50 విన్నర్లు కొట్టాడు. టాప్ సీడ్ యానిక్ సినర్ (ఇటలీ) ప్రిక్వార్టర్స్లోకి ప్రవేశించాడు. అతడు 5-7, 6-4, 6-3, 6-3తో షపొవ్లోవ్ (కెనడా) పోరాటానికి తెరదించాడు. తొలి సెట్లో మాత్రమే సినర్ తడబడ్డాడు. తర్వాత ఆటంతా అతడిదే. ఈ మ్యాచ్లో సినర్ ఆరుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేశాడు. బబ్లిక్ (కజకిస్థాన్)



7-6 (7-5), 6-7 (4-7), 6-3, 6-7 (5-7), 6-1తో టామీ పాల్ (అమెరికా)పై, రుబ్లెవ్ (రష్యా) 2-6, 6-4, 6-3, 4-6, 6-3తో వాంగ్ (హాంకాంగ్)పై, మునార్ (స్పెయిన్) 6-1, 6-4, 6-4తో బెర్గ్స్ (జర్మనీ)పై నెగ్గారు.యుకి జోడీ శుభారంభం: పురుషుల డబుల్స్లో యుకి బాంబ్రి-మైకేల్ వీనస్ జోడీ శుభారంభం చేసింది. తొలి రౌండ్లో యుకి ద్వయం 6-0, 6-3తో గిరాన్-తియాన్ (అమెరికా) జంటను చిత్తు చేసింది. మహిళల డబుల్స్లో అమెరికా వెటరన్ స్టార్ వీనస్ విలియమ్స్ జోరు కొనసాగిస్తోంది. వీనస్-లెలా ఫెర్నాండెజ్ (కెనడా) జంట 7-6 (7-1), 6-1తో ఇకెరి (నార్వే)-హొజుమి (జపాన్) జోడీని ఓడించింది. చెల్లెలు సెరెనాతో కలిసి 14 మహిళల డబుల్స్ టైటిళ్లు నెగ్గిన వీనస్కు.. ఈ విభాగంలో కొత్త భాగస్వామితో జత కట్టడం ఇదే తొలిసారి.

# సాత్విక్-చిరాగ్ కాంస్యంతో సెమీస్ ముగింపు




పారిస్: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ సెమీఫైనల్లో ఆద్యంతం ఒకే రకమైన దూకుడును కనబర్చలేకపోయామని... నిర్ణాయక మూడో గేమ్లో ప్రత్యర్థి జోడీకి సులువుగా పాయింట్లు ఇచ్చామని... పురుషుల డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి (భారత్) జంట వివరించింది. ఈ మెగా ఈవెంట్ పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో సాత్విక్-చిరాగ్ ద్వయం 67 నిమిషాల్లో 19-21, 21-18, 12-21తో చెన్ బో యాంగ్-లియు యి (చైనా) జంట చేతిలో ఓడిపోయి కాంస్య పతకాన్ని దక్కించుకుంది. ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ చరిత్రలో సాత్విక్-చిరాగ్ జోడీకిది రెండో పతకం కావడం విశేషం. 2022 ప్రపంచ చాంపియన్షిప్లోనూ ఈ జంట కాంస్య పతకాన్ని గెల్చుకుంది. 'సెమీఫైనల్లో శుభారంభం లభించలేదు. ఒక లయను దొరకబుచ్చుకోలేకపోయాం. మూడో గేమ్లో సులువుగా పాయింట్లు ఇచ్చేశాం. కీలకదశలో కాస్త చాకచక్యంగా ఆడాల్సింది. అయితే చైనా జోడీ అద్భుతంగా ఆడింది. మూడు గేముల్లోనూ ఆ జంట సర్వీస్ బాగా చేసింది' అని చిరాగ్ వ్యాఖ్యానించాడు. 'చైనా జోడీ పూర్తి విశ్వాసంతో ఆడింది. ఆరంభ మ్యాచ్లో మేము ఇలాగే ఆడాం. చైనా ఆటగాళ్లు మ్యాచ్ను ఆద్యంతం ఆస్వాదించారు. తొలి గేమ్లో మేము 12-7తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ చైనా ద్వయం ఆందోళన చెందకుండా సహజశైలిలో ఆడి మాపై ఒత్తిడి పెంచింది. మ్యాచ్లో అడపాదడపా మేము మెరిపించాం. కీలక మ్యాచ్లో ఆత్మవిశ్వాసం, మానసిక దృఢత్వం కూడా ముఖ్యం' అని సాత్విక్ తెలిపాడు. ఆదివారం ముగిసిన ఈ టోర్నీలో పురుషుల సింగిల్స్లో షి యుకి (చైనా), మహిళల సింగిల్స్లో అకానె యామగుచి (జపాన్) విజేతలుగా నిలిచారు.

# అలెక్స్ హేల్స్ సరికొత్త చరిత్ర




టీ20 ఫార్మాట్లో ఇంగ్లండ్ స్టార్ అలెక్స్ హేల్స్ సరికొత్త చరిత్ర లిఖించాడు. పొట్టి క్రికెట్లో అత్యధిక పరుగులు సాధించిన.. తొలి వెస్టిండేతర ఆటగాడిగా నిలిచాడు. ఓవరాల్గా టీ20లలో అత్యధిక పరుగుల వీరుల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు.కాగా అంతర్జాతీయ క్రికెట్కు రెండేళ్ల క్రితమే వీడ్కోలు పలికిన అలెక్స్ హేల్స్.. ఫ్రాంఛైజీ క్రికెట్లో మాత్రం కొనసాగుతున్నాడు. ఈ కుడిచేతి వాటం బ్యాటర్ ప్రస్తుతం కరేబియన్ ప్రీమియర్ లీగ్ 2025తో బిజీగా ఉన్నాడు. ఈ టీ20 లీగ్లో నికోలస్ పూరన్ కెప్టెన్సీలోని ట్రిన్బాగో నైట్ రైడర్స్కు హేల్స్ ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. **43 బంతుల్లోనే :** ఈ క్రమంలో గయానా అమెజాన్ వారియర్స్తో ఆదివారం జరిగిన మ్యాచ్లో నైట్ రైడర్స్ ఓపెనింగ్ బ్యాటర్ అలెక్స్ హేల్స్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. పరుగులు ఉన్నాయి. ఇక వెస్టిండీస్ దిగ్గజం, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ 14562 పరుగులతో.. పొట్టి ఫార్మాట్లో అత్యధిక పరుగుల వీరుడిగా ఉండగా.. హేల్స్ అతడి తర్వాతి స్థానాన్ని ఆక్రమించాడు. మరోవైపు.. కేవలం 43 బంతుల్లోనే మూడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 74 పరుగులు సాధించాడు. హేల్స్తో పాటు మరో ఓపెనర్ కొలిన్ మున్రో అర్ధ శతకం (30 బంతుల్లో 52)తో రాణించగా.. పొట్టి క్రికెట్లో అత్యధిక పరుగులు సాధించిన.. తొలి వెస్టిండేతర ఆటగాడిగా నిలిచాడు. ఓవరాల్గా టీ20లలో అత్యధిక పరుగుల వీరుల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు.కాగా అంతర్జాతీయ క్రికెట్కు రెండేళ్ల క్రితమే వీడ్కోలు పలికిన అలెక్స్ హేల్స్.. ఫ్రాంఛైజీ క్రికెట్లో మాత్రం కొనసాగుతున్నాడు. ఈ కుడిచేతి వాటం బ్యాటర్ ప్రస్తుతం కరేబియన్ ప్రీమియర్ లీగ్ 2025తో బిజీగా ఉన్నాడు.ఆండ్రీ రసెల్ 14 బంతుల్లో 27 పరుగులతో అజేయంగా నిలిచాడు.ఈ ముగ్గురి అద్భుత ఆట తీరు కారణంగా.. గయానా విధించిన లక్ష్యాన్ని 164 పరుగుల లక్ష్యాన్ని నైట్ రైడర్స్ 17.2 ఓవర్లలోనే ఛేదించింది. ఆరు వికెట్ల తేడాతో గయానాపై విజయం సాధించి.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని దక్కించుకుంది.

**ప్రపంచంలోనే రెండో ప్లేయర్గా :** ఇదిలా ఉంటే.. గయానా అమెజాన్ వారియర్స్తో మ్యాచ్ సందర్భంగా మెరుపు హాఫ్ సెంచరీ సాధించిన అలెక్స్ హేల్స్.. టీ20 క్రికెట్లో పద్నాలుగు వేల పరుగుల మైలురాయిని దాటేశాడు. ప్రస్తుతం అతడి ఖాతాలో 14024 పరుగులు ఉన్నాయి. ఇక వెస్టిండీస్ దిగ్గజం, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ 14562 పరుగులతో.. పొట్టి ఫార్మాట్లో అత్యధిక పరుగుల వీరుడిగా ఉండగా.. హేల్స్ అతడి తర్వాతి స్థానాన్ని ఆక్రమించాడు. మరోవైపు.. మూడో స్థానంలో మరో విండీస్ లెజెండ్ కీరన్ పొలార్డ్ (14012 పరుగులు)ఉన్నాడు.కాగా 36 ఏళ్ల అలెక్స్ హేల్స్.. 2011- 2022 వరకు ఇంగ్లండ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు. మొత్తంగా 70 వన్డేలు, 75 టీ20లు, 11 టెస్టుల్లో ఇంగ్లండ్కు ప్రాతినిథ్యం వహించిన హేల్స్.. ఆయా ఫార్మాట్లలో 2419.. 2074.. 573 పరుగులు సాధించాడు. 2022లో ఇంగ్లండ్ టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత ఇంటర్నేషనల్ క్రికెట్కు వీడ్కోలు పలికాడు.

# ధోనీ మెంటార్ ఆఫర్‌పై మనోజ్ తివారీ కామెంట్ వైరల్




'భారత అత్యంత విజయవతమైన సారథి ఎంఎస్ ధోనీ ని మెంటార్గా నియమించుకొనేందుకు బీసీసీఐ ఆసక్తి చూపిస్తుంది'.. ఇదీ తాజాగా వైరల్ అయిన వార్త. గతంలోనూ కొన్ని రోజులపాటు మెంటార్గా ధోనీ వ్యవహరించిన సంగతి తెలిసిందే. దీంతో మరోసారి అతడికే ఆ బాధ్యతలు అప్పగించాలనేది బీసీసీఐ ఆలోచన అన్నట్లుగా కథనాలు వచ్చాయి. మరి ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఏమంటాడో కూడా ఆసక్తికరమే. ఇలాంటి సమయంలో భారత మాజీ ఆటగాడు మనోజ్ తివారీ చేసిన కామెంట్లు వైరల్గా మారాయి. అసలు ధోనీ ఫోన్ అయినా ఎత్తుతాడా? అంటూ మనోజ్ వ్యాఖ్యానించాడు. "కాలమే సమాధానం చెబుతుంది. ధోనీకి బీసీసీఐ ఆఫర్ ఇవ్వాలని అనుకున్నా సరే.. కనీసం అతడు ఫోన్ అయినా లిఫ్ట్ చేస్తాడా? అనేది నా అనుమానం. ఎందుకంటే ఫోన్లో అతడిని కలవడం చాలా కష్టం. ధోనీ నుంచి మెసేజ్ రూపంలో రిప్లయ్ రావడం కూడా అరుదే. ఈ విషయాన్ని కొత్తగా నేను చెప్పడం లేదు. ఇప్పటికే చాలామంది ప్లేయర్లు ఆయా సందర్భాల్లో చెప్పారు. అసలు మెసేజ్లు కూడా అతడు చదువుతాడో?లేదో కూడా తెలియదు" అని తివారీ తెలిపాడు.

**జట్టుకు చాలా ప్రయోజనం :** "ఫస్ట్ ధోనీ ఆఫర్ను ఓకే అనడంపై ఇప్పుడే అంచనా వేయలేం. అయితే, మెంటార్గా వస్తే మాత్రం టీమ్ఇండియాకు చాలా బెనిఫిట్. అతడి కెప్టెన్సీ అనుభవం, వ్యూహాలను అమలు చేయడంలో చురుకుదనం మేలు చేస్తాయి. ఇప్పుడున్న క్రికెటర్లతోపాటు రాబోయే యువ ఆటగాళ్లూ అతడికి గౌరవం ఇస్తారు. గౌతమ్ గంభీర్ - ధోనీ కలిసి పనిచేయడం కూడా చూడదగ్గదే. జట్టు మరింత పదునుగా మారే అవకాశం ఉంది" అని మనోజ్ తివారీ వ్యాఖ్యానించాడు.

# బేయర్న్ వేసవి బదిలీలు విఫలమై, లెవర్కుసేన్ సంక్లిష్టం

వేసవి బదిలీ కాలం చివరి రోజు సోమవారం స్టార్ ఫార్వర్డ్ హ్యారీ కేన్ కోసం బేయర్న్ మ్యూనిచ్ అన్వేషణ కొనసాగుతోంది. సెనెగల్ ఫార్వర్డ్ నికోలస్ జాక్సన్ను చెల్సియా నుంచి రుణంపై సంతకం చేయడానికి బేయర్న్ చేసిన ప్రయత్నాలు ఆదివారం ఆలస్యంగా విఫలమయ్యాయి, అతని సహచరుడు లియామ్ డెలాప్కు గాయం కారణంగా ఒప్పందంపై పునరాలోచన చేయాల్సి వచ్చింది. క్లబ్లు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం, కానీ శనివారం డెలాప్ గాయం కార్యకలాపాలను నిలిపివేసింది.ఐండ్హోవెన్ నుండి మాలిక్ టిల్మాన్ మరియు హెర్తా బెర్లిన్ నుండి ఇబ్రహీం మాజా వంటి అనేక మంది ఆశాజనక యువ ఆటగాళ్లను నియమించారు, అదే సమయంలో అనుభవం కోసం రియల్ మాడ్రిడ్ నుండి లూకాస్ వాజ్క్వెజ్ వంటి వారిని కూడా నియమించుకున్నారు.అయితే, లెవర్కుసేన్ యొక్క మొదటి రెండు బుండెస్లిగా ఆటలలో దేనినీ గెలవడంలో విఫలమైన తర్వాత కొత్త కోచ్ ఎరిక్ టెన్ హాగ్ భవిష్యత్తు ఇప్పటికే సందేహంలో పడింది.న్యూకాజిల్ చేతిలో వోల్టెమేడ్, సౌదీ క్లబ్ అల్-అహ్లీ చేతిలో ఎంజో మిల్లోట్, గాయం కారణంగా జర్మనీ ఫార్వర్డ్ డెనిజ్ ఉండవ్ ఓడిపోయిన తర్వాత, స్టట్గార్ట్ జెంక్ నుండి దక్షిణ కొరియా ఫార్వర్డ్ ఓహ్ ఆటగాడిని లండన్కు తిరిగి రావాలని కోరిన చెల్సియా శాశ్వత మార్పును మాత్రమే పరిశీలిస్తుంది మరియు బేయర్న్ రుణం కోసం పట్టుబట్టింది. వారు ఒప్పందం కుదుర్చుకోలేకపోయారు. లివర్పూల్ నుండి లూయిస్ డియాజ్ రాక తర్వాత పెద్ద మొత్తంలో సంతకాలు జరగకుండా, మిగిలిన బదిలీ విండోకు మాత్రమే క్లబ్ రుణ ఒప్పందాలు చేసుకోవాలని బేయర్న్ పవర్ బ్రోకర్ ఉలి హోనెష్ గత నెలలో అన్నారు. కింగ్స్లీ కోమన్ మరియు లెరాయ్ సానే నిష్క్రమణలకు గురైనప్పటికీ ఇది జరిగింది. వేసవిలో జర్మనీ ఆటగాళ్ళు నిక్ వోల్టెమేడ్ లేదా ఫ్లోరియన్ విర్ట్జ్ను స్టట్గార్ట్ మరియు బేయర్ లెవెర్కుసేన్లకు సంతకం చేయడంలో విఫలమైన తర్వాత జట్టును బలోపేతం చేయడానికి బేయర్న్ క్రీడల బోర్డు సభ్యుడు మాక్స్ ఎబెర్ల్ చేసిన ప్రయత్నాలను ఇది క్లిష్టతరం చేసింది.డయాజ్ కాకుండా, బదిలీ వ్యవధిలో బేయర్న్ యొక్క ఏకైక ముఖ్యమైన బలోపేతం జోనాథన్ తా లెవెర్కుసేన్ నుండి ఉచిత బదిలీపై రావడం.జాక్సన్ను చెల్సియా నుంచి రుణంపై సంతకం చేయడానికి బేయర్న్ చేసిన ప్రయత్నాలు ఆదివారం ఆలస్యంగా విఫలమయ్యాయి, బేయర్న్ అట్లాంటా యొక్క అడెమోలా లుక్మాన్ లేదా లీప్జిగ్ యొక్క లోయిస్ ఒపెండాపై దృష్టి సారించిందని మీడియా నివేదికలు సూచించాయి, అయితే రెండోది జువెంటస్కు వెళ్లడానికి సిద్ధంగా ఉందని నివేదించబడింది.స్టార్ కోచ్ జాబి అలోన్సో రియల్ మాడ్రిడ్కి తిరిగి వచ్చిన తర్వాత లెవెర్కుసేన్కు ఇది సంక్షోభాల వేసవి. విర్ట్జ్ బేయర్న్ కు బదులుగా లివర్పూల్ కు మారాడు మరియు అతని తర్వాత 2024 బుండెస్లిగా విజేత జట్టు నుండి గ్రానిట్ ఝాకా, జెరెమీ ఫ్రింపాంగ్, అమైన్ అడ్లి మరియు తాహ్ వంటి ఇతర కీలక ఆటగాళ్ళు వచ్చారు. పియరో హింకాపీ ఆర్సెనల్ కు వెళ్లాలని భావించారు.లెవర్కుసేన్ క్రీడా డైరెక్టర్ సైమన్ రోల్ఫెస్ వారి స్థానంలో మొరాకో నుండి మొరాకో వింగర్ ఎలిస్సే బెన్ సెగిర్, సెవిల్లా నుండి



లోయిక్ బాడే, ఐండ్హోవెన్ నుండి మాలిక్ టిల్మాన్ మరియు హెర్తా బెర్లిన్ నుండి ఇబ్రహీం మాజా వంటి అనేక మంది ఆశాజనక యువ ఆటగాళ్లను నియమించారు, అదే సమయంలో అనుభవం కోసం రియల్ మాడ్రిడ్ నుండి లూకాస్ వాజ్క్వెజ్ వంటి వారిని కూడా నియమించుకున్నారు.అయితే, లెవర్కుసేన్ యొక్క మొదటి రెండు బుండెస్లిగా ఆటలలో దేనినీ గెలవడంలో విఫలమైన తర్వాత కొత్త కోచ్ ఎరిక్ టెన్ హాగ్ భవిష్యత్తు ఇప్పటికే సందేహంలో పడింది.న్యూకాజిల్ చేతిలో వోల్టెమేడ్, సౌదీ క్లబ్ అల్-అహ్లీ చేతిలో ఎంజో మిల్లోట్, గాయం కారణంగా జర్మనీ ఫార్వర్డ్ డెనిజ్ ఉండవ్ ఓడిపోయిన తర్వాత, స్టట్గార్ట్ జెంక్ నుండి దక్షిణ కొరియా ఫార్వర్డ్ ఓహ్ హైయోన్-గ్యు మరియు లీసెస్టర్ సిటీ నుండి మొరాకో అటాకింగ్ మిడ్ఫీల్డర్ బిలాల్ ఎల్ ఖన్నౌస్లను నియమించుకునే పనిలో ఉన్నట్లు సమాచారం.

# యు ముంబా, బెంగాల్ వారియర్స్ విజయం



విశాఖ స్పోర్ట్స్: ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్లో యు ముంబా ఆఖర్లో పుంజుకొని తమిళ్ తలైవాస్కు షాక్ ఇచ్చింది. మాజీ చాంపియన్ యు ముంబా 36-33 పాయింట్ల తేడాతో తలైవాస్ను ఓడించి ఈ లీగ్లో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. యు ముంబా రెయిడర్ అజిత్ చౌహాన్ 9, ఆల్రౌండర్ అనిల్ 8 పాయింట్లు సాధించారు. డిఫెండర్లలో లోకేశ్, రింకూ చెరో 4 పాయింట్లు స్కోరు చేశారు. తమిళ్ రెయిడర్ అర్జున్ దేశ్వాల్ 18 సార్లు కూతకెళ్లి 12 పాయింట్లు తెచ్చిపెట్టాడు. మిగతా వారిలో కెప్టెన్ పవన్ సెహ్రావత్ 7, డిఫెండర్లు నితీశ్ కుమార్, హిమాన్షు చెరో 4 పాయింట్లు చేశారు. అనంతరం జరిగిన రెండో మ్యాచ్లో డిఫెండింగ్ చాంపియన్ హరియాణా స్టీలర్స్కు బెంగాల్ వారియర్స్ చేతిలో చుక్కెదురైంది. కెప్టెన్ దేవాంక్ (21) రెయిడింగ్లో చెలరేగడంతో 2019 చాంపియన్ బెంగాల్ 54%-%44తో హరియాణా స్టీలర్స్పై విజయం సాధించింది. వారియర్స్ జట్టులో దేవాంక్తో పాటు మరో రెయిడర్ మన్ప్రీత్ (13) అదరగొట్టాడు. స్టీలర్స్ జట్టులో రెయిడర్లు శివమ్ పటారే (17), వినయ్ (13) రాణించారు. నేడు జరిగే మ్యాచ్లో పట్నా పైరేట్స్తో యూపీ యోధాస్, పుణేరి పల్టన్తో గుజరాత్ జెయింట్స్ తలపడతాయి.

సూర్య
విజయవాడ
మంగళవారం
2 సెప్టెంబర్ 2025
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా


## ‘మదరాసి’ సాలిడ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్
## యాక్షన్ సీక్వెన్స్ లు క్రేజీగా వుంటాయి - శివకార్తికేయన్



శివకార్తికేయన్ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ ‘మదరాసి’, ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక వెంచర్ ఇప్పటికే టీజర్, ట్రైలర్, రెండు చార్ట్‌బస్టర్ సింగిల్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం సెప్టెంబర్ 5న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో శివకార్తికేయన్ మాట్లాడుతూ... మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. ఇది ఎ.ఆర్. మురుగదాస్ గారి సినిమా. మెగాస్టార్ చిరంజీవి గారు, సూపర్ స్టార్ మహేష్ బాబు గారు లాంటి పెద్ద స్టార్స్ ని డైరెక్ట్ చేసిన డైరెక్టర్ గారు మురుగదాస్. ఆయనతో కలిసి వర్క్ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. సాలిడ్ ఫిల్మ్ ఇచ్చారు. ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ నా ప్రాణ స్నేహితుడు రాక్ స్టార్ అనిరుద్. అనిరుద్ అంటే హిట్ మిషన్. ఆయన ఇచ్చే పాటలన్నీ హిట్. సినిమా కూడా సూపర్ హిట్ అవుతుంది. ఈ సినిమాకి ప్రొడ్యూసర్ తిరుపతి ప్రసాద్ గారు. చాలా సింపుల్ పర్సన్. చాలా పెద్ద సినిమా తీశారు. కంటెంట్ ఉంటే ఎంతైనా ఖర్చు చేస్తారు,. ఆయనలో ఆ క్వాలిటీ నాకు చాలా ఇష్టం. అందుకే తెలుగు సినిమాలు తరచుగా వెయ్యి కోట్లకు వెళ్తుంటాయి. ఈ సినిమాలో రుక్మిణి హీరోయిన్. చాలా టాలెంటెడ్. ఈ సినిమాలో లవ్ యాక్షన్ రెండు పిల్లర్స్. అందులో లవ్ పోర్షన్ అద్భుతంగా రావడానికి కారణం తనే. ఈ సినిమాలో మరో పిల్లర్ విలన్ విద్యుత్ జమ్వాల్. ఆయనతో చేసే యాక్షన్ సీక్వెన్స్ చాలా క్రేజీగా ఉంటాయి .అందరూ సెప్టెంబర్ 5 థియేటర్స్ కి వెళ్లి మద్రాసి చూడండి. ఎంజాయ్ చేయండి. ఇప్పటివరకు నా సినిమాలు రెమో, వరుణ్ డాక్టర్, కాలేజ్ డాన్, మహావీరుడు, అమరన్ కు మంచి సపోర్ట్ ఇచ్చారు. పెద్ద గుర్తింపు ఇచ్చారు.ఈ సినిమాకి కూడా అలానే ఆదరిస్తారని కోరుకుంటున్నాను. సక్సెస్ కంటే మీరు చూపించే ప్రేమే నాకు చాలా స్పెషల్. మీరందరూ మరింత ప్రేమిస్తారని కోరుకుంటున్నాను. మదరాసి తప్పకుండా చూడండి. అద్భుతమైన కథ, హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ ఉన్నాయి. టీం అందరం చాలా హార్డ్ వర్క్ చేశాం. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది. లవ్ యు ఆల్. ప్రొడ్యూసర్ ఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ... మేము తమిళ్ నుంచి తెలుగుకి సినిమాలు తీసుకొస్తుంటాం. ఫస్ట్ టైం డైరెక్టర్ మురుగదాస్ గారి వలన తమిళ్లో చేశాం. శివ కార్తికేయన్ ఈ సినిమాలో హీరో కావడం మా అదృష్టం. అమరన్ తర్వాత వస్తున్న ఈ సినిమాని ఎక్కడ రాజీ పడకుండా చాలా ప్రతిష్టాత్మకంగా తీశాం. శివ నిజాయితీపరుడు. కష్టపడి పైకి వచ్చాడు. ఈ సినిమాలో విద్యుత్, బిజుమినన్, రుక్మిణి వర్షన్ ఇలా అద్భుతమైన నటీనటులు వున్నారు. అనిరుద్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. టాప్ టెక్నీషియన్స్ అందరూ ఈ సినిమాకు పని చేశారు. సినిమా విజువల్ వండర్ గా ఉంటుంది. శివ కార్తికేయన్ కెరీర్ లోనే ఈ సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అవుతుంది.

## “లిటిల్ హార్ట్స్” బాగా ఆకట్టుకుంటుంది



“90S మిడిల్ క్లాస్ బయోపిక్” ఫేమ్ మౌళి తనుజ్, “అంబాజీపేట మ్యారేజి బ్యాండు” మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ “లిటిల్ హార్ట్స్”. ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. “90S మిడిల్ క్లాస్ బయోపిక్” ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ “లిటిల్ హార్ట్స్” మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్‌గా రిలీజ్ చేస్తున్నారు. “లిటిల్ హార్ట్స్” సినిమా సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ షేర్ చేసుకున్నారు బన్నీ వాస్, వంశీ నందిపాటి ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీ వాస్ మాట్లాడుతూ – “లిటిల్ హార్ట్స్” మూవీ బాగుందని వంశీ నంది పాటి చెప్పాడు. ఆ తర్వాత ఆదిత్య హాసన్ వచ్చి మూవీ గురించి వివరించాడు. సినిమా చూశాను చాలా బాగుంది. వంశీ చెప్పింది కూడా ఈ మూవీ గురించే కదా అనుకున్నాను. కంటెంట్ బాగుంది. థియేట్రికల్‌గా రిలీజ్ చేద్దామని ఫిక్స్ అయ్యి, మనం చేస్తున్నామని వంశీకి చెప్పాను. క్రియేటివ్ పరంగా మేము ఇన్వాల్వ్ కాలేదు. నాకు అనిపించిన సజెషన్స్ చెప్పాను. మొత్తం వాళ్లే చేసుకున్నారు. ఇందులో నటించిన వాళ్లు కొత్తవాళ్లు లేదా ఓటీటీలో ఎక్కువ పరిచ యమైనవాళ్లు. కాబట్టి ఓపెనింగ్స్ నెమ్మదిగానే ప్రారంభమవుతాయని అనుకుంటున్నాం, అయితే మ్యాట్నీ, ఫస్ట్ షో నుంచి కలెక్షన్స్ పికప్ అవుతాయనే నమ్మకం ఉంది. ఈ డేట్ తప్పితే మాకు మరో డేట్ సరైనది లేదు. 12న సినిమాలు వస్తున్నాయి. “లిటిల్ హార్ట్స్” బాగుందనే టాక్‌తో ఆ వీక్ సస్టెయిన్ అయితే బెటర్ రన్‌కు వెళ్తుంది. మేము 19కి వద్దామంటే ఆ తర్వాత వీక్ ఓజీ ఉంది. యూత్ కంటెంట్‌తో మంచి ఎంటర్ టైన్ మెంట్‌తో “లిటిల్ హార్ట్స్” ఉంటుంది. ఎక్కడా అశ్లీలత ఉండదు. ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేయొచ్చు. హిందీ, మలయాళ చిత్రాలకు థియేట్రికల్‌గా ఉన్న అడ్వాంటేజ్ మనకు లేదు. మనం నాలుగు వారాల్లోనే ఓటీటీకి సినిమాను ఇచ్చేస్తున్నాం. మనం థియేటర్ కు చేసిన ప్రమోషన్ ఓటీటీకి పనికొస్తోంది. సినిమాలకు ప్రేక్షకులు రావాలని మనం డిమాండ్ చేయడంలో అర్థం లేదు. సినిమా బాగుంటే వాళ్లే వస్తారు. ఇది మన బిజినెస్. మల్టీప్లెక్స్ లో ఫుడ్ రేట్స్ ఎక్కువగా ఉన్నాయనేది నిజమే. సినిమా బాగుంటే ప్రేక్షకుడు ఆ ఖర్చు భరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. మంచి సినిమా చూశామనే ఫీల్ లో ఫ్యామిలీ కోసం ఖర్చు పెడతాడు.

## ‘ప్రెట్టీ ప్రెట్టీ’ అంటూ సాగే లవ్ సాంగ్ విడుదల

యూత్ ఫుల్ లవ్ స్టోరీస్‌కి ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. ఇక అందమైన ప్రేమ కథకు, ఫ్యామిలీ ఎమోషన్‌ను జోడిస్తూ తీసే చిత్రాలకు తిరుగులేని విజయం దక్కుతుంటుంది. ఈ క్రమంలో జీ స్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ‘బ్యూటీ’. అలాంటి ‘బ్యూటీ’ చిత్రం నుంచి ఇప్పటికే వదిలిన గ్లింప్స్, మోషన్ పోస్టర్, పాటలు, టీజర్ ఇలా అన్నీ హైలెట్ అయ్యాయి. ఇక తాజాగా ‘ప్రెట్టీ ప్రెట్టీ’ అంటూ ఓ ప్రేమ గీతాన్ని విడుదల చేశారు. విజయ బుల్గానిన్ ఇచ్చిన సూథింగ్ బాణీకి సనారే రాసిన లిరిక్స్ ఎంతో ట్రెండీగా ఉన్నాయి. ఇక ఇటీవలె జాతీయ అవార్డు అందుకున్న పీవీఎన్ఎస్ రోహిత్ పాడిన ఈ పాట ఇట్టే మనసుని తాకేలా ఉంది. ఈ లిరికల్ వీడియోని చూస్తుంటే హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ, స్కూటీ చుట్టూ ఈ కథ తిరిగే విధానం అన్నీ కూడా ఆడియెన్స్‌ని కట్టి పడేసేలా ఉన్నాయి. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన ఈ మూవీకి విజయపాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమాకు ‘గీతా సుబ్రమణ్యం’, ‘హలో వరల్డ్’, ‘భలే ఉన్నాడే’ ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శ కత్వ బాధ్యతల్ని నిర్వ హిస్తున్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అం దించారు. సెప్టెంబర్ 19న చిత్రాన్ని విడుదల చేయబోతో న్నట్టుగా టీం ఆల్రెడీ ప్రకటించిన సంగతి తెలి సిందే. ఈ క్రమంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మరింత పెం చింది. ఈ మేరకు ‘బ్యూటీ’ నుంచి ‘ప్రెట్టీ ప్రెట్టీ’ అంటూ క్యాచీగా సాగే లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి, నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు నటించారు.




# తారాస్థాయి అంచనాల్లో ‘ఉస్తాద్ భగత్ సింగ్’



పవన్ కళ్యాణ్ పుట్టినరోజు(సెప్టెంబర్ 2) సందర్భంగా తాజాగా ఈ చిత్రం నుండి ప్రత్యేక పోస్టర్ ను విడుదల చేశారు. త్రీ పీస్ సూట్ మరియు టోపీతో పూర్తిగా నల్లటి దుస్తులు ధరించి పవన్ కళ్యాణ్ చాలా అందంగా కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ తన ప్రత్యేకమైన స్టైల్ మరియు స్వాగ్‌కు ప్రసిద్ధి చెందారు. తాజాగా విడుదలైన ఈ పోస్టర్ దానిని మరో స్థాయికి తీసుకెళుతుంది. తన సినిమాలలో హీరోలను అద్భుతంగా చూపించడంలో పేరుగాంచిన హరీష్ శంకర్.. పవన్ కళ్యాణ్ కోసం తనలోని అభిమానిని బయటకు తీసుకువచ్చి, ‘ఉస్తాద్ భగత్ సింగ్’లోని ఓ పాట స్టిల్‌తో అభిమానులందరికీ మరిచిపోలేని పుట్టినరోజు విందును ఇచ్చారు. అభిమానులు మరియు ప్రేక్షకుల నాడి మరెవరికీ తెలియనంతగా తనకు తెలుసని, ఈ పోస్టర్ తో మరోసారి నిరూపించారు హరీష్ శంకర్. సెప్టెంబర్ 6న ఈ సినిమా కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు చిత్రీకరణలో పాల్గొంటారు. రాబోయే షెడ్యూల్‌తో టాకీ భాగం దాదాపు పూర్తవుతుంది. ‘ఉస్తాద్ భగత్ సింగ్’ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు.. మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియులు మెచ్చేలా ఈ చిత్రం ఉంటుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.

## నిఖిల్ భట్ యూనివర్సల్ స్టూడియోస్‌తో హాలీవుడ్‌లో అరంగేట్రం

ఇండియన్ సినిమా డైరెక్టర్ నిఖిల్ భట్ తన టాలెంట్‌ని గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై ప్రదర్శించడానికి సిద్ధమయ్యారు. ఆయన ప్రఖ్యాత యూనివర్సల్ స్టూడియోస్‌తో చేతులు కలిపి తన హాలీవుడ్ డైరెక్టోరియల్ డెబ్యూని ప్రకటించారు. ఇటీవల రిలీజ్ అయిన ఆయన యాక్షన్ థ్రిల్లర్ ‘కిల్’ గ్లోబల్ ఆడియన్స్‌ని ఆకట్టుకుని, యాక్షన్ సినిమా జానర్‌లో కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసింది. ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి ఒక అఫీషియల్ సోర్స్ మాట్లాడుతూ, “నిఖిల్ భట్ మరియు యూనివర్సల్ స్టూడియోస్ మధ్య చర్చలు చాలా



కాలంగా జరుగుతున్నాయి, ఇప్పుడు అన్ని డీల్స్ ఫైనల్ అయ్యాయి. ఇది ఒక హై-ఆక్టేన్ యాక్షన్ ఫిల్మ్. ఇది చాలా పెద్ద బడ్జెట్‌తో మరియు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో రూపొందనుంది. ఈ మూవీ నిఖిల్ భట్‌ను గ్లోబల్ డైరెక్టర్స్‌లో ఒకరిగా నిలబెడుతుంది,” అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ సినిమాలో టాప్ హాలీవుడ్ యాక్టర్స్ నటించను న్నారు. స్క్రిప్ట్ డిమాండ్స్ కారణంగా, గ్లోబల్ స్టార్స్‌ని కాస్ట్ చేయాలని టీమ్ ప్లాన్ చేస్తోంది. నటీనటుల పేర్లు ప్రస్తుతం డిస్కషన్స్‌లో ఉన్నాయి, త్వరలోనే అఫీషియల్‌గా అనౌన్స్ చేయనున్నారు.

## యాక్షన్ అడ్వెంచర్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ ‘మిరాయ్’

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ ‘మిరాయ్’లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా మేకర్స్ చెన్నైలో ప్రెస్ మీట్ నిర్వహించారు. చెన్నై ప్రెస్ మీట్ లో సూపర్ హీరో తేజ సజ్జా మాట్లాడుతూ.. మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. సెప్టెంబర్ 12న మిరాయ్ రిలీజ్ అవుతుంది. అందరూ ఈ సినిమాని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. యాక్షన్ అడ్వెంచర్ ఫాంటసీ డివోషన్ ఎమోషన్ ఎలివేషన్ అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా ఇది. ఖచ్చితంగా థియేటర్స్ లోనే చూసే సినిమాలు ఒక ఏడాదిలో చాలా తక్కువగా వస్తుంటాయి. మిరాయి అందరూ థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా.



## దీపావళికి నవ్వుల టపాసులు పేల్చనున్న ‘మిత్ర మండలి’

పండుగ నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. ప్రేక్షకులు థియేటర్లలో నవ్వులతో నిండిన దీపావళి పండుగను జరుపు కునేలా.. ‘మిత్ర మండలి’ చిత్రాన్ని అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయను న్నట్లు తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టీజర్‌తో ఆసక్తిని రేకెత్తించి, రెండు చార్ట్‌బస్టర్ పాటలతో అభిమా నులను అలరించిన తర్వాత, నిర్మాతలు ఇప్పుడు ఆకట్టుకునే విడుదల తేదీ పోస్టర్‌తో పాటు ఒక వినోదభరితమైన ప్రకటన వీడియోను ఆవిష్కరించారు. బాణసంచా కాల్చడం మరియు గ్యాంగ్ యొక్క ఉత్సాహభరితమైన శక్తితో నిండిన ఈ పోస్టర్ పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. ఇక ప్రకటన వీడియో అయితే నవ్వులు పూయిస్తూ సామాజిక మాధ్య మాలలో చక్కర్లు కొడుతోంది. ప్రేక్షకులకు ఎంతగానో ఎదురుచూస్తున్న నవ్వుల పండుగకు నమూనా అన్నట్టుగా ఈ వీడియో ఉంది. ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ స్థాపించిన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ‘మిత్ర మండలి’ చిత్రం హాస్యం, రహస్యం, యవ్వన శక్తి మిశ్ర మంగా ప్రేక్షకులకు అపరిమిత వినోదాన్ని అందించడానికి సిద్ధమవుతోంది. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శ కత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎం., విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వీరు వెండితెరపై నవ్వుల టపాసులు పేల్చబోతున్నారు. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా.విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సహ నిర్మాతగా సోమరాజు పెన్మెత్స వ్యవ హరిస్తున్నారు. ‘మిత్ర మండలి’కి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అంది స్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడిగా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, కళా దర్శకుడిగా గాంధీ నడికుడికర్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా రాజీవ్ కుమార్ రామా వ్యవహరిస్తున్నారు.



## సెప్టెంబర్ 12న యాక్షన్ థ్రిల్లర్ ‘టన్నెల్’



కోలీవుడ్ హీరో అథర్వా మురళీ ఖాకీ చొక్కా వేసుకున్నా.. క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్నా బ్లాక్ బస్టర్ పక్కా. ఈ క్రమంలో అథర్వా మరోసారి తనకు కలిసి వచ్చిన యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ జానర్‌లో ‘టన్నెల్’ అనే మూవీని చేశారు. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కథానాయికగా నటించారు. అశ్విన్ కాకుమాను విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న థియేటర్లలోకి రానుంది. ఈ మూవీని తెలుగులోకి ఎ.రాజు నాయక్ లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే తమిళనాడులో ఈ ట్రైలర్ సెన్సేషన్‌గా మారింది. ఇందులో అథర్వా మురళీ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తున్నారు. క్రూరమైన హత్యలు, వాటి వెనుకున్న సైకోని పట్టుకునేందుకు పోలీస్ ఆఫీసర్ ఏం చేశాడు? సమాజాన్నే తన కుటుంబం అనుకునే పోలీస్ చివరకు ఆ సైకోని పట్టుకున్నారా? లేదా? అన్న అంశాలతో ఆసక్తికరంగా, గ్రిప్పింగ్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లతో ట్రైలర్‌ను కట్ చేశారు. జస్టిన్ ప్రభాకరన్ ఈ మూవీకి సంగీతాన్ని అందించారు. శక్తి శరవణన్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేశారు. కలైవానన్ ఈ సినిమాకు ఎడిటర్. తెలుగు వెర్షన్ ప్రమోషన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. అతి త్వరలోనే తెలుగు వర్షన్ ట్రైలర్‌ను కూడా రిలీజ్ చేసి ఇక్కడా అంచనాలు పెంచనున్నారు. ఇక అథర్వా మురళీ సైతం తెలుగు ప్రమోషన్స్‌లో సందడి చేయబోతోన్నారు.

## ఘాటి ఇప్పటి పరిస్థితులకు సరిగ్గా సరిపోతుంది



క్వీన్ అనుష్క శెట్టి రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్ ‘ఘాటి’ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్లలోకి రానుంది. టీజర్, ట్రైలర్, బ్లాక్ బస్టర్ పాటలతో ఇప్పటికే సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో, %ఖు% క్రియేషన్స్ సమర్పిస్తున్న ఈ చిత్రం ప్రమోషన్స్ ప్రస్తుతం జోరుగా జరుగుతున్నాయి. అనుష్క శెట్టి, డైరెక్టర్ క్రిష్ ఇద్దరికీ స్నేహితుడైన రానా దగ్గుబాటి ఈ చిత్రం గురించి అనుష్క తో ఫోన్ కాల్ లో మాట్లాడారు. సినిమా కంటెంట్, తన పాత్ర గురించి అడిగినప్పుడు, అనుష్క ఘాటీ విశేషాలు పంచుకున్నారు. “ఘాటి వైలెంట్, ఇంటెన్స్ మూవీ. ఇందులోని వయోలెన్స్‌ను పక్కన పెడితే ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. ఇలాంటి కథకు ఇది సరైన సమయం అని భావిస్తున్నాను. బాహుబలి, అరుంధతి తర్వాత వరుసలో ఘాటీ నిలిస్తుంది. కథ ఆంధ్ర-ఒడిశా సరిహద్దులో జరుగుతుంది. ఈ బ్యాక్ డ్రాప్, విజువల్స్ ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని అందిస్తాయి. ప్రారంభంలో ఇది ఒక సమూహం కథగా వుంటుంది. అయితే కథ జూమ్ అయ్యే కొద్దీ వ్యక్తిగతంగా మారుతుంది. దేశీ రాజు, శీలావతి క్యారెక్టర్స్ జర్నీని క్రిష్ గారు అద్భుతంగా తీర్చిదిద్దారు. ఇందులో ప్రతిది ఆర్గానిక్ గా ఉంటుంది. కథలో అద్భుతమైన ట్రాన్స్‌ఫర్మేషన్ వుంది. బాధితురాలు తన దారి తానే ఎంచుకున్నప్పుడు, ఆమె క్రిమినల్ అవుతుంది. కానీ ఆ ప్రయాణంలోనుంచి లేచి, ఒక లెజెండ్‌గా మారుతుంది. అదే రిడంప్షన్ ఆర్క్. మనం కోల్పోయిన దాంట్లోంచి మళ్లీ లేచినప్పుడే మనం మరింత గొప్పగా మారతాం. ఈ కథను చెప్పిన తీరు నిజంగా అద్భుతంగా ఉంది. క్రిష్ గారు నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. ‘వేదం’లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తిండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు ఘాటీ లో శీలావతి కూడా అలాంటి మెమరబుల్ క్యారెక్టర్. అలాగే ఈ ఏడాది చివర్లోనే వరుసగా కొత్త ప్రాజెక్టులు చేస్తానని అనుష్క కన్ఫర్మ్ చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044